సాక్షి 24|7
పెద్దపల్లి
ఆదివారం 7-1-2018



- వివరాలు 7,8,9,10 లో ▸


మారేడుగొండ గ్రామ శివారులో ఉంచిన సంధ్య మృతదేహం

మరణంలోనూ 'అనాథ'

- మృతదేహాన్ని ఊరిలోకి అనుమతించని పెద్దమనుషులు
- అరిష్టమంటూ నిరాకరణ

పెద్దపల్లి: అమ్మానాన్నలు కోల్పోయి అనాథగా జీవించింది.. గరీబోన్ని పెళ్లి చేసుకుంది. కొత్త జీవితాన్ని అనుభవించాలనుకున్న 'సంధ్య' అనాథగానే వెళ్లి'పోయింది'. ఊరు మాత్రం ఆమె మరణం అరిష్టమని చెప్పడంతో కుటుంబ సభ్యులు... బంధువులు ఊరవతలే శవాన్ని దహన సంస్కారాలు నిర్వహించడం కలిచివేసింది. పెద్దపల్లి మండలం మారేడుగొండ గ్రామానికి చెందిన పెనుగొండ సంధ్య(24) ఏడు నెలల గర్భిణి. అనారోగ్యం బారినపడడంతో బంధువులు - మిగతా 2లో ▸

నెలాఖరులోగా ఇంటింటికీ తాగునీరు

మంత్రులు ఈటల రాజేందర్, తుమ్మల నాగేశ్వర్‌రావు


మాట్లాడుతున్న మంత్రి తుమ్మల, వేదికపై ... సత్యనారాయణ తదితరులు

- సాక్షి ప్రతినిధి కరీంనగర్/అల్గునూర్

- వివరాలు 3లో ▸



సింగరేణి ఏరియా ఆసుపత్రి తనిఖీ

గోదావరిఖని(రామగుండం): సింగరేణి ఏరియా ఆసుపత్రిని ఆర్జీ–1 జీఎం వి.విజయ్‌పాల్‌రెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఆదివారం ఏరియా ఆసుపత్రిలో నిర్వహించనున్న ప్రత్యేక వైద్య శిబిరం గురించిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం ఎం.త్యాగరాజు, పర్సనల్ డీజీఎం హన్మంతరావు, గంగాధర్, వర్క్‌షాపు డీజీఎం శేషుకుమార్, ఏసీఎంవో సుబ్బారావు, మెడికల్ ఆఫీసర్లు బాల కోటయ్య, రమేష్‌బాబు, రవీందర్, రాజేశ్వరరావు, హెల్త్ ఆఫీసర్ ప్రదీప్, సంక్షేమాధికారి ఎం.శ్రీనివాస్, ఎస్ఎస్‌వో వీరారెడ్డి పాల్గొన్నారు.





పొలాలపై పక్షుల కిలకిలలు

చుట్టూ కొబ్బరిచెట్లు.... నాట్లకు సిద్ధం అవుతున్న పంటపొలాలు... పచ్చని ప్రకతి.... విహరిస్తున్న కొంగలు... చూస్తుంటే మనస్సుకు ఎంత హాయిని కలిగిస్తుందో మరి.... పెద్దపల్లి శివారు నిట్టూరు వెళ్లే దారిలో నాటుకోసం దుక్కిచేసిన పొలాలపై కొంగలు విహరిస్తుంటే కోనసీమ అందాలని తలపిస్తున్నట్లు కనిపించింది. - ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి

న్యూ ఇయర్ వేడుకల్లో దాడి

చికిత్స పొందుతూ యువకుడి మృతి



ఇరుగురాల సతీష్(ఫైల్)

కోల్‌సిటీ(రామగుండం): నూతన సంవత్సరం వేడుకల్లో జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడిన గోదావరిఖనికి చెందిన ఇరుగురాల సతీష్(22) చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. గోదావరిఖని మల్లికార్జున్‌నగర్‌కు చెందిన సతీష్ పెద్దపల్లిలోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిప్లొమా (ఈఈఈ) పూర్తిచేశాడు. గత ఏడాది డిసెంబర్ 31న రాత్రి మిత్రులతో కలిసి స్థానిక హనుమాన్‌నగర్‌లో న్యూఇయర్ వేడుకలు నిర్వహించుకోవడానికి వెళ్లాడు. వేడుకల సమయంలో అదేకాలనీకి చెందిన వారు అభ్యంతరం చెప్పడంతో సతీష్‌కు, వారిమధ్య గొడవ జరిగింది. హనుమాన్‌నగర్‌కు చెందిన నీలం రాజేందర్, బొమ్మక సందీప్‌తోపాటు మరికొందరు ఆగ్రహంతో సతీష్ తలపై క్రికెట్ బ్యాట్‌తో దాడిచేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ సతీష్‌ను స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని నిమ్స్‌లో చేర్పించారు. అయినా ఫలితం లేకుండా పోయింది. చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు.

విషాదం..: సతీష్ మృతితో కుటుంబంలో తీరని విషాదం నెలకొంది. తండ్రి నర్సయ్య రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో తాత్కాలిక పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాడు. తల్లి అంజలి అంగన్‌వాడీ ఆయాగా విధులు నిర్వహిస్తోంది. నిరుపేద దంపతులకు కుమారుడు సతీష్, కూతురు సంతానం. పిల్లలు ప్రయోజకులు కావాలని తల్లిదండ్రులు కష్టపడుతూ చదివించారు. కొడుకు అకాల మృతితో గుండెలవిసేలా రోదిస్తున్నారు.

ఉద్యోగంలో చేరకముందే...: ట్రిపుల్‌ఈ చదివిన సతీష్ ఉద్యోగ పరీక్షల కోసం ఆరునెలలుగా హైదరాబాద్‌లో కోచింగ్ తీసుకుంటున్నాడు. న్యూఇయర్ వేడుకల సందర్భంగా 10 రోజుల క్రితం ఇంటికి వచ్చాడు. అప్పటికే మహారాష్ట్రలోని ఓ ప్రైవేట్ కంపెనీలో సతీష్‌కు ఉద్యోగం వచ్చింది. రూ.25 వేలు జీతం ఉండడంతో ఈనెల ఒకటిన ఉద్యోగంలో చేరడానికి అన్నిఏర్పాట్లు సిద్ధం చేసుకున్నాడు. కష్టాలు తీరుతాయని ఆశపడుతున్న తల్లిదండ్రులకు సతీష్ అకాల మరణం తీరని విషాదాన్ని నింపింది.

పోలీసుల ముందస్తు చర్యలు..: సతీష్ మరణంతో కాలనీలో గొడవలు చోటుచేసుకోకుండా ఉండేందుకు పోలీసులు దృష్టిసారించారు. ఏసీపీ అపూర్వరావు ఘటనపై వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సీఐ కృష్ణతో చర్చించారు. హత్యానేరం కింద కేసు నమోదుచేశారు. హైదరాబాద్‌లో పోస్టుమార్టం నిర్వహించిన బంధువులు మృతదేహాన్ని రాత్రి వరకు ఇంటికి తీసుకురానున్నారు.

మరణంలోనూ 'అనాథ'

▶మొదటిపేజీ తరువాయి



సంధ్య మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

వారం రోజుల క్రితం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అప్పటికే కడుపులో శిశువు చనిపోవడంతో ఇన్‌ఫెక్షన్ కావడంతో సంధ్య ఆరోగ్యం పూర్తిగా క్షిణించింది. దీనికి తోడు ఓకిడ్నీ దెబ్బతినడంతో వైద్యులు చికిత్స చేసినా... ఫలితం లేకుండా పోయింది. దీంతో శనివారం వరంగల్ ఎంజీఎంలో సంధ్య మృతిచెందింది. మృతదేహాన్ని బంధువులు సవ్వగ్రామం పెద్దపల్లి మండలం మారేడుగొండకు తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. ఆమె భర్త నరేందర్‌కు గ్రామంలో సొంతిల్లు ఉంది. అయినా ఇంటి ముందు నుంచి శవయాత్ర నిర్వహించేందుకు గ్రామ పెద్దలు వ్యతిరేకించారు. శవం.. అందులో గర్భిణి కావడంతో గ్రామానికి అంత మంచిది కాదని చెప్పడంతో బంధువులు మృత దేహాన్ని గ్రామ చివరల్లోని ఈత, తాటి వనం వద్ద నిలిపివేసి అక్కడి నుంచే అంత్యక్రియల కార్యక్రమాన్ని చేపట్టారు.

చిన్నప్పుడే తల్లి... ఆ తర్వాత తండ్రి..

కాల్వశ్రీరాంపూర్ మండలం కిష్టంపేటకు చెందిన బండి స్వామి– భాగ్యల కూతురు సంధ్య. ఈమే పుట్టిన ఏడాదికే తల్లి భాగ్య చనిపోయింది. నాలుగేళ్ల క్రితం తండ్రి స్వామీ మృతిచెందాడు. నా అనే వారు ఎవరూ లేని సమయంలో గోదావరిఖనికి చెందిన మేనత్త ఓదక్క చేరదీసి ఎనిమిది నెలల క్రితం మారేడుగొండకు చెందిన నరేందర్‌కు ఇచ్చి పెళ్లిచేసింది. భర్త నరేందర్ నిర్లక్ష్యం చేయడంతో సంధ్య అనారోగ్యం బారినపడి ప్రాణాలు వదిలిందని మేనత్త ఓదక్క విలపిస్తూ తెలిపింది. పెళ్లయి ఏడాది కాకుండానే తల్లి అవుతుందన్న సంతోషం నలుగురితో పంచుకోకుండా లోకం విడిచిన సంధ్య శవాన్ని ఊరవుతల నుంచి అంతిమయాత్ర నిర్వహించడం కుటుంబ సభ్యులు, బంధువులను విషాదంలో ముంచింది. పెళ్లినాటి జ్ఞాపకాలు మర్చిపోక ముందే అనాథ శంగా సాగనంపాల్సి వస్తుందని ఊహించలేదని బంధువుల ఆవేదన వ్యక్తం చేశారు.

చేతులో ఇంటర్నెట్.. ఆలోచనలో అరిష్టం

ఇంటింటికీ ఇంటర్నెట్.. అరచేతిలో స్మార్ట్ ఫోన్‌తో గూగుల్... యూట్యూబ్‌లతో ప్రపంచాన్ని చుట్టేస్తున్న ప్రస్తుతం ఆలోచనలు మాత్రం అరిష్టం పట్టిపీడించడం విశేషం. తాజాగా సంధ్య మరణంతో గ్రామస్తుల మూఢనమ్మకం రుజువైంది. అయితే మారేడుగొండ గ్రామంలోని రజక కుల పెద్దలు మాత్రం అనాథిగా ఇదే ఆచారాన్ని కొనసాగిస్తున్నామన్నారు.

9న ముగ్గుల పోటీలు

గోదావరిఖని(రామగుండం): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి రామగుండం ఏరియా–1 ఆధ్వర్యంలో స్థానిక జీఎం కార్యాలయం మైదానంలో మధ్యాహ్నం 3 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు పర్సనల్ డీజీఎం బి.హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. సంస్కృతి, సంప్రదాయంతో ఆకట్టుకునే అందమైన రంగవల్లుల ముగ్గులు వేసిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులు సేవా అధ్యక్షురాలు శకుంతల విజయ్‌పాల్‌రెడ్డి అందజేస్తారని ఆయన పేర్కొన్నారు. సింగరేణీయుల కుటుంబసభ్యులు, సేవా సమితి మహిళలు, పారిశ్రామిక ప్రాంత యువతులు, మహిళలు పోటీలలో పాల్గొని తమ ప్రతిభను కనబర్చాలని ఆయన సూచించారు.

17న స్కీంవర్కర్ల దేశవ్యాప్త సమ్మె

పెద్దపల్లిఅర్బన్: దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, ఎన్‌ఆర్‌హెచ్‌ఎం, కస్తూరిబా, ఆర్‌పీ, ఐకేపీ, సర్వశిక్షాభియాన్ యూనియన్ తదితర సంస్థల్లో వారిని స్కీం వర్కర్లుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ జనవరి 17న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చినట్లు సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు. శనివా రం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్కీంవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పలుయూనియన్ల నాయకులు తిరుపతి, కడారి సునీల్, శ్రీధర్, జి.జ్యోతి, వనజారాణి, రమేష్, సంధ్యారాణి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ



కళ్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఆర్టీసీ చైర్మన్ సోమారపు

గోదావరిఖని: సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ సూచించారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కన నిర్మించిన నూతన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులకు కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆడెపు రాజేశం, వైస్ ఎంపీపీ పవన్, టీఆర్‌ఎస్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సత్యప్రసాద్, కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిలుకలయ్య ఆలయంలో పూజలు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణ కాలనీ చిలుకలయ్య ఆలయంలో ఆర్టీసీ చైర్మన్ ప్రత్యేక పూజలు చేశారు. సీతారామ చంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ..

డీటీఎఫ్ రామగుండం మండలశాఖ క్యాలెండర్‌ను ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ ఆవిష్కరించారు. శనివారం గౌతమీనగర్‌లోని ఆయన నివాసంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్ర మంలో జిల్లా ఉపాధ్యక్షుడు కానిగంటి రాజమౌళి, హరిప్రసాద్, యం.శ్రీనివాస్, స్వరూప్‌చంద్, కృష్ణాకర్, కిరణ్, రామస్వామి, రమేష్‌లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంలో రాణించాలి..

గోదావరిఖనిటౌన్: విద్యార్థులు విద్యా దశ నుంచే సాంకేతిక పరిజ్ఞానంలో రాణించేందుకు కృషి చేయాలని తెలంగాణ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ కోరారు. శనివారం స్థానిక పవర్‌హౌస్ కాలనీలోని స్పెక్ట్ర పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆటోమెషిన్ ఇన్ రోబోటిక్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వర్క్ షాప్ (ఏఆర్‌ఏఐ)కు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఇండియాలో బీటెక్‌లో చెప్పే సాంకేతిక విద్యను పాశ్చాత్య దేశాల్లో ఆరో తరగతి నుంచే ప్రారంభిస్తారని అన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా చూస్తే సాంకేతికంగా రాణిస్తున్న వారు భారత దేశం నుండే అధికంగా ఉన్నారని అన్నారు. ప్రతి విద్యార్థి సైన్స్ సిస్ట్ అయ్యేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన రోబో యంత్రాలను పరిశీలించారు. టీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సత్యప్రసాద్, బాలసాని తిరుపతి, ప్రభుత్వ బాలుర కళాశాల ప్రిన్సిపల్ మాధవి, ట్రస్మా అధ్యక్షుడు అందర్ సండే సమ్మారావు, నాయకులు వంగ వీర స్వామి, పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

గొర్రెలను విక్రయించిన వారిపై కేసు

ఓదెల(పెద్దపల్లి): సబ్సిడీ గొర్రెలు విక్రయించిన లబ్ధిదారులపై కేసు నమోదైంది. ఏఎస్సై ప్రసాదరావు కథనం.. ఇటీవల ప్రభుత్వం మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన మాకొటి సదయ్య, కర్రె స్వామిలకు 41 సబ్సిడీ గొర్రెలు అందించింది. అయితే వారు ఆ గొర్రెలను అమ్ముతుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఏఎస్సై తెలిపారు. కొలనూర్ వెటర్నరి డాక్టర్ తాటికొండ మౌనిక ఫిర్యాదు మేరకు సదయ్య, స్వామిలపై కేసునమోదుచేసినట్లు ఏఎస్సై వివరించారు.

నెలాఖరులోగా ఇంటింటికీ తాగునీరు..

సాక్షిప్రతినిధి, కరీంనగర్/అల్గునూర్:

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ ఈనెల చివరిలోగా తాగు నీరు అందిస్తామని మంత్రులు ఈటల రాజేందర్, తుమ్మల నాగేశ్వర్‌రావు స్పష్టం చేశారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీలో మిషన్ భగీరథ పనుల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఉమ్మడి జిల్లాలో పనుల ప్రగతిపై వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డితో కలిసి మంత్రులు ఆయా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని ప్రాంతాల్లో పంపు సెట్ల పనులు పూర్తి చేసి ఈనెల 15న ట్రయల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. పనుల్లో ఆలస్యం అయితే ఉపేక్షించేది లేదని ఆయా పనుల వివరాలను రోజు వారీగా ముఖ్యమంత్రి కార్యదర్శికి, స్థానిక ఎమ్మెల్యే, తనకు అందించాలని అన్నారు. ముఖ్యమంత్రికి సిద్దిపేటపై ప్రత్యేక దృష్టి ఉన్నందున పనులు త్వరగా పూర్తి చేసి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మహ్మదాపూర్‌లో అటవీ ప్రాంతంలో కొండలతో పనులు ఆలస్యం అవుతున్నాయని ఎస్ఈ అమరేంద్ర తెలుపగా.. కారణాలు చెప్పకుండా సాయంత్రం వెళ్లి చూసి సమస్య పరిష్కరించాలని జేసీ బద్రి శ్రీనివాస్‌ను ఆదేశించారు. మిషన్ భగీరథకు సంబంధించి నూతనంగా వేయాల్సిన పైపులు అవసరం ఉంటే తిరిగి కొత్తగా అంచనాలు వేసుకోవడానికి ఆయా ఎస్ఈలకు అనుమతులు ఇచ్చినట్లు ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. కొత్తగా చేసు పనులకు అగ్రిమెంట్ అయిన వాటికి కొత్త ఎస్ఎస్ఆర్ వర్తిస్తుందని అన్నారు. ఇప్పటివరకు 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేశామని.. త్వరలోనే 24 వేల ఆవాసాలకు నదీ జలాలను శుద్ధి చేసి శుద్ధమైన నీరు అందిస్తామన్నారు. ఆర్అండ్‌బీ రోడ్లతో కొంత మేర ఇబ్బందులు ఎదురతున్నాయని ఎస్ఈ తెలపగా అధికారులు సంయుక్తంగా పని చేసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి


కలెక్టర్ శరత్‌తో మాట్లాడుతున్న ప్రశాంత్‌రెడ్డి

ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం..
రాత్రి వరకు సమీక్షించిన మంత్రి ఈటల..

ఇంటింటికీ తాగు నీరు అందించే వరకు ఓట్లు అడగబోమని ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని, జనవరి నెలాఖరులోగా ఇంటింటికీ తాగు నీరందిస్తామని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. మిషన్ భగీరథ పనుల పర్యవేక్షణ, పంపుహౌస్‌ల పరిశీలన అనంతరం కొద్దిసేపు అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. చీకటి పడుతుండటంతో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, స్మితా సబర్వాల్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు వెళ్లారు.ఈటల రాత్రి వరకు ఎల్ఎండీ గెస్టుహౌస్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కలల ప్రాజెక్టయినా మిషన్ భగీరథ పనులు వేగవంతంగా చేస్తున్నామని, గ్రామాలలో సమస్యలను ఎప్పటికప్పుడు స్థానిక ఎమ్మెల్యేలు ప్రతినెలా సమీక్ష సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. మొదటి విడత కింది పూర్తి స్థాయిలో నీరందించగా, రెండో విడత నీటిని వర్షాకాలంలో పూర్తి చేస్తామన్నారు. అని అన్నారు. రెండో ఫేస్ కింద పాత పైపులైన్ల స్థానంలో కొత్త వాటిని అమర్చి మిగిలి పోయిన పనులుపూర్తి చేసి, ఎల్ఎండీ నుంచి 664 హ్యాబిటేషన్లకు నీరందిస్తామని మంత్రి రాజేందర్ సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 291 హ్యాబిటేషన్లకు, హుజూరాబాద్ నియోజకవర్గంలో 133 హ్యాబిటేషన్లకు, పెద్దపల్లి నియోజకవర్గంలో 108 హ్యాబిటేషన్లకు, రామగుండం నియోజకవర్గంలో 50 హ్యాబిటేషన్లకు, మంథని నియోజకవర్గంలో 151 హ్యాబిటేషన్లకు, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గంలో 468 హ్యాబిటేషన్లకు, చొప్పదండి నియోజకవర్గంలో 163 హ్యాబిటేషన్లకు ట్రయల్‌రన్‌లు నిర్వహించి తాగు నీరు అందిస్తామన్నారు. డబ్బా సెగ్మెంట్‌లలో ఈనెల 20 వరకు పనులు పూర్తి చేసి 22న ట్రయల్‌రన్ నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, సీఎం ముఖ్య కార్యదర్శి స్మితాసబర్వాల్, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, గంగుల కమలాకర్, దాసరి మనోహర్‌రెడ్డి, పుట్ట మధు, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, సిద్దిపేట, జగిత్యాల కలెక్టర్‌లు వెంకట్రామిరెడ్డి, శరత్, మిషన్ భగీరథ ఈఎన్‌సీ సురేందర్, సీఈ జగన్‌మోహన్‌రెడ్డి, కరీంనగర్ జేసీ బద్రి శ్రీనివాస్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రావీణ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


భగీరథ మోటార్లను పరిశీలిస్తున్న తుమ్మల, ప్రశాంత్‌రెడ్డి, స్మితాసబర్వాల్


భగీరథ పనుల వద్ద మంత్రి ఈటల


సమీక్షా సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

పోతర్ల గట్టయ్యకు ఇల్లొచ్చింది..!

- రిజిస్ట్రేషన్ చేసిన మాజీ ఏఎస్ఐ బినామీ సంగీత
- ఏసీబీ రంగప్రవేశంతో దిగొస్తున్న మాజీ ఏఎస్ఐ బినామీలు
- బాధితులకు రూ.3.20 కోట్ల విలువ చేసే ఏడు ఆస్తులు వాపసు
- ఏసీబీకి, 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపిన పోతర్ల గట్టయ్య
- బొబ్బల మోహన్‌రెడ్డిపై కరీంనగర్ టూ టౌన్‌లో మరో కేసు



సాక్షిప్రతినిధి, కరీంనగర్:

కరీంనగర్ జిల్లాకు చెందిన మాజీ ఏఎస్సై బొబ్బల మోహన్‌రెడ్డి బాధితుడు పోతర్ల గట్టయ్యకు ఇల్లొచ్చింది. అప్పు కింద గట్టయ్యకు చెందిన ఇల్లును మోహన్‌రెడ్డి జీపీఏకు బదులు ఆయన బినామీగా చెప్తున్న ఇట్రెడ్డి సంగీత పేరిట 2013 ఫిబ్రవరి 8న సేల్ కమ్ రిజిస్ట్రేషన్ చేయించారు. అక్రమ ఆస్తులు, మనీ లాండరింగ్ తదితర కేసుల్లో ఇరుక్కున్న మోహన్‌రెడ్డిపై ఏసీబీ, పోలీసుస్టేషన్లలో పలు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ డీసీ జె.పూర్ణచంద్రరావు ఆదేశాల మేరకు కరీంనగర్ అడిషనల్ ఎస్పీ టి.సుదర్శన్ సిబ్బందితో గతేడాది ఏప్రిల్‌లో దాడులు నిర్వహించారు. ఓ వైపు సీఐడీ విచారణ జరుగుతుండగా, మరోవైపు ఏసీబీ మాజీ ఏఎస్సైకి చెందిన ఆస్తుల చిట్టా విప్పింది. లోక్‌సత్తా, మోహన్‌రెడ్డి బాధితుల సంఘానికి ఏసీబీ బాసటగా నిలవడంతో బాధితులు ఒక్కరొక్కరుగా బయటకు వచ్చారు. ఇదే క్రమంలో రెండు రోజుల క్రితం కరీంనగర్‌కు చెందిన పోతర్ల గట్టయ్య చేసిన ఫిర్యాదు మేరకు మోహన్‌రెడ్డితోపాటు ఏడుగురిపై కేసు నమోదు చేయగా, బినామీగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ఇట్రెడ్డి సంగీత దిగొచ్చింది. ఈ మేరకు సుమారు రూ.60 లక్షల విలువ ఇంటిని బాధితుడు గట్టయ్య పేరిట కరీంనగర్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో శనివారం బదలాయించింది. ఈ తతంగం జరుగుతుండగానే కరీంనగర్ నగరం కట్టరాంపూర్‌కు చెందిన నాగమల్ల వెంకటనర్సయ్య అనే బాధితుడి నుంచి ఇల్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్న ఫిర్యాదుపై మరో కేసు నమోదు చేసింది. శనివారం తాజాగా గుర్రం అమరేంద్రి కరీంనగర్ టుటౌన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మోహన్‌రెడ్డిపై ఐపీసీ 448, 427, 384, 420, 406, 506, ఆర్/డబ్ల్యూ 34తోపాటు ఆయుధాల చట్టం 25(1)(ఎ), ఏపీ మనీలాండరింగ్ యాక్ట్ (తెలంగాణా ఏరియా) 1349ల కింద స్టేషన్ హౌస్ ఆఫీసర్ తాళ్లపెల్లి మహేశ్ కేసు నమోదు చేశారు. మోహన్ రెడ్డితో పాటు బత్తిని తిరుపతిగౌడ్, ఇట్టిరెడ్డి శ్రీపాల్ రెడ్డి, పూదరి శ్రీనివాస్‌లతో పాటు 10 మందిని పోలీసు ఈ కేసులో చేర్చారు. దీంతో రెండు రోజుల వ్యవధిలో మూడు కేసులు మోహన్ రెడ్డిపై నమోదు కాగా, బాధితుల ఫిర్యాదుల మేరకు ఆయన బినామీలు దిగొస్తున్నారు.

తెలంగాణలో తొలిగా బినామీ ఆస్తుల మార్పిడి..
ఏసీబీ చొరవతో రూ.3.20 కోట్ల ఆస్తులు వాపస్..

బినామీ వ్యాపారం, ఆస్తుల లావాదేవీలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం 2016 చట్టం తీసుకు వచ్చింది. బినామీ లావాదేవీలు చేశారని నిరూపణ జరిగితే చాలు ఆరు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష అమలు చేసే అవకాశం ఉంది.సంచలనం కలిగించిన మాజీ ఏఎస్ఐ మోహన్ రెడ్డి వ్యవహారంలో బాధితుల ఫిర్యాదుల మేరకు అవినీతి నిరోధక శాఖ ఇదే అస్త్రాన్ని ప్రయోగించింది. దీంతో మాజీ ఏఎస్ఐ మోహన్ రెడ్డి బినామీలు ఒక్కరొక్కరుగా దిగొస్తున్నారు. మొదటగా పులుగం మల్లేశం అనే బినామీ గోనే రాజిరెడ్డికి చెందిన రూ.30లక్షల విలువైన అపార్టుమెంట్‌ను తిరిగి రిజిస్ట్రేషన్ చేయించగా.. శనివారం ఇట్రెడ్డి సంగీత అనే మరో బినామీ కరీంనగర్‌లో పోతర్ల గట్టయ్యకు చెందిన సుమారు రూ.60 లక్షల విలువ చేసే ఇల్లు తిరిగి గట్టయ్య పేరిట చేసింది. దీంతో ఇప్పటి వరకు మోహన్ రెడ్డి కేసులో బినామీలుగా చెప్పబడుతున్న ఆరుగురు వ్యక్తులు సుమారు రూ.3.20 కోట్ల విలువ చేసే ఆస్తులను ఏసీబీ చొరవతో బాధితులకు బదలాయించడంతో వారి కుటుంబాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. 'తల్లి కర్మకాండలకు సైతం హాజరు కానివ్వలేదన్న' గట్టయ్య ఆవేదనపై 'సాక్షి' మెయిన్ పేజీలో కథనంపై అవినీతి నిరోధక, పోలీసుశాఖల ఉన్నతాధికారు లు స్పందించారు. బాధితులకు సత్వర న్యాయం కోసం కృషి చేస్తున్న ఏసీబీ అడిషనల్ ఎస్పీ సుదర్శన్ బినామీలపై కేసు నమోదు చేయడం వల్ల పోతర్ల గట్టయ్యకు తన ఇల్లు తనకు దక్కిది.

ఏసీబీ అధికారులు, 'సాక్షి'కి కృతజ్ఞతలు..
అందరికీ న్యాయం జరగాలి... : పోతర్ల గట్టయ్య

2013లో అప్పు తీసుకున్నందుకు తనఖా పెట్టుకోవాల్సిన మోహన్‌రెడ్డి నా ఇల్లును ఏకంగా ఆయన బినామీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఎప్పటికప్పుడు వడ్డీ చెల్లించినా ఇల్లే కాకుండా దౌర్జన్యంగా వ్యవసాయ భూమి కూడా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. దీనిపై పలుమార్లు అప్పటి పోలీసులు, సీఐడీ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్‌ను సార్‌ను కలిసి ఫిర్యాదు చేయడం వల్ల నాకు న్యాయం జరిగింది. మా బాధలు, ఇబ్బందులు పట్టించుకున్న ఏసీబీ అధికారులు, 'సాక్షి'కి ధన్యవాదాలు.

ఆదివారం । జనవరి । 7 । 2018 సాక్షి

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటుంది. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల్లోని ఉత్తర ప్రాంతాల్లో చలి పెరగనుంది. దేశంలోని వాయువ్య ప్రాంతంతోపాటు తూర్పు మధ్యప్రదేశ్‌లో చలి గాలులు వీచే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం
కరీంనగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం

30.4°/15.4°
30.0°/11.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.8	04.2
కోల్‌కతా	23.4	11.6
బెంగళూరు	27.2	14.7
ముంబై	29.6	15.7
చెన్నై	29.1	20.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	31.0/20.5	రాజమండ్రి	29.9/18.2
కర్నూలు	31.0/17.5	తాడేపల్లిగూడెం	29.9/18.2
అనంతపురం	30.8/15.0	చిత్తూరు	29.8/15.8
ఒంగోలు	30.6/20.1	తిరుపతి	29.8/15.8
మహబూబ్‌నగర్	30.6/16.1	విజయవాడ	29.7/17.0
నిజామాబాద్	30.6/14.4	హైదరాబాద్	29.6/13.1
మెదక్	30.5/10.3	రంగారెడ్డి	29.6/13.1
గుంటూరు	30.4/15.4	వరంగల్	29.3/12.0
కడప	30.3/16.0	నల్లగొండ	29.1/15.4
ఖమ్మం	30.2/09.4	కాకినాడ	29.0/18.5
ఆదిలాబాద్	30.2/07.4	శ్రీకాకుళం	28.8/14.4
కరీంనగర్	30.0/11.2	విజయనగరం	28.8/14.4
ఏలూరు	29.9/18.2	విశాఖపట్నం	28.7/18.5

బుల్లితెర W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.12.30 ప్రాపర్టీ ప్లస్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.00 రీజనల్ న్యూస్
సా.06.30 న్యూస్ ఫీచర్
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్




హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్క్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్

పేదల ప్రాణాలకు విలువ లేదా?



రాజన్నసిరిసిల్ల జిల్లాలోకి ప్రవేశిస్తున్న చలో నేరెళ్ల పాదయాత్ర

ఇసుక మాఫియాను ప్రోత్సహిస్తున్న సర్కార్

- థర్డ్‌డిగ్రీ ప్రయోగించిన ఎస్పీ విశ్వజిత్‌ను సస్పెండ్ చేయాలి
- ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి జైలుకు పంపించాలి
- నేరెళ్ల బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలి
- 'చలో నేరెళ్ల' పాదయాత్ర ముగింపు సభలో కమ్యూనిస్టు నేతలు
- ఇసుక దందా నడిపించేది సర్కార్ పెద్దల బంధువులే : ప్రొఫెసర్ కోదండరామ్
- జేఏసీ నేతల ముందు బోరున విలపించిన నేరెళ్ల బాధితులు
- సిద్దిపేట నుంచి నేరెళ్ల వరకు కొనసాగిన ప్రజా సంఘాల పాదయాత్ర

సిరిసిల్లరూరల్: నేరెళ్ల ఘటన జరిగి ఆర్నెళ్లు గడుస్తున్నా థర్డ్‌డిగ్రీ బాధితులకు న్యాయం జరగలేదని, బాధ్యులైన పోలీసులపై చర్య తీసుకోలేదని వామపక్ష పార్టీల నాయకులు మండిపడ్డారు. నేరెళ్ల బాధితులకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో వామపక్ష పార్టీలు, జేఏసీ నాయకులు శనివారం సిద్దిపేట జిల్లా నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా నేరెళ్లలో నిర్వహించిన సంఘీభావ సభలో ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడారు. సర్కార్‌లోని పెద్దల బంధువులు ఇసుక దందా నిర్వహిస్తున్నారని, దీనిని ప్రశ్నించినందుకే నేరెళ్లవాసులపై పోలీసులు థర్డ్‌డిగ్రీ ప్రయోగించారని ఆరోపించారు. ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు చట్టవిరుద్ధంగా వ్యవహరించిన ఎస్పీ విశ్వజిత్‌పై చర్య తీసుకోవాల్సిందిపోయి కాపాడేందుకు యత్నిస్తున్నారని అన్నారు. స్పీడ్‌బ్రేకర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించినందుకు నాలుగు ప్రాణాలు ఇసుక లారీల కిందపడి పోతే.. రెండు లారీలు తగుల బెట్టినందుకు పోలీసులు వారం రోజులపాటు గ్రామస్తులపై థర్డ్‌డిగ్రీ ప్రయోగించారని ఆరోపించారు. బాధితులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, పరిహారం అందించాలని, పునరావాసం కల్పించాలన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ఇవి ప్రభుత్వ హత్యలు

ఇసుక రవాణాతో జరిగే ప్రమాదాల వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయని, ఇవి ప్రమాదాలు కావని, ప్రభుత్వ హత్యలేనని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే దానిని అతిక్రమించారన్నారు. ఇప్పటికి నేరెళ్ల బాధితులను భయాందోళనలకు గురిచేస్తున్నారని అన్నారు. పార్టీలు మారినా, పాలకులు మారినా పేదల బతుకులు మారడం లేదన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీసు రాజ్యం కొనసాగుతోందని, ప్రభుత్వానికి ఇసుక ద్వారా వచ్చే ఆదాయమే తప్ప ఇసుక మాఫియా చేతిలో బలయ్యే పేదల ప్రాణాలపై శ్రద్ధ లేదన్నారు.పోలీసుల వేధింపులు భరించలేకే హరీశ్ అనే బాధితుడు కలెక్టరేట్‌లో ఆత్మహత్యకు యత్నించాడన్నారు.

చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

నేరెళ్ల బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సీపీఐ రాష్ట్రకార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు. టీఆర్‌ఎస్ సర్కార్ పతనం నేరెళ్ల గ్రామం నుంచే ప్రారంభమైందన్నారు. తమకు జరిగిన అన్యాయం, థర్డ్‌డిగ్రీ ప్రయోగం, పోలీసుల వేధింపులు తదితర అంశాలను నేరెళ్ల బాధితులు జేఏసీ నాయకుల ఎదుట వెల్లడించారు. తమకు చావే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులపై పెట్టిన కేసును ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తీసుకోబోమని అన్నారు. కాగా 'చలో నేరెళ్ల' పాదయాత్రపై అడుగడుగునా పోలీసు నిఘా కొనసాగింది. మఫ్టీ పోలీసులు నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందించినట్లు తెలిసింది.

కోటిలింగాలకు పూర్వవైభవం

పర్యాటక క్షేత్రంగా ఉమ్మడి కరీంనగర్

- రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్
- బోట్లను ప్రారంభించిన మంత్రి, చీఫ్‌విప్



లాంచీలో మంత్రి ఈటల, నాయకులు, అధికారులు

సాక్షి, జగిత్యాల:

ఉమ్మడి కరీంనగర్ జిల్లాను గొప్ప పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేసామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ధర్మపురి లక్ష్మీ నృసింహస్వామి, వేములవాడ రాజరాజేశ్వరస్వామి, కొండగట్టు ఆంజనేయస్వామి, కోటిలింగాలను కలుపుతూ అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు మంత్రి వివరించారు. వెల్గటూరు మండలం కోటిలింగాల గోదారి తీరాన ఎల్లంపల్లి రిజర్వాయర్‌లో 20కిలోమీటర్ల మేర ప్రయాణించేందుకు వీలుగా బోట్లను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో మంత్రి మాట్లాడుతూ.. కోటిలింగాల ప్రాశస్త్యాన్ని ప్రపంచ తెలుగు మహాసభల్లో కవులు అభివర్ణించారన్నారు. ఈ ప్రాంతంలో అతిథిగృహాలు, రెస్టారెంట్లు, మరిన్ని బోట్లు ఏర్పాటు చేస్తామన్నారు.

ఆలయాల అభివృద్ధి..

ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. సమైక్య పాలనలో తెలంగాణ ఆలయాలు, పర్యాటక ప్రాంతాలు వివక్షకు గురయ్యాయని చెప్పారు. శాతవాహనుల తొలి రాజధాని కోటిలింగాలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. దేవాలయాల అభివృద్ధికి నేరుగా నిధులు కేటాయించిన ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనన్నారు.పుణ్యక్షేత్రంలోని గోదారి ఒడ్డున శాతాకర్ణి, పులోమామి బోట్లను ప్రారంభించామన్నారు.

జిల్లా అభివృద్ధికి అడుగు..

కలెక్టర్ శరత్ మాట్లాడుతూ కోటిలింగాలలో బోటింగ్ ప్రారంభోత్సవంతో జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అడుగుపడిందన్నారు. గోదారి అవతలి వైపు ఓ అతిథిగృహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిలాలోని రోల్లవాగు, కొండగట్టు, కోటిలింగాల ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసే ప్రణాళికలు సిద్ధం చేసి ప్ర భుత్వానికి నివేదికలు పంపినట్లు వివరించారు. ఏడాది పొడవునా కోటిలింగాల ప్రాంతంలో నీళ్లుండేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కోటిలింగాల పుణ్యక్షేత్ర అభివృద్ధికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

పూర్ణకుంభంతో స్వాగతం..

అంతకు ముందుఅతిథులను కోటిలింగాల ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ చంద్రశేఖర్‌రావు, లక్ష్మీనృసింహస్వామి ఆలయ చైర్మన్ ఎల్లా ల శ్రీకాంత్‌రెడ్డి, బాదినేని రాజేందర్, ఒరుగంటి రమణారావు, మార్కెట్ కమిటీ చైర్మన్లు ముల్కల్ల గంగారం, దేవమ్మ, రాజేశ్వరరావు, నాయక్ సర్పంచ్ కవిత, ఎంపీటీసీ గోల్ల శంకరయ్య పాల్గొన్నారు.



బోటింగ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ఈటల, చీఫ్‌విప్ కొప్పుల



మంత్రిని, విప్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

పబ్లిక్ డిమాండ్

బారికేడ్స్ ఏర్పాటు చేయండి



పెద్దపల్లిలోని విపరీతమైన రద్దీ పెరుగుతున్నందున పలు కూడళ్లలో ప్రమాదాల నివారణకు యూటర్న్‌ల వద్ద బారికేడ్స్ ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది. వేగంగా వచ్చే వాహనాలను నిరోధించడంతోపాటు ప్రమాదాలు జరుగకుండా ప్రజలను చైతన్యవంతులను చేసినట్లవుతుంది.

– టాంక్ జయదేవ్, పెద్దపల్లి

దీపం కనెక్షన్లు ఇప్పించండి



నిరుపేదలకు ఉచితంగా అందించే దీపం పథకం గ్యాస్ కనెక్షన్లు అందించాలి. కొత్త గ్యాస్ కనెక్షన్లకు డిపాజిట్ చెల్లించలేని పేదలకు ఆసరా ఇచ్చినట్లవుతుంది. ఇప్పటికీ అనేక మంది కట్టెల పొయ్యిన ?ఉపయోగిస్తున్నారు. వారిని గుర్తించి వంటగ్యాస్‌ను ఉపయోగించేలా దీపం పథకం కింద కనెక్షన్లు ఇప్పించాలి.

– దేవునూరి చంద్రకళ, పెద్దపల్లి

చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేయాలి



పెద్దపల్లిలో చిన్నారుల కోసం ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి, వివిధ రకాల ఆటలు ఆడుకునేలా పరికరాలతో చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేయాలి. పిల్లల్లో మానసిక వికాసం, శారీరక దృఢత్వానికి పార్కులు ఉపయోగపడతాయి. చదువుతోపాటు ఆటలు ఆడటాన్ని పిల్లలకు అలవాటు చేసే అవకాశం లభించినట్లవుతుంది.

– బోయిని మనోజ్, పెద్దపల్లి



పెద్దపల్లి జిల్లాకు తొలి కలెక్టర్‌గా అలుగు వర్షిణి ఆరు నెలలు పనిచేశారు. ఆమె స్థానంలో ఇన్‌చార్జి కలెక్టర్‌గా ప్రభాకర్‌రెడ్డి 10 నెలలు కొనసాగారు. సోమవారం మూడో కలెక్టర్ దేవసేన విధుల్లో చేరనున్నారు.

సాక్షి

మన పెద్దపల్లి

5

Peddapally Town

ఆదివారం | జనవరి | 7 | 2018

Sunday Special

పెద్దపల్లి : 90102 77735, పెద్దపల్లి టౌన్ : 94944 94498, పెద్దపల్లి అర్బన్ : 93937 46070,
పెద్దపల్లి రూరల్ : 97053 46653, సుల్తానాబాద్ : 99496 27020, గర్రెపల్లి : 94947 22433
కాల్వశ్రీరాంపూర్ : 97053 46655, ఎలిగేడు : 97053 46657
జూలపల్లి : 94419 25698, ఓదెల : 9963 557644, ధర్మారం : 97053 46606

కలెక్షన్ కింగ్ !

• 217 దేశాల నాణేలు • 200 రకాల స్టాంప్‌లు సేకరణ



పెద్దపల్లిఅర్బన్: అభిరుచి..పట్టుదల ఉంటే ఏ పనినైనా విజయవంతంగా చేయవచ్చని నిరూపించాడు పెద్దపల్లికి చెందిన నోమూరి సాత్విక్. ఎనిమిదో తరగతి చదువుతున్న సాత్విక్ ఇప్పటి వరకు దాదాపు 217 దేశాలకు చెందిన నాణేలు, వివిధ దేశాలకు చెందిన 200 రకాల స్టాంపులు సేకరించారు. ఐదో తరగతిలో ఉన్నప్పుడు తన తండ్రి శ్రీధర్ ఎగ్జిబిషన్‌కు తీసుకెళ్లగా..అక్కడి చూసిన కొన్ని ప్రదర్శనలు సాత్విక్‌లో ఈ అభిరుచికి భీజం వేశాయి. అప్పటి నుంచి వీటిని సేకరిస్తున్నారు. 18వ శతాబ్దం నాటి నాణేలు సైతం ఉన్నాయి. తన తండ్రి ప్రోత్సాహంతో చేస్తున్నట్లు చెప్పాడు.

వేడి వేడిగా TIFFINS

• మొబైల్ క్యాంటీన్ల జోరు
• క్షణాల్లో అల్పాహారం తయారు
• యువతను ఆకర్షిస్తున్న వైనం

పెద్దపల్లిఅర్బన్: ఆకలేస్తే అన్నం పెడతా..అలిసొస్తే ఆయిల్ రాస్తా..ఇది సినిమా పాట.. ఆకలేస్తే టిఫిన్ పెడ్తా..అలిసొస్తే ఇంటికే వస్తా.. ఇది మొబైల్ క్యాంటీన్ల పాట. ప్రస్తుతం నగరంలో మోబైల్ క్యాంటీన్‌ల జోరు కొనసాగుతోంది. స్టార్‌హోటల్, పేరొందిన భవన్‌లకు పోటీగా రుచికరమైన అల్పాహారాలను క్షణాల్లో రెడీ చేస్తూ కస్టమర్లకు వడ్డిస్తున్నారు. ఉదయం వేళల్లో 5 గంటల నుంచే వివిధ కూడళ్లలో మోబైల్ క్యాంటీన్లు కొలువుదీరుతూ ప్రజల ఆకలిని తీరుస్తున్నాయి. వివిధ రకాల స్పెషల్ రుచులను పరిచయం చేస్తూ తక్కువ ధరలకే అల్పాహారాన్ని అందిస్తుండటం విశేషం. అంతేనా సాయంత్రం వేళల్లో ఘాటైన మిరపకాయ్ బజ్జీలు, మసాలా మినపవడలు, చిట్టి గారెలతో మోబైల్ క్యాంటీన్‌కు ఆహ్వానిస్తున్నారు.

నోరూరించే రుచులెన్నో..

ఉదయం పూట టిఫిన్ అనగానే.. ఇడ్లీ, వడ, దోశ, ఊతప్ప ఇతర పేర్లు మాత్రమే ఆర్డర్ ఇస్తుంటాం. అయితే మొబైల్ క్యాంటీన్‌లలో కొత్తకొత్త రుచులను ప్రజలకు పరిచయం చేస్తున్నారు. పన్నీర్ దోశ, చీజ్ దోశ, బట్టర్ దోశ, ఘీదోశతోపాటు స్పెషల్ బోండా, క్యారెట్ ఇడ్లీ, బీట్‌రూట్ విత్ క్యారెట్ ఇడ్లీ వంటి ప్రత్యేకమైన వేడి వేడి వంటకాలను చిటికెలో ప్లేట్‌లో పెట్టి కడుపునింపేస్తున్నారు. దీంతో భోజనప్రియులు అల్పాహారంతోనే పసందైన విందును చేసుకుంటున్నారు. పన్నీర్ దోశ, చీజ్ దోశపై ప్రజలు ఎక్కువగా ఇష్టపడుతున్నారు.



టిఫిన్ జంక్షన్‌గా పిలుస్తాం..



వీలు దొరికిన ప్రతిసారి మొబైల్ క్యాంటీన్‌కు వచ్చి టిఫిన్ చేస్తా. హోటల్‌లో కూడా దొరకని వివిధ రకాల టిఫిన్‌లు ఇక్కడ దొరకడం బాగుంది. వచ్చినప్పుడల్లా కొత్త టిఫిన్ టేస్ట్ చేస్తా. ఫ్రెండ్స్‌కు ఆకలేస్తే టిఫిన్ జంక్షన్‌కు వెళ్దాంపదా అంటూ వచ్చేస్తాం. ఆర్డర్ ఇచ్చి కాసేపు కూర్చొని వేచి చూసే అవకాశమే లేదు. అడిగిన వెంటనే వడ్డించడం గొప్ప విషయం.

– ఎండీ. ఫక్రుద్దీన్, పెద్దపల్లి

కొత్తదనాన్ని పరిచయం చేశాం..



కమ్మటి టిఫిన్ పెడితే ఎవరైనా కడుపునిండా తింటారు. వెరైటీ ఐటెం అందిస్తే మమ్మల్ని ఆదరిస్తారు. అందుకే కొత్త రుచుల్ని అందిస్తున్నాం. టాటా సూపర్ ఏస్ వాహనాన్ని కొనుగోలు చేసి, ఫ్యాబ్రికేషన్ చేసి మొబైల్ క్యాంటీన్‌గా రూపొందించాం. పట్టణంలో రద్దీని బట్టి కూడళ్లలో క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నాం. నాణ్యత, రుచిలో ఎక్కడా కాంప్రమైజ్ కాకపోవడం మా ప్రత్యేకత. సాయంత్రం వేళల్లో స్నాక్స్ కూడా అందిస్తాం.

– కె.హిమబిందు, మను మొబైల్ క్యాంటీన్ నిర్వాహకురాలు

సెల్ఫీ




తాతా మీరు బ్రిటీష్ వాళ్లతో స్వాతంత్ర్యం కోసం పోరాడారు కదా.. గాంధీతాతను, నెహ్రూతో కలిసి స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న మిమ్మల్ని కలవడం మా అదృష్టం అంటూ కేరింతలు కొట్టారు. వివేకానంద 155వ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅథితిగా హాజరైన 94 ఏళ్ల గాంధేయ వాది, శాంతి దూత స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ సేలం నంజుందెయ్య సుబ్బారావుతో సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు గాయత్రి కళాశాల విద్యార్థులు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి



మధుర జ్ఞాపకం..

పెద్దపల్లి: తెలంగాణ ఉద్యమంలో ప్రతి మైలురాయి ఓ మధుర జ్ఞాపకం. ఇక్కడ ఫొటోలో కనిపిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ వ్యవస్థాపక సభ్యుడిగా సిరిసిల్ల ప్రాంతంలో మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి ప్రస్తుతం టీఆర్ఎస్‌కు దురమై కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నారు.





నాట్య నివేదన

వేములవాడ: నాద, లయబ్రహ్మ కర్ణాటక సంగీత వాగ్గేయకారుడు త్యాగరాజస్వామికి కళాకురులు నృత్య నివేదన సమర్పించారు. పురి విప్పిన మయూరాలను తలపించే నాట్య కౌశల్యాన్ని ప్రదర్శించారు. వేములవాడ రాజన్న సన్నిధిలో శనివారం రాత్రి రమణిసిద్ధి, మద్దూరి ఉషారాణి, హైదరాబాద్ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల విద్యార్థుల బృందాలు ప్రదర్శించిన కూచిపూడి సభికులను అమితంగా ఆకట్టుకుంది.

వైభవంగా త్యాగరాజ ఆరాధనోత్సవాలు



చౌటి లక్ష్మణమూర్తి



పంచరత్న గానం గావిస్తున్న కళాకారులు

వేములవాడ: వేములవాడ రాజన్న సన్నిధిలో ఐదురోజుల పాటు జరిగే త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయంలో స్థానాచార్యులు గోపన్నగారి శంకరయ్యశర్మ ఆధ్వర్యంలో అర్చకుల బృందం ప్రత్యేక పూజలు నిర్వహించి, త్యాగరాజస్వామి చిత్రపటాన్ని నగర సంకీర్తన ద్వారా పుర వీధుల గుండా సభావేదిక వద్దకు తీసుకొచ్చారు. స్థానిక సరస్వతి శిశుమందిరం విద్యార్థినులు కోలాటం విన్యాసాలతో ఆకట్టుకున్నారు. అనంతరం ఉపన్యాసకులు చౌటి లక్ష్మణశాస్త్రిచే త్యాగరాజస్వామి జీవిత విశేషాలు, గీత, నరహరి, రేవతి బృందంచే పంచరత్న గానం, సాయంత్రం 5 గంటలకు ఆలిండియా రేడియో కళాకారిణి వర్ధినిచే శాస్త్రీయ సంగీత కచేరి కార్యక్రమాలు జరిగాయి.

నేటి కార్యక్రమాలు

ఆదివారం ఉదయం 9 గంటలకు సుద్దపల్లి లలిత, శ్రీకుమారి చే భక్తి సంగీత విభావరి, 10 గంటలకు శ్రీ రాంభట్టార్ చే హరికథ, మధ్యాహ్నం 12 గంటలకు ఉమాపతి, పవన్ చే భక్తి సంగీతం, 2 గంటలకు శివసాయి కృష్ణ భజన మండలిచే నామ సంకీర్తన, 3 గంటలకు అనిత బృందంచే భక్తి సంగీతం, సాయంత్రం 4 గంటలకు మధుబాబుచే భక్తి సంగీత విభావరి, 5 గంటలకు కుమారి మంగళంపల్లి అభిజ్ఞ చే శాస్త్రీయ భక్తి విభావరి, 6 గంటలకు డాక్టర్ మల్లికార్జున్ చే శాస్త్రీయ సంగీత కచేరి, రాత్రి 7.30 గంటలకు డి. శ్రీనివాస్ చే వీణ, సోలో కచేరి, 8.30 గంటలకు బీ. సుధీర్‌రావు చే కూచిపూడి నృత్య ప్రదర్శన, 9.30 గంటలకు భక్తరామదాసు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల చే కూచిపూడి నృత్య ప్రదర్శన, 10 గంటలకు ప్రతాప వేదజ్ఞ నృత్యమాల అకాడమి చే కూచిపూడి నాట్య ప్రదర్శన, 10.30 సాంస్కృతికి కళాకేంద్రం చే ఉషా పరిణయం పౌరాణిక నాటక ప్రదర్శనలు ఉంటాయని ఉత్సవాల ఇన్‌చార్జి రామయ్యశర్మ తెలిపారు.





'కర్ర'ంటు స్తంభాలు

నారుమడి.. నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్న పొలాలు.. ఆహ్లాద వాతావరణం... కానీ ఇక్కడో రైతన్న తన బోరు వద్దకు కరెంటు పోళ్లకు బదులు కర్రపోళ్లకు విద్యుత్ వైర్లు ఏర్పాటు చేశాడు. వాటికి స్టార్టర్‌ను అమర్చి బోరువద్ద ఏర్పరుచుకున్నాడు. కరెంటు స్తంభాల మాదిరిగానే ఏర్పరుచుకున్న 'కర్రంటు' స్తంభాలు పెద్దపల్లి శివారు హనుమంతునిపేట గ్రామంలో కనిపించాయి.

- ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి

అధికార ముసుగులో వనరుల దోపిడీ

- సిరిసిల్ల జిల్లాకు ఒరగబెట్టిందేమీ లేదు
- టెక్స్‌టైల్ హబ్‌ను వరంగల్‌కు పంపిస్తారా..?
- రాజన్న గుడి అభివృద్ధికి చేసిందేమీ లేదు
- కార్మిక, ధార్మిక క్షేత్రాలపై టీఆర్ఎస్ వివక్ష
- ఇసుక దోపిడీపై 9న కలెక్టరేట్ ముట్టడి
- కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మృత్యుంజయం



మాట్లాడుతున్న మృత్యుంజయం

సిరిసిల్లటౌన్: మూడున్నరేళ్లుగా అధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా వనరులను దోపిడీ చేస్తోందని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కటుకం మృత్యుంజయం అన్నారు. శనివారం సిరిసిల్ల పద్మశాలి కల్యాణ మండపంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే పవర్‌లూం రంగానికి పేరెన్నికైన సిరిసిల్లను వదిలి వరంగల్ టెక్స్‌టైల్ హబ్‌ను ఏర్పాటు చేయడంలో మర్మమేమిటని అధికార పార్టీని ప్రశ్నించారు. రెండుసార్లు వేములవాడ రాజన్న సన్నిధికి వచ్చి రూ.400కోట్లలో ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్న సీఎం కేసీఆర్ ఇప్పటి వరకూ ఏమీ చేయలేదని దుయ్యబట్టారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలను విభజించి ఎక్కడికక్కడే వనరులను దోచుకున్నారే..తప్ప జిల్లా ఏర్పడ్డాక ఏమాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. గోదావరి నీటిని మల్లన్నసాగర్‌కు తరలించాలన్న ఆలోచనకు తాము అడ్డు కాదని, ఎగువమానేరుకు జలకళ తెచ్చాకే ఇతర ప్రాంతాలకు తరలించాలన్నారు. కార్మిక, ధార్మిక క్షేత్రాలైన సిరిసిల్ల, వేములవాడ అభివృద్ధికి ప్రభుత్వం ఏమాత్రం కృషి చేయలేదని ప్రజలు మండిపడుతున్నారన్నారు. కేటీఆర్ ఇలాకాలోనే ఇసుక దందాపై నేరెళ్ల ఘటన ద్వారా జాతీయస్థాయిలో దుమారం రేగినా..అధికార పార్టీ అనుయాయులు ఇప్పటికీ అక్రమ రవాణా ఆపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మానేరు, గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలతో నాలుగు మీటర్ల లోతున భూగర్భ జలాలు అడుగంటడం టీఆర్ఎస్ సర్కారు అక్రమాలకు నిదర్శనంగా చెప్పుకొచ్చారు. ప్రజావ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం సాగిస్తోందన్నారు. సిరిసిల్ల కేంద్రంగా సాగుతున్న ఇసుక రవాణాపై ఈనెల 9న సిరిసిల్ల కలెక్టరేట్‌ను ముట్టడిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, పీసీసీ కార్యదర్శి నాగుల సత్యనారాయణ, ఫ్లోర్ లీడర్ బుర్ర నారాయణ, కౌన్సిలర్ వెల్ముల స్వరూప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, బీసీ సెల్ అధ్యక్షుడు చి. చంద్రశేఖర్, ముఖ్య నాయకులు కామునివనిత, సాగరం వెంకటస్వామి, దొమ్మాటి నర్సయ్య, బుర్ర రాములు, ఎడగండి స్వామి, ఎర్రం రాజు పాల్గొన్నారు.





విదేశాల్లో మనోళ్లు

సొంత కంపెనీలతో పలువురికి ఉపాధి

ప్రతీ కన్నీటిబొట్టు దానివెనుక కష్టాన్ని చెబుతుంది.. మానవత్వం మాత్రమే కన్నీరు తుడవడమెలానో చెబుతుంది. ఆ మానవత్వం చాటుకుంటున్నారు ఎన్‌ఆర్‌ఐలు. జీవిత ప్రయాణంలో ఎన్నో సమస్యలు.. మరెన్నో బాధలు ఎదుర్కొని ఉన్నత స్థితికి చేరుకుని మాతృభూమి రుణం తీర్చుకుంటున్నారు. కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటున్నారు. ఈనెల 9న ఎన్‌ఆర్‌ఐ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రవాసుల సహకారం.. సేవాభావం.. ఎదుగుదల.. విదేశాల్లో సాంస్కృతిక వైభవంపై ఈవారం వీకెండ్..



పనికోసం వెళ్లి ఫ్యాక్టరీ పెట్టాడు..

కోరుట్ల: ఉపాధి కోసం ఓ యువకుడు దుబాయ్ బాట పట్టాడు. అక్కడ చిన్నచితకా పనులు చేసుకుంటూ అవస్థలు పడుతూ తన తోటి వారికి సాయంగా నిలవాలన్న ఆలోచన చేశాడు. అక్కడే ఉన్న కేరళకు చెందిన మరో మిత్రుని సాయం తీసుకున్నాడు. సొంతంగా కంపెనీ స్థాపించి పది మందికి ఉపాధి కల్పించేస్థాయికి ఎదిగాడు. సిరిసిల్ల రాజన్న జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బండారు నర్సయ్య 20 ఏళ్ల క్రితం కోరుట్లలో ఫొటోగ్రాఫర్‌గా పనిచేసేవాడు. కుటుంబ పోషణకు ఇబ్బందులు ఎదురుకావడంతో ఆ సమయంలో గల్ఫ్ దేశాలపై ఉన్న మోజుతో దుబాయ్‌కి వలస వెళ్లాడు. 2003లో వెళ్లిన నర్సయ్య ఐదేళ్లు లేబర్‌గా పనిచేశాడు. దుబాయ్‌లో కోల్డ్‌స్టోరేజీలకు ఏసీ ఫిట్టింగ్, రిపేరింగ్‌కు అధిక డిమాండ్ ఉన్న విషయాన్ని గమనించాడు. తన ఆలోచనలకు తోడుగా అక్కడే పనిచేస్తున్న కేరళకు చెందిన మిత్రుడు సునీల్ సాయం తీసుకున్నాడు.

సొంత కంపెనీ..

2008లో ఓమర్ మహ్మద్ ఆల్‌మర్దూకీ టెక్నికల్ వర్క్స్ అండ్ ఏయిర్‌కండిషన్ కంపెనీ లైసెన్స్ తీసుకుని కోల్డ్‌స్టోరేజీల నిర్మాణం పనులు చేపట్టారు. ఏసీ పిట్టింగ్, రిపేరింగ్ పనులను కంపెనీల ఆర్డర్ ప్రకారం చేయించడం మొదలెట్టారు. అనతి కాలంలోనే మార్కెట్‌లో పట్టు సాధించాడు. క్రమంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి పలువురు యువకుల ను తన కంపెనీలో నియమించుకున్నాడు.

సొంత ఊరికి కొంత సాయం

వేములవాడ: సొంత గడ్డకు కొంతైనా చేయాలి... ఉపాధి కరువై ఉన్న ఊరిని, కన్నవాళ్లను వదిలి పొట్టకూటి కోసం దుబాయ్‌కి వచ్చిన తెలుగువారికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నాడు వేములవాడకు చెందిన ఎన్‌ఆర్‌ఐ తోట రామ్‌కుమార్. 1989లో గల్ఫ్ వెళ్లిన రామ్‌కుమార్ అందరిలాగే అనేక ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం ఎస్‌ఆర్‌ఆర్ (శ్రీరాజరాజేశ్వర) వేములాడ రాజన్న పేరుతో బిల్డింగ్ మెటీరియల్ సరఫరా చేసే వ్యాపారం చేస్తున్నారు. ఇందులో దాదాపు 200 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. ఆర్థికంగా స్థిరపడిన రామ్‌కుమార్ ఏటా రూ.10 లక్షలు సొంత ఊరు వేములవాడ అభివృద్ధికి ఖర్చు చేస్తున్నాడు.





సొంత ఊరి సేవలో...

ఉపాధి వెతుక్కుంటూ దుబాయ్ వెళ్లిన తోట రామ్‌కుమార్ 28 ఏళ్లుగా భార్య స్వప్న, కుమారులు రాహుల్, రోహన్, కూతురు రోష్నితో కలిసి అక్కడే ఉంటున్నారు. పండుగలు, ప్రత్యేక కార్యక్రమాల సమయంలో వేములవాడకు వస్తుంటారు. తాగునీటి సమస్య ఎక్కువగా ఉన్న తమ వార్డు సుబ్రమణ్యంనగర్‌లో బోరు వేయించారు. అంజనీనగర్‌లో మరో బోరు వేయించి మోటారు అందజేశారు. ముస్లిం ఈద్గా వద్ద రూ.లక్షతో బోరు వేయించారు. రూ.50 వేలతో మోటార్ బిగించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భోజనం చేసేందుకు రూ.21 వేలతో ప్లేట్లు అందజేశారు. సరస్వతి శిశుమందిరంలోనూ బోరు వేయించారు. డప్పు కళాకారులను ప్రోత్సహించేందుకు డ్రెస్సులు అందజేశారు. 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి నగదు పురస్కారం అందిస్తూ విద్యావ్యాప్తికి కృషి చేస్తున్నారు.

గల్ఫ్ బాధితులకు అండగా..

దుబాయ్‌లో ఉంటూ అనేక ఇబ్బందులుపడుతున్నవారి కష్టాలు తీర్చేందుకు రామ్‌కుమార్ తనవంతు కృషి చేస్తున్నారు. గల్ఫ్ బాధితుల కష్టాలు తెలుసుకునేందుకు వెళ్లిన మంత్రులకు ప్రత్యేక ఆతిథ్యం ఇవ్వడంతోపాటు వారి వెంట ఉంటూ కార్మికుల కష్టాలను వారికి వివరిస్తున్నారు. ఇబ్బందుల్లో ఉన్న గల్ఫ్ బాధితులకు అండగా నిలుస్తున్నారు.



కూలీగా వెళ్లి..



ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): వీర్నపల్లి మండలం అడవిపదిరకు చెందిన రాధారపు సత్యం 15 ఏళ్ల క్రితం పొట్టచేత పట్టుకుని దుబాయ్‌కి వలస వెళ్లాడు. తాను పడ్డ కష్టాలు మరొకరు పడకూడదనే ఉద్దేశంతో ఎంతో మంది విద్యార్థులు, నిరుపేదలకు చేయూతనందిస్తున్నారు. ఈక్రమంలో దుబాయ్‌లో పదేళ్ల క్రితం ఎల్ఎంపీకేస్ కంపెనీని ప్రారంభించి ఈ ప్రాంతానికి చెందిన 600 మందిని అక్కడికి తీసుకెళ్లి తన కంపెనీ ద్వారా ఉపాధి కల్పిస్తున్నారు. అంతేకాకుండా ఆలయాలు, పాఠశాలలకు ప్రొజెక్టర్లు, ప్రింటర్లు, అనాథ ఆశ్రమాల్లో ఉంటున్న వారికి దుస్తులు, అన్నదానం చేస్తున్నారు. వీర్నపల్లి మోడల్ పాఠశాలకు రూ.25 వేల ప్రింటర్, గోరుముద్దకు రూ.25వేలు, అడవిపదిరలో విద్యార్థులకు రూ.22 వేలతో దుస్తులు, సీతరామ ఆలయానికి రూ.1.50 లక్షలతో రేకుల షెడ్డు, అన్నదానికి రూ.25 వేలు, మనోకామేశ్వరి ఆలయంలో విగ్రహాల కోసం రూ.40 వేలు, చర్చి కలర్ కోసం రూ.30 వేలు, క్రిస్మస్ పండుగకు దుస్తులు, రూ.25 వేలతో అన్నదానం, బండలింగంపల్లి పాఠశాలలో నీటి వసతి కోసం రూ.75 వేలతో మినరల్ వాటర్ ప్లాంట్, అల్మాస్‌పూర్ పాఠశాలకు రూ.80 వేలతో ప్రొజెక్టర్, రామాలయానికి రూ.30వేలు, తంగళ్లపల్లిలో అనాథ ఆశ్రమంలో రూ.70 వేలతో దుస్తులు, అన్నదానం కోసం ఆర్థిక సహాయం చేశారు.

ఆపద్బాంధవులు

రాయికల్(జగిత్యాల): బతుకుదెరువు కోసం గల్ఫ్‌బాట పడుతున్న గ్రామీణులు ఏజెంట్ల చేతిలో మోసపోయి దేశం కాని దేశంలో ఇబ్బందులు పడుతున్న తెలుగువారికి బాసటగా నిలుస్తున్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఎన్ఆర్ఐలు. బాధితులకు ఆశ్రయమిచ్చి ఆదుకుంటున్నారు. వివిధ కారణాలతో అక్కడ చనిపోయిన కార్మికుల మృతదేహాలను సొంత ఖర్చులతో స్వగ్రామానికి పంపిస్తూ ఆపద్బాంధవులుగా నిలుస్తున్నారు. జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు చెందిన సుమారు 2 లక్షల మంది కార్మికులు గల్ఫ్ దేశాలైన దుబాయ్, మస్కట్, ఖతార్, కువైట్ బెహ్రాయిన్‌తోపాటు లండన్, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ తదితర దేశాల్లో ఉపాధి పొందుతున్నారు. వివిధ కారణాలతో ఇబ్బందులుపడుతున్న కార్మికులకు మేమున్నామంటూ భరోసా ఇస్తున్న ఉమ్మడి జిల్లాకు చెందిన ఎన్ఆర్ఐల సేవల గురించి వారి మాటల్లో..



ఆస్ట్రేలియాలో తెలంగాణవాదం



ఆస్ట్రేలియాలోని వివిధ స్టేట్స్‌లో ఉన్న ఉద్యోగులు, ఉపాధి పొందుతున్న కార్మికులంతా కలిసి ఒక టీంగా ఏర్పడ్డాం. ఆస్ట్రేలియాలో ఉన్న ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమంతా కలిసి ఆదుకుంటున్నాం. ఐటీ రంగ అభివద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంపీ కవిత చొరవతో రాష్ట్రాభివద్ధికి తోడ్పడుతున్నాం.

– కాసర్ల నాగేందర్‌రెడ్డి, ఆస్ట్రేలియా, టీఆర్ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు

కార్మికులకు భరోసా..



మాది సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం నర్సింగాపూర్. ఉపాధి నిమిత్తం 2008 నుంచి దుబాయ్‌లో ఉంటున్నా. దుబాయ్‌లోని గల్ఫ్ వెల్ఫేర్ అండ్ అసోసియేషన్ 60 మంది సభ్యులతో మొదటగా స్థాపించి కార్మికుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఎంబసీ అధికారులతో మాట్లాడి ఆదుకుంటున్నాం. తెలంగాణ ఆచార సంప్రదాయాలను కాపాడుతూ కార్మికుల సంక్షేమానికి కృషిచేస్తున్నాం.

– జువ్వాడి శ్రీనివాసరావు, దుబాయ్

సంప్రదాయాలను కాపాడుతున్నాం..



తెలంగాణ మహిళల పండగైన బతుకమ్మను ఏటా దుబాయ్‌లోని గల్ఫ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహిస్తున్నాం. గతంలో ఈ కార్యక్రమానికి కల్వకుంట్ల కవిత, జెడ్పీచైర్‌పర్సన్ తుల ఉమ, సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్‌వచ్చి బతుకమ్మ పండుగలో పాలుపంచుకున్నారు. తెలంగాణ ఆచార సంప్రదాయాలను ఇక్కడ కాపాడుతున్నాం.

– ఎలిశెట్టి శ్రీదేవి, దుబాయ్

స్వగ్రామాలకు మృతదేహాలు..



యూఏఈలోని వివిధ స్టేట్స్‌లో ఉన్న కార్మికులకు గల్ఫ్ తెలంగాణ కల్చరల్ వెల్ఫేర్ సభ్యులంఅండగా ఉన్నాం. వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న కార్మికులకు కష్టం వచ్చినా, ఎవరైనా చనిపోయినా వారి మృతదేహాలను ఎంబసీ అధికారులో మాట్లాడి స్వగ్రామాలకు పంపిస్తున్నాం.

– శ్యాముల్, గల్ఫ్ సంక్షేమ సంఘం ప్రతినిధి

లేబర్ క్యాంపుల్లో వైద్య సేవలు



నేను 1994 నుంచి దుబాయ్‌లో ఉంటున్నా. దుబాయ్, ఖతార్, ఒమన్ దేశాల్లో కంపెనీ స్థాపించి సుమారు 200 మంది తెలంగాణవాసులకు ఉపాధి కల్పిస్తున్నా. యూఏఈలోని వివిధ ప్రాంతాల్లో ఉంటున్న లేబర్ క్యాంపుల్లో ఆరునెలలకోసారి మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నాం.

– ఎలిశెట్టి శ్రీనివాస్‌శర్మ, దుబాయ్ గల్ఫ్ సంక్షేమ సంఘం ప్రతినిధి, మంథని

రైతులను దత్తత తీసుకున్నాం



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మర్‌పల్లి గ్రామంలోని సుమారు 20 మంది రైతులకు మా రైతు బాంధవ సంస్థ ద్వారా దత్తత తీసుకుని వారికి వడ్డీలేని రుణాలు అందజేయడంతోపాటు రైతులను ప్రోత్సహిస్తున్నాం.

– బోడ జయరెడ్డి, దుబాయ్

అమెరికాలోని తెలంగాణవారికి అండగా..



ఉపాధి కోసం వచ్చి అమెరికాలో వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న కార్మికులందరినీ ఒకతాటిపైకి తీసుకురావడం కోసం ఎన్ఆర్ఐ తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరంను 20 ఏళ్ల క్రితం ఏర్పాటు చేశాం. అప్పటి నుంచి అమెరికాలోని వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తూ తెలంగాణ వారికి అండగా ఉంటూ సంక్షేమాలను చూసుకుంటున్నాం.

– కాల్వల విశ్వేశ్వర్‌రెడ్డి, అమెరికా ఎన్ఆర్ఐ తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడు

ఊరికి ఉపకారం..



సింగపూర్‌లో బతుకమ్మ వేడుకల్లో రాంరెడ్డి

ముస్తాబాద్(సిరిసిల్ల): జన్మనిచ్చిన ఊరుకు ఉపకారం చేయడం ఆయన నైజం. ఆపదలో ఉన్నారంటే ఖండంతరాల్లో ఉన్నా ఆపన్న హస్తం అందించే గొప్ప మానవత వాది. ముస్తాబాద్‌కు చెందిన యెల్ల రాంరెడ్డి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా సింగపూర్‌లో స్థిపపడ్డారు. సామాజిక సేవతో ఊరికి సాయం చేస్తున్నారు.

- ముస్తాబాద్‌లో వివేకానంద విగ్రహాన్ని, ముచ్చర్లలో సరస్వతీదేవి విగ్రహాన్ని నిర్మించారు.
- 400 మంది చదువుకునే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాటర్‌ట్యాంక్ నిర్మించి దాహార్తి తీర్చారు.
- సింగపూర్, దుబాయ్, మస్కట్ దేశాల్లో ఏజెంట్ల చేతిలో మోసపోయిన ఎంతో మందికి ఆశ్రయం కల్పించి స్వదేశం చేరేలా అండగా నిలిచారు. ప్రవాస భారతీయుల కష్టాలపై స్పందించే రాంరెడ్డి సేవలను గుర్తించి ఆయనను రెండేళ్ల క్రితం ప్రవాసిమిత్ర అవార్డు వరించింది.
- తెలంగాణ సంస్కృతిని సంప్రదాయాలను చాటే బతుకమ్మ పండుగను నాలుగేళ్లుగా సింగపూర్‌లో నిర్వహిస్తున్నారు.
- తల్లిదండ్రులను కోల్పోయిన నేరెళ్ల, జిల్లెల్ల, ముస్తాబాద్, రాచర్ల బోప్పాపూర్‌లోని అనాథలకు ఆర్థికంగా అండగా నిలిచారు.
- తాను చదువుకున్న ముస్తాబాద్ పాఠశాలకు చేయూత నిచ్చారు.

సొంత ఊరి సేవలో...



సైదాపూర్(హుజూరాబాద్): హుజూరాబాద్ మండలంలోని రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన ఆకుల ఓదెలు కుమారుడు శ్యాంబాబు హైదరాబాద్‌లో ఎంబీఏ పూర్తి చేశాడు. డెన్మార్క్‌లో ఓ కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. అక్షరాస్యత, చదువు ఉంటే ఏరంగంలోనైనా అభివృద్ధి చెందొచ్చని విశ్వసించాడు. ఉద్యోగాల కోసం డెన్మార్క్ వెళ్లిన తెలుగువారికి ఉద్యోగాలు ఇప్పించడంతో సహాయం చేస్తున్నాడు. తెలంగాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు డెన్మార్క్‌లో ఉన్న తెలుగు వాళ్లను ఏకం చేశాడు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రభుత్వ పథకాలైన హరితహారం, బతుకమ్మ పండుగలను డెన్మార్క్‌లో తెలుగు వారితో కలిసి నిర్వహిస్తున్నారు. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ డెన్మార్క్ అధ్యక్షుడయ్యాడు. సొంత మండలంపై మమకారంతో ఇటీవల మండలంలోని ఆకునూర్ కస్తూరిబాగాంధీ పాఠశాల విద్యార్థులు మనబడి ప్రోగ్రాం చూడడానికి ఎల్ఈడీ టీవీ డొనేట్ చేశాడు. మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలతోపాటు మరిన్ని పాఠశాలలకు వచ్చే మే నెలలో ఎల్ఈడీ టీవీలు అందిస్తానని ప్రకటించాడు.

దూరం

జ్యోతినగర్: పేద విద్యార్థులక
ఇండియా మాజీ ఉద్యోగి రాపోల
చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవలంది
రావు 2009లో రిటైర్ అయ్యారు. అన
1992లో 12వ తరగతి విద్యనభ్యసించి
లో ఉన్న 50 మంది వృత్తిరీత్యా వివిధ దే
లో కొంత ట్రస్టుద్వారా నిర్వహించే సేవా క
కారంతో కేవీ ఎఫ్‌సీఐ చారిటబుల్ ట్రస్టు ప్ర
ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులకు
స్కూల్ బ్యాగులు అందిస్తున్నారు. గాంధీ



చదువు నేర్పిన బడి

సిరిసిల్లకల్చరల్: సిరిసిల్ల పట్టణానికి చెందిన
విఠల్ వైద్య విద్య అభ్యసించి 40 ఏళ్ల క్రితమే
వెళ్లారు. గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టుగా స్థిరపడ్డా
పబ్బాల సమయంలో అరుదుగానే పట్టణాని
2014లో తను చదువుకున్న పాఠశాలను సం
వర్షం నీటి బిందువులు పడుతున్న తరగతిలో
కుంటున్న పిల్లలను చూసి చలించిపోయారు



జన్మభూమి సేవలో..

సిరిసిల్లరూరల్: తంగళ్లపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ యాలాల ఇంద్రసేనారెడ్డి అమెరికాలో స్థిరపడ్డాడు. అక్కడ బ్యాంకు మేనేజర్‌గా పనిచేస్తూ తన ఊరిలో ఉండే ప్రభుత్వ పాఠశాలకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు ఆటస్థలం లేదని రూ.10 లక్షల విలువచేసే 20 గుంటల స్థలాన్ని పాఠశాలకు విరాళంగా ఇచ్చాడు. చుట్టూ ప్రహరీ కూడా సొంత ఖర్చులతో నిర్మించాడు. ప్రభుత్వ పాఠశాలకు రంగులు వేయించాడు. నెలకు రూ.2,500 వేతనం ఇస్తూ అటెండర్‌ను నియమించాడు. ఏటా విద్యార్థులకు అవసరయ్యే స్టడీ మెటీరియల్ అందిస్తున్నాడు. పాఠశాలకు ఏ అవసరం వచ్చినా వెనుకాడకుండా ఆర్థికసాయం అందిస్తున్నాడు. ఇంద్రసేనారెడ్డి సాయంతోనే పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించగలిగామని, ఆటస్థలం చేకూరిందని హెచ్ఎం స్వప్న తెలిపారు. ఇప్పటి వరకు రూ.15 లక్షల ఆర్థికసాయం చేశారని పేర్కొన్నారు.



Weekend

ఆదివారం | జనవరి | 7 | 2018

8 & 9

...విద్యకు ...కావొద్దని..

...చదువు భారం కాకూడదని బ్యాంక్ ఆఫ్ ...వామన్‌రావు 2010లో కేవీ ఎఫ్‌సీఐ స్టూడెంట్స్ ...స్తున్నారు. క్యాషియర్‌గా ఉద్యోగం చేసిన వామన్ ...ఎఫ్‌సీఐ టౌన్‌షిప్ కేంద్రీయ విద్యాలయంలో ...ఉన్నత స్థానంలో ఉన్న వారిని సమీకరించారు. ట్రస్టు ...ఉన్నారు. వీరందరూ ప్రతినెలా తమ సంపాదన ...కార్యక్రమాలకు వెచ్చించేలా ఒప్పించాడు. అందరి అంగీ...పోసుకుంది. ట్రస్టు ద్వారా ఏటా రూ.లక్ష వెచ్చించి ...నోట్‌బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు, కంపాక్స్ బాక్స్, ...పార్కు. పాఠశాలలో వాటర్ ట్యాంకు ఏర్పాటు చేశారు.



విద్యార్థులకు నోట్‌బుక్కులు అందిస్తున్న వామన్‌రావు

దివ్యాంగుల సేవలో ఎన్ఆర్ఐలు

గోదావరిఖని: దివ్యాంగుల సేవలో ప్రవాస భారతీయులు తరిస్తున్నారు. గోదావరిఖనిలోని మనోచైతన్య మానసిక వికలాంగుల కేంద్రంలో సేద తీరుతున్న దివ్యాంగులను ఆదుకునేందుకు పలువురు ఎన్ఆర్ఐలు విరివిగా విరాళాలు అందిస్తున్నారు. గతంలో సింగరేణి సంస్థ డైరెక్టర్‌గా వ్యవహరించిన గోపాల్‌రావు కుమారుడు టెల్లా విజయ్ న్యూయార్కులో సాఫ్ట్‌వేర్ కంపెనీని నిర్వహిస్తున్నారు. ఆయన 2001లోనే మనోచైతన్య కేంద్రానికి రూ.9.60 లక్షలతో బస్ కొనివ్వగా, అప్పటి సీఎండీ ఏపీవీఎన్.శర్మ ప్రారంభించారు. అమెరికాలోని చార్లెట్‌లో నివాసముంటూ సాఫ్ట్‌వేర్ కంపెనీకి మేనేజర్‌గా వ్యవహరిస్తున్న డి.పవన్‌కుమార్–వినీత దంపతులు ఈ కేంద్రానికి 2007 నుంచి ఏటా రూ.500 డాలర్లు పంపిస్తున్నారు. పెద్దపల్లి ప్రాంతానికి చెందిన కల్వల విశ్వేశ్వరరెడ్డి వాషింగ్‌టన్‌డీసీలో ఉంటూ తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం(టీడీఎఫ్)కు అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. అమెరికాలో మనోచైతన్య కేంద్రానికి విరాళాలు ఇచ్చేవారి నుంచి ఎలాంటి పన్నులు విధించకుండా నేరుగా ఆ సొమ్మును ఇక్కడికి పంపిస్తున్నారు. గోదావరిఖనిలో చర్మవ్యాధి డాక్టర్‌గా ప్రాక్టీస్ చేసి ప్రస్తుతం అమెరికాలోని హరిజోన రాష్ట్రంలో ఉంటున్న డాక్టర్ లక్ష్మి విలసిత మనోచైతన్య కేంద్రంలోని ఓ మానసిక వికలాంగురాలి



వింగర్ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎన్ఆర్ఐ రాజు

కోసం నాలుగేళ్లుగా ఏటా రూ.3 వేలు వెచ్చిస్తున్నారు. గోదావరిఖనికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఆగమరావు సోదరుడి కుమారుడు డాక్టర్ వినోద్ మిర్యాల మనోచైతన్య కేంద్రానికి ఏటా వెయ్యి డాలర్లు అందిస్తున్నారు. డాక్టర్ వనజారాపోల్ బంధువులు, జాక్సన్ విల్లేలో నివాసముండే డాక్టర్ రాజు సంగం, డాక్టర్ సౌజన్య దంపతులు 2010 నుంచి ఏటా వెయ్యి డాలర్లు ఇవ్వడమే కాకుండా 2011లో వింగర్ వాహనాన్ని బహూకరించారు. అమెరికాలోని ర్యాలీలో నివాసముండే బయ్యపు ప్రవీణ్‌రెడ్డి ఈ కేంద్రానికి 500 డాలర్లు అందజేశారు. ఇలా అమెరికాలోని ప్రవాస భారతీయులు గోదావరిఖని మనోచైతన్య కేంద్రంలోని మానసిక వికలాంగులకు అండగా నిలుస్తున్నారు.

...కి..

...డాక్టర్ కుసుమ ...అమెరికా ...రు. పండుగలు ...కి వచ్చే విఠల్ ...దర్శించారు. ...చదువు ... తన ఉన్నతికి ఊపిరినిచ్చిన పాఠశాల పురోభివృద్ధికి ఏదైనా చేయాలని సంకల్పించారు. వెంటనే రూ.10 లక్షలు పాఠశాల అభివృద్ధికి విరాళం ఇస్తున్నట్లు సంబంధిత విద్యాశాఖ అధికారులకు తెలియజేశారు. నిధులు అప్పగించిన వెంటనే ప్రభుత్వ విద్యాశాఖ సదరు పాఠశాలకు విఠల్ తండ్రి స్వర్గీయ కుసుమ రామయ్య పేరు పెట్టేందుకు అంగీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటిదాకా జెడ్పీ హైస్కూల్‌గా ఉన్న పాఠశాల కాస్త కుసుమ రామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌గా పునరావిర్భవించింది. ఆ స్ఫూర్తితో తాను జన్మించిన సిరిసిల్ల రుణం తీర్చుకోవాలని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్లాడ్ టు గివ్ పేరుతో స్వచ్ఛంద సంస్థను రిజిస్టర్ చేయించారు. తానే చైర్మన్‌గా పలు సేవలందించాడు. కార్మిక క్షేత్రంలో చనిపోయిన వారి సమీప బంధువులు అంత్యక్రియలకు హాజరయ్యేలోపు మృతదేహాన్ని నిలువ ఉంచే ఫ్రీజర్‌ను రూ.70 వేలతో కొనుగోలు చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచారు. చితంగా వినియోగించుకునే వెసులుబాటు కల్పించారు. తాను చదువుకున్న తన పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం రూ.50 వేల విలువైన ఫర్నిచర్ అందజేశారు. కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. జిల్లాలోని పాఠశాల విద్యార్థులకు భోజనానికి ప్లేట్లు, పాఠ్యపుస్తకాలు అందించారు.



పాలేరు నుంచి ప్రవాసుడిగా..



రూ.2 లక్షలతో నిర్మించిన వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహం

జగిత్యాల జోన్: మూడు ముద్దల అన్నం తినేందుకు మూడు రోజులు ఎదురుచూసేవాడు. తిండి గింజల కోసం ఏడేళ్ల వయస్సులోనే ఓ రైతు వద్ద పాలేరుగా చేరాడు. అప్పు చేసి దుబాయ్ వెళ్లిన ఆయన నేడు పది మందికి ఉపాధి కల్పించడమే కాకుండా, అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాడు. జన్మభూమి రుణం తీర్చుకునేందుకు తాపత్రయపడుతున్నాడు. ఆస్తులు, అంతస్తులు ఏవీ చివరకు వెంటరవని మంచిపనులే ఎల్లకాలం గుర్తుంటాయని నమ్ముతాడు. స్వయంగా తనకు తాను సమాధి నిర్మించుకుని, మృతి చెందిన తర్వాత ఆ సమాధిలో పూడ్చిపెట్టాలని కోరుతున్నాడు జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ప్రవాస తెలంగాణవాసి నక్క ఇంద్రయ్య అలియాస్ జాన్.

పాలేరుగా ప్రస్థానం..

ఏడుగురు అన్నదమ్ములు, అక్కాచెళ్లెల్లో ఇంద్రయ్య మూడో వాడు. తల్లి కూలీ పనులకు వెళ్లి, తవ్వడో, మానెడో వడ్లు తెస్తే, ఆ వడ్లను దంచుకుని తినేవారు. అందరికీ అన్నం దొరకక వారానికి రెండు రోజులే భోజనం చేసేవారు. పాఠశాలకు వెళ్లకుండా, దాదాపు 10 ఏళ్లు పాలేరుగా పనిచేశాడు. చినిగిన అంగీలు, మాసిన నెక్కర్లే దిక్కయ్యాయి. తర్వాత అక్కడ, ఇక్కడ అప్పు చేసి దుబాయ్ వెళ్లాడు. 35 ఏళ్లు కార్మికుడిగా పనిచేశాడు. ఈ క్రమంలో కాంట్రాక్టర్ స్థాయికి ఎదిగి, వ్యాపారం చేయడం మొదలుపెట్టాడు. ఆర్థికంగా ఎదిగి, పది మందికి పని కల్పించేస్థాయికి చేరాడు.

సేవా కార్యక్రమాలు..

పుట్టిన ఊరు తల్లి లాంటిదని భావించే ఇంద్రయ్య గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాడు. గ్రామానికి వెళ్లే రోడ్డు వద్ద రూ.3 లక్షలతో కమాన్ నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలలో రూ.లక్షతో స్టేజీ నిర్మాణం, కంప్యూటర్లు బహూకరించారు. గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ ప్రమాదవశాత్తు మృతిచెందగా, ఆయన కుటుంబానికి రూ.50 వేల ఆర్థికసాయం చేసాడు. చదువు రాక దుబాయ్‌లో తాను పడ్డ ఇబ్బందులు పుట్టిన ఊరిలో రాకూడదనే ఉద్దేశంతో గ్రామంలో ఇంగ్లిష్ మీడియం పాఠశాలను స్థాపించి, కొంతమంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్నారు. జగిత్యాలలోని వాల్మీకి ఆవాసానికి రూ.80 వేల సహాయం, కరీంనగర్‌లోని అంధుల పాఠశాలకు రూ.లక్ష విరాళం, తూర్పు గోదావరి జిల్లాలోని చెక్‌నాట్‌పల్లిలో రూ.10 లక్షలతో వికలాంగులకు ఇళ్ల నిర్మాణం, గ్రామంలో రెండు లక్షలతో రాష్ట్రంలో అతి ఎత్తైన దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖరరెడ్డి విగ్రహ ఏర్పాటు, క్రైస్తవుల కోసం రూ.20 లక్షలతో చర్చి నిర్మాణం, ఓ సంస్థ ఇన్సూరెన్స్ కోసం రూ.50 వేలు అందించారు. తను బతికి ఉండగానే సమాధి నిర్మించుకోవాలని, రెండు గుంటల భూమి స్థలంలో రూ.10 లక్షలతో విశాలమైన సమాధి నిర్మించుకుంటున్నాడు.



ఇంద్రయ్యను సన్మానిస్తున్న కలెక్టర్ శరత్

అమెరికాలో ఉద్యోగులకు ఫ్రీడమ్..!



మంథని: 'అమెరికాలో ఉద్యోగులకు ఫ్రీడమ్ ఎక్కువగా ఉంటుంది. ప్రతీ ఉద్యోగి బాధ్యతతో పనిచేస్తాడు. వృత్తి పరమైన ప్రాధాన్యత ఇవ్వడంతోనే ఆ దేశం సక్సెస్ అయింది' అని ఎన్ఆర్ఐ గట్టు నరహరి అభిప్రాయపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీలో బీఈ పూర్తి చేసి అమెరికాలోని ఒక్లహోమా స్టేట్ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ చదివారు. 30 ఏళ్ల అక్కడి పీఅండ్ హెచ్ కంపెనీలో(హైడ్రాలిక్ క్రేన్స్)మెకానికల్ ఇంజినీరింగ్ విధులు నిర్వహించారు. 1969 నుంచి 2000 సంవత్సరం వరకు అక్కడి పనిచేసి ఉద్యోగ విరరణ పొందారు. అమెరికాలోని అయోవా స్టేట్ సీడర్ టౌన్‌లో కుటుంభ సభ్యులు ఉంటున్నారు. ఆరు నెలలు మంథనిలో ఉంటారు. ఉద్యోగులకు పనిష్మెంట్ అనేది అమెరికాలో తక్కువగా ఉంటుందన్నారు. అమెరికాలో స్వచ్ఛంద సేవ చేసేవారు ఎక్కువగా ఉంటారని తెలిపారు.



ఆదుకుంటున్నాం



యూఏఈలోని వివిధ ప్రాంతంలో ఉపాధి పొందుతున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన కార్మికులు పడుతున్న బాధలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నాం. ప్రభుత్వానికి వారధిగా ఉంటూ కార్మికులకు అండదండగా నిలుస్తున్నాం. ముఖ్యంగా ఏజెంట్ల చేతిలో మోసపోయిన కార్మికులను ఆదుకుంటున్నాం.

– కట్కం రవి, దుబాయ్

డెన్మార్క్‌లో మన సంప్రదాయాలు



డెన్మార్క్ దేశంలో వివిధ ప్రాంతాల్లో ఉపాధి పొందుతున్న తెలంగాణ వాళ్లందరం ఎన్ఆర్ఐ టీఆర్ఎస్ సహకారంతో ఒక సంఘంగా ఏర్పడ్డాం. సభ్యులంతా కలిసి ఎవరికి ఆపదొచ్చినా అండగా ఉంటున్నాం. తెలంగాణ పండుగలను అందరం కలిసి ఘనంగా జరుపుకుంటాం. సంప్రదాయాలను కాపాడుతున్నాం.

– ఆకుల శ్యాం, డెన్మార్క్

ప్రపంచ దేశాల్లో మంథని!

మంథని: ప్రపంచంలోని వివిధ దేశాల్లో మంథనికి చెందిన ఎంతోమంది పలురంగాల్లో సేవలందిస్తున్నారు. 50 ఏళ్ల క్రితమే మంథని వాసులు ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లి స్థిరపడ్డారు. అగ్రరాజ్యం అమెరికాతోపాటు ఆస్ట్రేలియా, స్విట్జర్‌రాండ్, న్యూజిలాండ్‌లో ఉన్నారు. ఇంటికో ఇంజినీర్... వీధికో డాక్టర్ అన్న చందంగా అనేక మంది వైద్యులు, ఇంజినీర్లతో పాటు ప్రొఫెసర్లు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు పలు కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తూ మంథని ఖ్యాతిని చాటుతున్నారు. కొందరు స్వదేశానికి వచ్చి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. మరికొందరు అక్కడే ఉండి మాతృభూమికి సేవ చేస్తున్నారు.



పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్..

మంథని: మంథనికి చెందిన డాక్టర్ అశోక్‌కాచే 44 ఏళ్లుగా అమెరికాలో ఫిజికల్ మెడికల్ రిహబిటేషన్‌లో ఖ్యాతిగాంచిన వైద్యుడిగా సేవలందిస్తున్నాడు. మాతృభూమిపై మమకారంతో కాచే స్కాలర్‌షిప్ పేరుతో 25 ఏళ్లుగా పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత నందిస్తున్నారు. కాకతీయ మెడికల్ కాలేజీలో వైద్య విద్యనందించిన అశోక్‌కాచే 1980లో అమెరికాకు వెళ్లాడు. ఒకల్‌హోమాలోని తుల్సా పట్టణంలో సొంతంగా అస్పత్రి నిర్వహిస్తున్నారు. అక్కడి అమ్మాయినే వివాహం చేసుకుని స్థిరపడ్డారు. మంథనిలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలకు 12 వేల డాలర్లు, తాను చదువుకున్న కాకతీయ మెడికల్ కళాశాలకు 40 వేల యూస్ డాలర్లను విరాళంగా ఇచ్చారు. అంతేగాకుండా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బాలల గ్రంథాలయాల ఏర్పాటుకు బ్రెడ్ సంస్థ ద్వారా తోడ్పాడునందిస్తున్నారు.



ప్రపంచస్థాయిలో విద్యనందిస్తున్న ప్రొఫెసర్

మంథనికి చెందిన ఎలిశెట్టి జయమ్మ–రాధాకృష్ణ కుమారుడు మోహన్ ఇంటర్ వరకు మంథనిలోనే చదివాడు. ఉస్మానియా యూనివర్సిటీలో మైనింగ్ ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. గోవా ప్రభుత్వ పాలిటెక్నిట్ కళాశాలలో ఉపన్యాసకుడిగా చేరి పరిశోధన కోసం ముంబై ఐఐటీలో చేరాడు. అక్కడే ఎంటెక్ పూర్తి చేసిన అనంతరం 2007లో ఆస్ట్రేలియా వెళ్లాడు. ఆ దేశంలోని మెల్‌బోర్న్ సిటీలో ఉన్న మోనాస్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ కోసం రీసెల్చ్ స్కాలర్‌గా చేరాడు. ప్రపంచంలోని టాప్ 50 యూనివర్సిటీల్లో మోనాస్ ఒకటి. ఈ యూనివర్సిటీలో మోహన్ పరిశోధన అనంతరం ఇక్కడే మైనింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా చేరి ప్రపంచస్థాయిలో విద్యాబోధన చేయడం విశేషం. యూనివర్సిటీకి హోస్టుగా పనిచేస్తుంటారు. అంతేకాకుండా ఇండియా, చైనా, ఆస్ట్రేలియాకు చెందిన ఏడుగురు పీహెచ్‌డీ విద్యార్థులకు భోదన చేస్తున్నారు. మోనాస్ యూనివర్సిటీతోపాటు క్రిస్, అమెరికాలోని ఏలే యూనివర్శిటిలో పరిశోధన చేశారు. మన దేశానికి వచ్చినపుడు పలు యూనివర్సిటీల్లో గెస్ట్ లెక్చర్ ఇస్తారు.

నిరుద్యోగులకు ఉపాధి



నేను ఉపాధి నిమిత్తం 2006లో ఖతార్ వెళ్లాను. నేను పడుతున్న బాధ మరొకరు పడొద్దనే ఉద్దేశంతో ఎలాంటి లాభాపేక్ష లేకుండా సుమారు వంద మంది నిరుద్యోగులకు ఖతార్‌లో ఉపాధి కల్పిస్తున్నా. నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తే నిజమైన సంతృప్తి కలుగుతుంది.

– పంచతి నరేశ్, ఖతార్

అమెరికాలో ఆధ్యాత్మికం ఎక్కువే

- అట్లాంట శివమందిర్ పండితుడు దుద్దిళ్ల సంతోష్‌శర్మ



మంథని: భారతీయ సంస్కృతీసంప్రదాయాలకు ఏమాత్రం తీసిపోకుండా అమెరికాలో ఆధ్యాత్మికం ఎక్కువని అంట్లాంట సిటీ నార్‌క్రాస్ శివమందిర్ పండితుడు దుద్దిళ్ల సంతోష్‌శర్మ తెలిపారు. అట్లాంట నుంచి శనివారం ఆయన 'సాక్షి'తో ఫోన్‌లో మాట్లాడారు. వారంలో ఐదు రోజులపాటు బిజీగా ఉండే ఇక్కడి ప్రజలు శని, ఆదివారాల్లో ఆలయాలకు ఎక్కువగా వస్తారని తెలిపారు. భారత దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు ఆలయాలకు వస్తారని.. అత్యంత భక్తిశ్రద్ధలతో ఉంటారని వివరించారు. అన్నదానాలు, మహారుద్రయాగం లాంటివి చేస్తారన్నారు. ప్రత్యేక పూజల సమయంలో సంప్రదాయ దుస్తులు ధరిస్తారన్నారు. ప్రధాన పండుగల సమయంలో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకొని అన్ని కాంట్రిబ్యూట్ చేసుకుంటారని తెలిపారు. షిర్డిసాయి దేవాలయం ఉదయం 5 గంటలకే తెరుస్తారని, మిగతా దేవాలయం మాత్రం 9 గంటలకు తెరిచి రాత్రి ఎనిమిది గంటలకు మూసివేస్తారన్నారు.

అమ్మ స్మారకార్థం...



సిరిసిల్లరూరల్: తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ ఆసాని సదర్శన్ రెడ్డి అమెరికాలో స్థిరపడ్డారు. తన తల్లి ఆసాని లక్ష్మి స్మారకార్థం పలు సేవా కార్యక్రమాలు స్వగ్రామంలో చేస్తున్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు ఆర్థికంగా అండగా ఉంటున్నారు. తంగళ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఆసాని సదర్శన్‌రెడ్డి ఇదే పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు తనకు చేతనైన ఆ ర్థికసాయం అందిస్తు వస్తున్నారు. టై,బెల్ట్‌లు వితరణతోపాటు స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇస్తున్నారు. ఏటా సుమారు రూ.లక్ష ఖర్చు చేస్తున్నారు.

లండన్‌లో సేవా కార్యక్రమాలు..



లండన్‌లో ఎన్ఆర్ఐ టీఆర్ఎస్‌సెల్‌ను స్థాపించి తెలంగాణఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాం. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న పథకాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ద్వారా నిరుద్యోగ యువతకు సమాచారం అందించి ఉద్యోగం కల్పిస్తున్నాం. లండన్‌లోని వివిధ ప్రాంతాల్లో ఉంటున్న తెలంగాణ వారికి ఆపద వచ్చినప్పుడు మా సంఘం సభ్యులు ముందుండి ఆదుకుంటున్నాం. సంఘ సభ్యులతో కరీంనగర్, వరంగల్, నల్గొండ జిల్లాల్లో పలు పాఠశాలలకు బెంచీలు అందించాం.

– కూర్మాచలం అనిల్,
ఎన్ఆర్ఐ టీఆర్ఎస్‌సెల్ అధ్యక్షుడు

నాన్నా చెప్పవా

రోబోకి ఆ పేరు ఎలా వచ్చింది?




రోబో పేరు దేశమంతా మారుమోగిపోతోంది. ఎందుకో మనందరికీ ఇప్పటికే తెలిసే ఉంటుంది. సినిమా సంగతి పక్కనబెడితే, రోబో అంటే ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్ ద్వారా పనిచేసే మర మనిషి. 1948లో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ రోబోట్‌ని ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో విలియం గ్రే వాల్టర్ రూపొందించారు. 1954లో జార్జి డెవోల్ మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబోని తయారు చేసి జనరల్ మోటార్స్ అనే కంపెనీకి 1960లో విక్రయించారు. ఆ కంపెనీ వారు వేడివేడి లోహాల ముక్కలను పైకి లేపటానికి వీటిని ఉపయోగించేవారు. ఆ తరవాత రోబోని అణు కార్యక్రమాల్లో శాస్త్రవిజ్ఞాన పరిశోధనల్లో ఉపయోగించేవారు.

రోబో అనే పేరు చెకొస్లవేకియా వారి భాషలోని రోబోటా అనే పదం నుంచి వచ్చింది. చెక్ భాషలో తప్పని సరి కార్మికుడు అని అర్థం. ఈ రోబోలను అణుధార్మిక సంబంధిత పనుల లోని సున్నితమైన దశల్లో ఉపయోగించేవారు. మనిషికి ప్రమాదం కలిగించే పదార్థాలతో పనిచేయటానికి ఈ రోబో ఉపయోగపడుతుందని భావించేవారు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ పనులకు కూడా రోబోలపై ఆధారపడుతున్నారు. జపాన్‌లో రోబోలతో ఇంటికి సంబంధించిన అనేక రకాల పనులు కూడా చేయిస్తున్నారు.

రంగులు వేయండి



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




కింద పజిల్ పక్కన ఇచ్చిన పదాలు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

Science Fiction/Fantasy

U	Y	G	O	L	O	N	H	C	E	T	H	S	H
Y	O	U	T	E	R	S	P	A	C	E	E	O	R
S	M	A	G	I	C	C	R	E	H	H	R	S	E
U	F	F	V	I	L	L	A	I	N	L	O	L	T
P	U	A	L	P	R	I	N	C	E	S	S	S	T
E	T	N	C	E	R	U	T	N	E	V	D	A	O
R	U	T	L	S	N	A	A	L	I	E	N	A	P
N	R	A	I	E	L	O	C	A	S	T	L	E	Y
A	I	S	F	O	R	E	S	T	H	A	N	T	R
T	S	Y	H	F	C	E	W	P	A	V	U	Y	R
U	T	I	V	I	P	T	I	I	T	R	U	C	A
R	I	W	F	O	A	T	A	E	S	D	A	O	H
A	C	V	A	E	L	Z	Z	I	R	F	S	M	O
L	F	V	R	A	R	O	A	L	D	D	A	H	L


MAGIC
C.S. LEWIS
PRINCESS
HARRY POTTER
ADVENTURE
FANTASY
SUPERNATURAL
FUTURISTIC
HERO
ROALD DAHL
FOREST
MS FRIZZLE
CASTLE
OUTER SPACE
ALIEN
VILLAIN
TECHNOLOGY


పూరించండి



పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున ఖాళీ గళ్లలో బొమ్మ గీయండి





సింహం గళ్లపై నుండి నడుచుకుంటూ పైకి వెళ్లి బాల్ తీసుకోవాలి. X మార్క్‌ను దాటుకుంటూ వెళ్లకూడదు.



వెండితెర



ఎంసీఏ
శ్రీనివాస్
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30

ఒక్క క్షణం
సంగీత
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30)

ఫిర్యాదులు వద్దు.. అభివృద్ధి కావాలి

• ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్

ధర్మారం: మండల కేంద్రంలో ఎక్కడ చూసిన చెత్తా చెదారంతో నిండి ఉంటుందని, రోడ్డుపై ఉన్న చెత్తను తీసేవారని, ఒకరిపై ఒకరు ఫిర్యాదు కాదు.. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపర్చాలని ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ టీఆర్‌ఎస్ నాయకులకు సూచించారు. శనివారం స్థానిక బస్టాండ్‌కు చేరుకుని పరిశీలించారు. శ్మశానవాటిక, డంపింగ్‌యార్డుకు నిధులు కేటాయించిన స్థలం చూపించడం లేదని, నిధులు కేటాయిస్తామన్నా పంచాయతీ సర్పంచ్ తీర్మానం ఇవ్వడం లేదనే సాకుతో ఎవరు ముందుకు రావడం లేదని, దీంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉందని అన్నారు. సర్పంచ్ తీర్మానం ఇవ్వకుంటే జిల్లా పంచాయతీ అధికారితో మాట్లాడి ఇప్పిస్తానని టీఆర్‌ఎస్ నాయకులకు క్లాస్ తీసుకున్నారు. గతంలో కేటాయించిన రూ.20లక్షలు పనులు ప్రగతిలో ఉన్నాయని, మరో రూ.20లక్షలు కేటాయించేందుకు తాను సిద్ధంగా ఉన్నా ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేలా ప్రశాంతవాతావరణం కలిగించేందుకు వెనుకాడేది లేదన్నారు. మండల రెవెన్యూ అధికారి సమ్మయ్యను పిలిపించి రెండు రోజుల్లో బస్టాండ్‌కు హద్దు నిర్ణయించాలని ఆదేశించారు. అనంతరం యార్డుకు చేరుకుని స్థానిక నాయకులతో ధర్మారం అభివృద్ధిపై చర్చించారు. శ్మశానవాటిక స్థలంతోపాటు నిర్మించే బాధ్యతను మాజీ సర్పంచ్ జితేందర్‌రావుకు అప్పగిస్తూ రెవెన్యూ అధికారులతో కలిసి స్థలాన్ని నిర్ణయించి నిర్మాణం పూర్తి చేయాలన్నారు. డంపింగ్ యార్డును వైస్ ఎంపీపీ నార ప్రభాకర్‌కు బాధ్యతలు అప్పగించారు. సులభ్‌కాంప్లెక్స్ నిర్మాణం పాక వెంకటేశంకు అప్పగిస్తూ పది రోజులలో స్థలంతోపాటు నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు.



ధర్మారం బస్టాండును సందర్శిస్తున్న కొప్పుల ఈశ్వర్

శ్రమదానంతో పారిశుధ్య పనులు చేపట్టాలి

ధర్మారంలో పేరుకపోయిన పారిశుధ్య పనులు శ్రమదానంతో పూర్తిచేయాలని చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ సూచించారు. ఈనెలలో ఒక్క రోజు పూర్తి సమయం ధర్మారంలో కేటాయించి పూర్తి శ్రమదానంలో పాల్గొంటానన్నారు. శ్రమదానంలో అందరు భాగస్వాములు కావాలని సూచించారు. మండల పార్టీ అధ్యక్షుడు గుర్రం మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నార ప్రభాకర్, మేడారం సింగిల్‌విండో చైర్మన్ పుస్కూరి నర్సింగరావు, నాయకులు పుస్కూరి జితేందర్ రావు, పాక వెంకటేశం, కాడె సూర్యనారాయణ, దేవి జనార్ధన్, రాజలింగయ్య, ఎండీ. హఫీజ్, లాలయ్య, చొప్పరి చంద్రయ్య, లింగయ్య, కొమురయ్య, గుండేటి రాజేశం పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఒకరి ఆత్మహత్య

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో ఒకరు ఆత్మహత్య చేసుసుకున్నారు. గ్రామానికి చెందిన శనిగరపు లక్ష్మీరాజం(50) వ్యవసాయ కూలీగా పని చేస్తాడు. తనకున్న 20 గుంటల్లో వ్యవసాయం చేస్తాడు. ఇతడికి భార్య లక్ష్మి, కూతురు శ్యామల, కొడుకు ఉన్నారు. వ్యవసాయానికి, కుటుంబం గడవడానికి ఇప్పటికే పలుమార్లు అప్పులు చేశాడు. కూతురు పెళ్లికి ఎదగడంతో వివాహం చేద్దామని నిర్ణయించుకున్నాడు. ఇందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో పలువురి దగ్గర అప్పు అడిగాడు. ఎక్కడా పుట్టకపోవడంతో మనస్తాపం చెందాడు. కూతురు వివాహం చేయలేనేమోననే ఆవేదనతో ఈ నెల5న ఇంటి వద్ద పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి సుల్తానాబాద్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం..

• గట్టెపల్లివాసి మృతి



శ్రీనివాస్ (ఫైల్)

సుల్తానాబాద్: మండలం లోని గట్టెపల్లి గ్రామానికి చెందిన మానుపాటి శ్రీనివాస్(32) హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో మరణించాడు. హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మాలాల బస్‌స్టాప్ వద్ద బస్సుకోసం వేచి చూస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. స్థానికులు ఆస్పత్రికి తరలించగా అక్కడ మృతి చెందాడు. శనివారం మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చి అంత్యక్రియలు పూర్తి చేశారు. మృతుడికి భార్య లలిత, ఇద్దరు కుమారులు ఉన్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి

కాల్వశ్రీరాంపూర్: సేంద్రియ ఎరువుల వినియోగంతో అధిక దిగుబడితోపాటు నాణ్యమైన ఉత్పత్తులు సాధించవచ్చని జమ్మికుంటకు చెందిన పీవీకేవై శాస్త్రవేత్త నరేశ్ అన్నారు. మండలంలోని పెగడపల్లిలో సేంద్రియ ఎరువుల తయారీ, వినియోగంపై రైతులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామంలో పీవీకేవై కార్యాలయాన్ని ఏడీఏ జాకీర్ అలీ, ఎంపీపీ సారయ్యగౌడ్, జెడ్పీటీసీ లంక సదయ్య ప్రారంభించారు. ఈ కార్యాలయంలో సుస్థిర వ్యవసాయం, సేంద్రియ సాగు విధానంపై ఏఈవో సూచనలు, సలహాలు అందిస్తారన్నారు. సర్పంచ్ గొడ్డు లక్ష్మి, రాజకొమురయ్య, ఎంపీటీసీ లలిత, ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి, ఏవో కమలాకర్, ఏఈవోలు సంధ్య, రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, పూర్ణచందర్, రైతులు రాజిరెడ్డి, కనకయ్య, మల్లేశం, రమేశ్, రైతులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త నరేశ్

అవార్డు గ్రహీతలకు ఎమ్మెల్యే సన్మానం



సన్మానిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి: సావిత్రీ పూలే జయంతి సందర్భంగా ఉత్తమ సేవకులుగా పురస్కారాలు అందుకున్న మహిళలను ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మహిళలకు అండదండగా ఉంటుందని ఇకముందు కూడా ఇలాగే కార్యక్రమాల్లో పాల్గొని సమాజసేవలో ముందుండాలని సూచించారు. ఉత్తములుగా అవార్డు పొందిన వారిలో రజిత, జ్యోతి, విజయలక్ష్మి, దుర్గమ్మ, స్రవంతిలున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ధర్మారం: మండలంలోని కటికెనపల్లికి చెందిన కూశనపల్లి రూపకు మంజూరైన రూ.25 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ శనివారం అందజేశారు. టీఆర్‌ఎస్ నాయకులు గుర్రం మోహన్‌రెడ్డి, సాయిలు, పాక వెంకటేశం, పుస్కూరి జితెందర్‌రావు, నర్సింగారావు, అమరెపెల్లి నారాయణ, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో ముందుండాలి

సుల్తానాబాద్: సామాజిక సేవలో విద్యార్థులు ముందుభాగంలో ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్పన అన్నారు. మండలంలోని కనుకుల గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని శనివారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సమస్యలు, వాటి పరిష్కారం, మౌలిక వసతులు, రోజువారి దినచర్యలపై అవగాహనతోపాటు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, అంటురోగాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులు గ్రామస్తులకు రోజు వారీగా క్యాంప్ ఏర్పాటు చేసి చైతన్యవంతం చేయాలని తెలిపారు. ఎంపీటీసీ మైలారం నారాయణ, ఉప సర్పంచ్ శమీమ్ బేగం, ఎస్‌ఎంసీ చైర్మన్ వనపర్తి సదయ్య, హైస్కూల్ హెచ్‌ఎం భాగ్య, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్లు కేదారీశ్వర్, ప్రభాకర్, సునీల్ పాల్గొన్నారు.

రంగంపల్లిలో ముగ్గుల పోటీలు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం రంగంపల్లి పంచాయతీ సహకారంతో సంతూర్, విప్రో ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పచ్చదనం –పరిశుభ్రత, మహిళాసాధికారిత లాంటి అంశాలు స్ఫురించేలా వివిధ ఆకృతులతో వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. విజేతలుగా ఎంపికైన వారందరికీ బహుమతులను ఎంపీపీ సందనవేన సునీత, సర్పంచ్ పూదరి మహేందర్, మాజీ సర్పంచ్ పూదరి మల్లమ్మ ప్రధానం చేశారు. ఉప సర్పంచ్ రాజు, కేశెట్టి వేణు, శ్రీకుమార్, సర్వర్, శ్రీనివాస్ వార్డుసభ్యులు అజ్మత్, బైరి శ్రీనివాస్, హెచ్‌ఎం నరేందర్, గాదె మాధవి, అరుణ పాల్గొన్నారు.

Zone Guide

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఈనెల 7వ తేదీన పెద్దపల్లి అమర్‌చంద్ కల్యాణమండపంలో చెక్కులు అందించనున్నట్లు తహసీల్దార్ రామ్మోమాన్ తెలిపారు. కాల్వశ్రీరాంపూర్, వెన్నంపల్లి, గంగారం గ్రామాలకు ఐదు, పెద్దంపేట, తారుపల్లి గ్రామాలకు ఒక్కొక్కటి, ఇదులాపూర్, రాతుపల్లి, మల్యాల గ్రామాలకు రెండు, పందిల్ల, మొట్లపల్లి, మడిపెల్లి గ్రామాలకు మూడు, పెగడపల్లికి నాలుగు చొప్పున కల్యాణలక్ష్మి యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు.

భగవత్ ఆరాధన

గర్రెపల్లి: సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ వేంకటేశ్వర ఆలయంలో ఆదివారం ఉదయం 10గంటలకు భగవత్ ఆరాధన, తిరుప్పావై ప్రవచనం, ధనుర్మాస విశిష్టత గురించి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి బండవరం శ్రీనివాస్ తెలిపారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీగోదారంగనాయక స్వామి కృపకు పాత్రులు కావాలన్నారు.

8న మండల సర్వసభ్య సమావేశం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 8న ఎంపీపీ సందనవేన సునిత అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సత్యనారాయణ తెలిపారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యే ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వశాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలన్నారు.

బీఏఎస్‌ఎస్ అధ్యక్షుడిగా రమేశ్

సుల్తానాబాద్: బుక్క అయ్యవార్ల సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడిగా వడాల రమేశ్‌ను ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నట్టు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడాల సత్యనారాయణ, జిల్లా కోకన్వీనర్ వైద్య లక్ష్మణ్ ప్రకటించారు. స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి కార్యవర్గాన్ని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా వడాల శేఖర్, అల్లాడి భగవాన్, కార్యదర్శిగా గోపాల్, సహాయకార్యదర్శిగా నంబులాద్రి, ప్రచార కార్యదర్శిగా లక్ష్మణ్, కోశాధికారిగా రవీందర్‌లను ఎన్నుకున్నారు.

'భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు..'



కె. శ్రీనివాస చారి
తెలుగు పండిట్,
సూర్యాపేట.

6. శతక మధురిమ

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. (మార్కులు 5)

1. **భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు, రెండవ పుష్పంబు దయాగుణం, బతి విశిష్టం బేకనిష్టా సమోత్సవ సంపత్తి తృతీయ పుష్పమది భాస్వద్భక్తి సంయుక్తి యోగవిధానం బవి లేని పూజల మదింగైకోవు సర్వేశ్వరా**

ప్రతిపదార్థం
సర్వేశ్వరా = ఓ సర్వేశ్వరా
భవయ + అర్చన = నీ పూజ
సేయుచో = చేసేటప్పుడు
సత్యంబు = సత్యం, ఎన్నన్ = పరిగణించగా
ప్రథమ పుష్పంబు = మొదటి పుష్పం
దయాగుణంబు = దయాగుణం
రెండవ పుష్పంబు = రెండో పుష్పం
అతి విశిష్టంబు = మిక్కిలి గొప్పదైన
ఏక నిష్టా = ఏకాగ్రతతో
సమ+ఉత్సవ సంపత్తి = నిండిన ఆనందం
తృతీయ పుష్పము = మూడో పుష్పం
అది = ఆ పూజ
భాస్వత్ = బాగా ప్రకాశించే
భక్తి సంయుక్తి = భక్తితో కూడిన
యోగ విధానంబు = యోగ విధానం
అవి = ఆ సత్యం, దయ, ఏకాగ్రత
లేని పూజలన్ = లేని పూజలను
మదిన్ = నీ మనసులోకి
కైకోవు= గ్రహించవు కదా

2. **సిరిలేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండౌదలన్ గురు పాదానతి కేలనీగి చెవులందున్విన్కి వక్త్రంబునన్ స్థిర సత్యోక్తి భుజంబులన్విజయమున్ చిత్తంబునన్ సన్మనోహర సౌజన్యము గల్గినన్ సురభిమల్లా! నీతి వాచస్పతి!**

ప్రతిపదార్థం
నీతి వాచస్పతి = నీతిలో బృహస్పతిలాంటి వాడవైనా
సురభిమల్లా = ఓ సురభిమల్లా!
ఔదలన్ = తలవంచి
గురుపాద = గురువు పాదాలకు
ఆనతి = మొక్కేవాడు, ఈగి = దాన గుణమునూ
చెవులందున్ = చెవులందు
విన్కి = శ్రద్ధగా వినేవాడు
వక్త్రంబునన్ = ముఖమునందు
స్థిర = స్థిరమైన, సత్య+ఉక్తి = సత్యమైన మాట
భుజంబులన్ = భుజములందు
విజయమున్ = విజయాన్ని
చిత్తంబునన్ = మనసులో
సత్ = చక్కనైన, మనోహర = ఇంపైనటువంటి
సౌజన్యం = మంచితనం
కల్గినన్ = కలిగి ఉన్న
బుధుండు = పండితుడు
సిరి = సంపద, లేక + ఐనన్ = లేకున్ననూ
విభూషితుండె = అలంకరించి
భాసిల్లున్ = ప్రకాశిస్తాడు

పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి.

1. పొత్తంబై కడునేర్పుతో.........శ్రీలొంక రామేశ్వరా!

పొత్తంబై కడునేర్పుతో హితము నుద్బోధించు మిత్రుండు సంవిత్తంబై యొక కార్యసాధనమునన్ వెల్గొందు మిత్రుండు, స్వాయత్తంబైన కృపాణమై యరుల నాహారించు మిత్రుండు, ప్రోచ్ఛిత్తంబై సుఖమిచ్చు మిత్రుడు దగన్ శ్రీలొంక రామేశ్వరా!

భావం: ఓ శ్రీలొంక రామేశ్వరా! మిత్రుడైనవాడు పుస్తకం మాదిరిగా మిక్కిలి నేర్పుతో మంచిని బోధిస్తాడు. కార్యసఫలతలో విలువైన ధనంలా ఉపకరిస్తాడు. శత్రునాశనంలో స్వాధీనమైన కత్తిలా సహాయపడతాడు. నిండు మనస్సై సుఖాన్ని ఇస్తాడు.

2. **ఊరూరం జనులెల్ల ..... రాజుల జనుల్ శ్రీ కాళహస్తీశ్వరా!**

ఊరూరం జనులెల్ల భిక్షమిడరో యుండం గుహల్గల్గవో చీరానీకము వీధులందొరకదో, శీతామృత స్వచ్ఛవాః పూరం బేరుల బారదో తపసులం బ్రోవంగ నీ వోపవో బేరం బోవుదురేల రాజుల జనుల్ శ్రీకాళహస్తీశ్వరా!

భావం: ఓ శ్రీకాళహస్తీశ్వరా! తినడానికి అడిగితే ఎవరైనా భిక్షం పెడతారు. నివసించడానికి గుహలున్నాయి. వస్త్రాలు వీధుల్లో దొరుకుతాయి. తాగడానికి అమృతం వంటి స్వచ్ఛమైన నీరు నదుల్లో దొరుకుతుంది. తాపసులను కాపాడటానికి నీవున్నావు. అయినా ఈ ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయిస్తారో తెలియదు.

3. **ఘనుడవ్వాడగు ..... విశ్వనాథేశ్వరా!**

ఘనుడవ్వాడగు, వేడు త్యాగమయ, క్షంబూని సర్వం సహాజన దైన్యస్థితి బోనడంచి సకలశాపేశలానంద జీవన సంరంభంబు పెంచి, దేశ జననీ ప్రాశస్త్యమున్ పంచునో అనిందపూర్వ యశస్వి యాతడగు నన్నా! విశ్వనాథేశ్వరా!

భావం: ఓ విశ్వనాథేశ్వరా! ఎవరైతే త్యాగంతో కూడిన క్షను చేసి, జనులందరి నస్థితిని రూపుమాపి, అందరికీ సుకుమారమైన, ఆనంద జీవిత సుఖాన్ని పంచి, మాతృదేశపు గొప్పదనాన్ని విశదపరుస్తారో వారే గొప్పవారవుతారు. అపూర్వమైన కీర్తిమంతులవుతారు.

సామర్థ్యం: వ్యక్తీకరణ - సృజనాత్మకత

కవి పరిచయాలు (మార్కులు 3)

1. ధూర్జటి
రాసిన శతకం పేరు: శ్రీకాళహస్తీశ్వర శతకం.
శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవుల్లో ధూర్జటి ఒకరు. ఈయన 16వ శతాబ్దానికి చెందినవారు. ధూర్జటి రాసిన ప్రబంధం పేరు 'శ్రీకాళహస్తి మహాత్మ్యం'. రాయల ఆస్థానంలో ఉండి కూడా 'రాజుల్ మత్తుల్ వారి సేవ నరకప్రాయం' అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన ధీశాలి.

2. **ఎలకూచి బాలసరస్వతి**
అనువాద శతకం పేరు: సుభాషిత త్రిశతి
జీవిత కాలం: 17వ శతాబ్దం
(మూలం: భర్తృహరి – సంస్కృతం)
ఎలకూచి బాలసరస్వతి జలప్రోలు సంస్థానానికి చెందిన సురభి మాధవరాయల ఆస్థాన కవి. ఈయన తెలుగులో తొలిసారిగా త్ర్యర్థి కావ్యమైన 'రాఘవ యాదవ పాండవీయం'ను రాశారు. భర్తృహరి సంస్కృతంలో రాసిన 'సుభాషిత త్రిశతి'ని తెలుగులోకి అనువదించారు.

3. **కంచర్ల గోపన్న:**
రాసిన శతకం: దాశరథి శతకం
జీవిత కాలం: 17వ శతాబ్దం
కంచర్ల గోపన్న ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందిన వారు. ఈయన 'భక్త రామదాసు'గా కీర్తిపొందారు. శ్రీరాముడి భక్తుడు. శ్రీరాముడిపై ఎన్నో కీర్తనలు రాశారు. దాశరథి శతకాన్ని రాశారు. భద్రాచలంలో శ్రీరామాలయాన్ని నిర్మించారు. తన కవిత్వంలో ఉపయోగించిన శబ్ద అలంకారాలు ఈయనకు ప్రత్యేక వన్నె తెచ్చాయి.

4. **కాకుత్థ్సం శేషప్ప కవి**
రాసిన శతకం: నరసింహ శతకం
జీవితకాలం: 18వ శతాబ్దం
కాకుత్థ్సం శేషప్ప కవి జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రాంతానికి చెందినవారు. ఈయన నరసింహ, నరహరి, నృకేసరి శతకాలను రాశారు. 'ధర్మపురి రామాయణం' అనే యక్షగానాన్ని రాశారు. ఈయన రచనల్లో భక్తి తత్పరత, తాత్త్విక చింతన, సామాజిక స్పృహ కనిపిస్తుంది. ఈయన రాసిన నరసింహ శతక పద్యాలు తెలంగాణ ప్రాంతపు జానపదులు అలవోకగా పాడుకుంటారు.



5. **గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ**
రాసిన శతకం: విశ్వేనాథేశ్వర శతకం
గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ మెదక్ జిల్లాకు చెందినవారు. ఈయన 'కవితా కళ్యాణి, అవధాన సరస్వతి, వాగీశ్వర స్తుతి, ఆద్యమాతృక, పద్యోధ్యానం' అనే గ్రంథాలు రాశాడు. దాదాపు మూడు వందలకు పైగా అష్టావధానాలు చేశారు. 'అవధాని శశాంక, ఆశుకవితా కేసరి' అనే బిరుదులను పొందారు. హిందోళ రాగంలో ఈయన పద్యపఠన విన్యాసం ప్రత్యేకమైంది.

6. **నంబి శ్రీధరరావు:**
రాసిన శతకం: శ్రీలొంక రామేశ్వర శతకం
నంబి శ్రీధర్‌రావు నిజామాబాద్ జిల్లాకు చెందినవారు. ఈయన 'శ్రీమన్నింబాచల మహాత్మ్యం, శ్రీమన్నింబగిరి నరసింహ శతకం' అనే గ్రంథాలు రాశారు. కవిరాజు ఈయన బిరుదు.

లఘు సమాధాన ప్రశ్నలు (మార్కులు 3)

1. శతక ప్రక్రియ గురించి వివరించండి?
2. భక్తియోగ విధానం ఎలా ఉంటే భగవంతుడు అంగీకరిస్తాడు?
3. ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయించకూడదు?
4. సంపదలు లేకున్నా ప్రకాశించాలంటే మనం ఏం చేయాలి?
5. కంచర్ల గోపన్న దృష్టిలో శ్రీరాముడి గొప్పతనాలు ఏమిటి?
6. అపూర్వ కీర్తిమంతుడిగా పేరు రావాలంటే ఏయే పనులు చేయాలి?
7. ఉత్తమ మిత్రుడి ధర్మాలు ఏవి?
8. ఎలాంటి ప్రవర్తన ఉన్న వారిని నరరూప రాక్షసులు అంటారు.

వ్యాసరూప ప్రశ్నలు (మార్కులు 6)

1. శతక పద్యాల్లోని నీతి మన నిత్య జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో విశ్లేషించి రాయండి?
2. 'శతక మధురిమ' పాఠం ద్వారా మనం అలవర్చుకోవాల్సిన, అలవర్చుకోకూడని మంచి గుణాలు ఏవి?

సృజనాత్మక ప్రశ్నలు
(మార్కులు 5)

1. శతక మధురిమ పాఠంలోని ఏదైనా పద్యం ద్వారా నీతికథ రాయండి?
2. నీ దృష్టిలో అపూర్వ కీర్తిమంతుడెవరో, అతడి గురించి అభినందన పత్రం రాయండి?
3. నీకు నచ్చిన మిత్రుడిని ప్రశంసిస్తూ కవిత/ పద్యం రాయండి.
4. నేడు సమాజంలో చాలా మంది నరరూప రాక్షసులు ఎందుకు అవుతున్నారో వివరిస్తూ ఒక వ్యాసం రాయండి.

సామర్థ్యం భాషాంశాలు (పదజాలం) (మార్కులు 10)

కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.

1. **భాసిల్లు:** ప్రపంచ తెలుగు మహాసభలతో తెలుగుభాష ఎంతగానో భాసిల్లింది.
2. **ఉద్బోధించు:** మా నాన్నగారు మాకు ఎల్లప్పుడూ మంచి మాటలు ఉద్బోధిస్తారు.
3. **దైన్యస్థితి:** బ్రిటిష్ పాలనతో భారతీయులు ఎంతో దైన్యస్థితిని అనుభవించారు.
4. **నరరూప రాక్షసుడు:** ప్రజల కష్టాలను పట్టించుకోని పాలకుడు ఒక నరరూప రాక్షసుడు.

పర్యాయ పదాలు

1. **ఏనుగు:** గజము, కరి, వాగము
2. **స్నేహితులు:** మిత్రులు, నిచ్చెలులు, సఖులు
3. **కత్తి:** కృపాణం, అసి
4. **బంగారం:** కనకం, స్వర్ణం, పసిడి

ప్రకృతి- వికృతి

1. దిశ – దెస
2. సముద్రం– సంద్రం
3. రాజు – రాయడు
4. పుస్తకం – పొత్తము
5. పృథివి – పుడమి
6. భిక్షము – బిచ్చం
7. ఆకాశం – ఆకసం
8. కార్యము –కర్జము
9. శ్రీ – సిరి

భాషాంశాలు (వ్యాకరణాంశాలు) (మార్కులు 10)

కింది వాక్యాలు చదివి, విడదీసి సంధుల పేర్లు రాయండి.

1. బుద్ధిమంతురాలు = బుద్ధిమంత + ఆలు (రుగాగమ సంధి)
2. అచ్చోట = ఆ + చోట (త్రికసంధి)
3. దివ్యౌషధం = దివ్య + ఔషధం (వృద్ధి సంధి)
4. సాహసవంతురాలు = సాహసవంత+ ఆలు (రుగాగమ సంధి)
5. సమైక్యత = సమ + ఐక్యత (వృద్ధి సంధి)
6. ఎక్కాలం = ఏ + కాలం (త్రిక సంధి)
7. సర్వేశ్వర = సర్వ+ ఈశ్వర (గుణ సంధి)
8. కాళహస్తీశ్వరా = కాళహస్తి+ ఈశ్వర (సవర్ణదీర్ఘ సంధి)

కింది పద్యపాదానికి గణ విభజన చేసి, గురు లఘువులు గుర్తించి, ఏ పద్యపాదమో తెల్పండి.

1. భండన | భీముఁడా | ర్తాజన | బాంధవుఁ
U I I | U I U | I I I | U I I
డుజ్వల | బాణతూ | ణకో
U I I | U I U | I U
పై పద్యంలో భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలున్నాయి. కాబట్టి ఉత్పలమాల పద్యం.

2. ఊరూరం | జనులె | ల్ల భిక్ష | మిడరో
U U U | I I U | I U I | I I U
యుండంగ | హల్గల్గ | వో
U U I | U U I | U
పై పద్యంలో మ, స, జ, స, త, త, గ అనే గణాలున్నాయి. కాబట్టి శార్దూల పద్యం.

The headquarters of ADB is located in..



K.V. Gnana Kumar
Director,
DBS, Hyderabad

Model Questions

BANK
POs, Clerks
Banking Awareness Special

1. The Board of Industrial and Financial Reconstruction (BIFR) came into existence in the year:
a) 1999 b) 1995
c) 1991 d) 1987
e) 1982
2. The headquarters of Asian Development Bank (ADB) is located in:
a) New Delhi, India
b) Beijing, China
c) Manila, Philippines
d) Tokyo, Japan
e) None of the above
3. National Securities Depository Limited is an Indian central securities depository based in:
a) New Delhi
b) Chennai c) Hyderabad
d) Mumbai
e) Bengaluru
4. The Managing Director (MD) of HDFC Bank is:
a) Rajnish Kumar
b) Uday Kotak
c) Shikha Sharma
d) Chanda Kochha
e) Aditya Puri
5. Where RBI cancels the banking license of a banking company, the appeal can be made to:
a) Central Govt.
b) Company law Board
c) High Court
d) Supreme Court
e) No appeal can be made
6. India Infrastructure Finance Company Ltd (IIFCL) is wholly-owned by _____ was set up in the year 2006.
a) NABARD
b) SEBI c) RBI
d) Finance Ministry
e) Government of India
7. The service which is concerned with the financing and collection of account receivables in domestic trade is called:
a) Securitization
b) Factoring c) Forfaiting
d) Bancassurance
e) None of the above
8. A JHF carrying on an ancestral business is included in a Partnership Firm as a partner. In this case the JHF becomes:
a) Limited Liability Partnership
b) Private Ltd Co.
c) Proprietorship firm
d) JHF cannot join as a partner in a firm
e) Public Limited Company
9. National savings certificate matures at the end of:
a) 3 years b) 4 years
c) 5 years d) 6 years
e) 7 years
10. What is the expanded form of the term ALM used in banking sector?
a) Asset Liability Maintenance
b) Asset Liability Management
c) Asset Liability Manipulation
d) Asset Liability Maximization
e) Asset Liability Matching
11. Father of a Minor is sentenced to jail for a criminal offence. Who will be his guardian?
a) Mother b) Legal guardian
c) Father d) Eldest brother
e) None of the above
12. Which of the following is the India's first Credit Rating Agency promoted by the erstwhile ICICI Ltd, along with UTI and other financial institutions?
a) CIBIL b) CRISIL
c) ICRA d) ONICRA
e) None of the above
13. Bank's Lien is:
a) General lien b) Particular lien
c) Contingent lien
d) Special lien e) c & d
14. In pursuance of which one of the following was the General Insurance Corporation of India was formed?
a) General Insurance Business (Nationalizations) Act, 1972
b) Insurance Act, 1938
c) Insurance Amendment Act, 2002
d) IRDA Act, 1999
e) None of the above
15. I 'wish' is a type of flexible Recurring Deposit Scheme that helps you to get benefits viz., same interest rates as of Fixed Deposit and no penalty for not depositing in any month, multiple deposit in every month, etc. Which bank has launched this deposit?
a) ICICI Bank
b) Vijaya bank
c) Central bank
d) Canara bank
e) Dena Bank
16. What does the letter 'S' denotes in the term IFSC?
a) Subscriber b) State
c) System d) Source
e) Systematic
17. Within how many days the CPIO has to provide information under RTI Act?
a) 15 days b) 20 days
c) 30 days d) 45 days
e) 60 days
18. Security Paper Mill (SPM) was formally inaugurated and dedicated to the nation on the 9th March, ____ by the then Deputy Prime Minister, Morarji Desai.
a) 1956 b) 1968
c) 1949 d) 1962
e) 1971
19. What is the full form of 'MAT'?
a) Maximum Alternate Tax
b) Minimum Alternate Tax
c) Maximum Alternate Time
d) Minimum Alternate Time
e) Minimum Applicable Tax
20. Which of the following is not a Negotiable instrument as per N.I. Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above
21. Who among the following regulates the Indian Corporate Debt Market?
a) RBI b) NABARD
c) SIDBI d) SEBI
e) PFRDA
22. "Basel Committee on Banking Supervision"s is also known as:
a) Bank for International Settlements Committee
b) Banking Regulation Committee
c) Financial Stability Board
d) Global Financial System
e) None of the above
23. Which of the following is not a negotiable instrument as per N.I.Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above
24. Which one of the following set up core banking infrastructure for rural banks?
a) IBA b) NABARD
c) RBI d) SIDBI
e) RIDF
25. What is 'fiat money'?
a) The currency backed by Government Guarantee
b) The currency backed by tangible assets
c) The currency backed by gold reserves
d) The currency backed by budgetary support
e) None of the above
26. Where is the head office of SMERA?
a) Chennai b) Gurugram
c) New Delhi d) Mumbai
e) Bengaluru
27. The Frequent changes made by Banks to their product profile is called?
a) Product Control
b) Product Enhancement
c) Product Enrichment
d) Product Marketing
e) None of the above
28. Which of the following is not correct in respect of issue of Commercial Paper?
a) It can be issued as a standalone facility
b) It can be issued for Rs. 5 lakhs and multiples of Rs. 5 lakhs
c) CPs can be underwritten by a bank
d) It can be issued for a minimum period of 7 days
e) Loan can be sanctioned against Commercial Paper
29. _____ account is opened by the investor while registering with an investment broker.
a) Fixed Deposit Account
b) Savings Bank Account
c) Recurring Account
d) Demat Account
e) None of the given options is true
30. ____ is a financial market in which share prices are rising or expected to rise.
a) Bear Market
b) Bull Market c) Pig Market
d) High Market
e) None of the above
31. Currency swap is an instrument to manage:
a) Interest Rate Risk
b) Currency Risk
c) Cash flows in different currencies
d) All of the Above
e) None of the given options is true
32. MMID (Mobile Money Identifier) consists of how many digits?
a) 5 digits b) 10 digits
c) 11 digits d) 7 digits
e) 9 digits
33. Reporting of dubious transactions has to be made to which agency?
a) FIU b) DRI c) SEBI
d) NIA e) RBI
34. Sukanya Samriddhi Account can be opened up to age of _______ years only from the date of birth.
a) 5 years b) 10 years
c) 15 years d) 20 years
e) 25 years
35. The 'Smart Vault' is an example of 'Make In India' programme as it has been designed and manufactured by Indians. In this connection a scheme in the name of Smart vault is launched by which Bank?
a) Canara bank
b) Punjab National Bank
c) ICICI Bank-Robotic locker facility
d) Dena Bank e) HSBC
36. The maximum period for which a CD(Certificate of Deposit) can be issued is:
a) 1 month b) 3 months
c) 6 months d) 9 months
e) 1 year
37. ______ Portal is a first of its kind website providing single window for students to access information and also makes application for Educational Loans provided by Banks. It also provides a link to National Scholarship Portal where in students can apply for various Government Scholarships.
a) Vidya Lakshmi
b) Vidya Saraswathi
c) Graduate Loan
d) Trun Vidya e) Prouda Vidya
38. NSDL is the first and largest depository in India, established in:
a) August 2003 b) August 1991
c) August 1989 d) August 1999
e) August 1996
39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
a) Bind the financer to obey the guidelines of the regulator
b) Keep the financer with adequate capital
c) Make necessary provisions as applicable
d) Only a & b
e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	

ఎస్‌టీపీపీని అగ్రభాగాన నిలపాలి

సీఎండీ ఎన్‌. శ్రీధర్‌ పిలుపు

గోదావరిఖని(పెద్దపల్లి):

మంచిర్యాల జిల్లా జైపూర్‌ వద్ద గల సింగరేణి థర్మల్‌ విద్యుత్‌ కేంద్రం డిసెంబర్‌ నెలలో జాతీయ స్థాయిలో నాలుగో స్థానాన్ని సాధించడంపై అభినందనలు తెలుపుతూ ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశంలోనే అగ్రభాగాన నిలపడానికి అధికారులు, ఉద్యోగులు కృషి చేయాలని సింగరేణి సీఎండీ ఎన్‌.శ్రీధర్‌ పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి థర్మల్‌ విద్యుత్‌ కేంద్రం అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిసెంబర్‌ నెలలో ఎస్‌టీపీపీలోని యూనిట్‌–1 ప్లాంటు 100 శాతం పీఎల్‌ఎఫ్‌, యూనిట్‌–2 ప్లాంటు 99 శాతం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. డిసెంబర్‌లో స్టేషన్‌ సాధించిన 99.5 శాతం పీఎల్‌ఎఫ్‌తో ఈ ఆర్థిక సంవత్సరంలో గడిచిన తొమ్మిది నెలల కాలానికి 90 శాతం సగటు పీఎల్‌ఎఫ్‌కు ఎస్‌టీపీపీ ఎదిగిందన్నారు. తద్వారా దేశంలోని అత్యుత్తమ 25ప్లాంట్ల జాబితాలోనాలుగో స్థానం సాధించగలిగిందని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన మూడు నెలల్లో కూడా మంచిగా పనిచేసి అత్యుత్తమ పీఎల్‌ఎఫ్‌తో దేశంలోనే నంబర్‌ 1 స్థానానికి ఎదగాలన్నారు. అలా అయితే అటు సింగరేణికి, ఇటు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమవుతుందన్నారు. ప్లాంటు ప్రారంభం నుంచి ఇప్పటివరకు 10,658 మిలియన్‌ యూనిట్ల విద్యుత్‌ సరఫరా చేశామన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను అందిస్తున్న నేపథ్యంలో పూర్తి సామర్థ్యంతో ప్లాంటు నుంచి విద్యుత్‌ ఉత్పత్తి జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న సీఎండీ ఎన్‌.శ్రీధర్‌

సోలార్‌ ప్లాంటు ఏర్పాటుకు ఆదేశం...

సింగరేణి వ్యాప్తంగా నెలకొల్పనున్న సోలార్‌ విద్యుత్‌ కేంద్రాల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలను కూడా సమీక్షించిన సీఎండీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే సింగరేణి థర్మల్‌ పవర్‌ ప్రాజెక్టులో 10 మెగావాట్ల సోలార్‌ ప్లాంట్‌ ఏర్పాటు చేయాలన్నారు. దీనికి సంబంధించిన పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఈఅండ్‌ఎం డైరెక్టర్‌ ఎస్‌.శంకర్‌, చీఫ్‌ కో–ఆర్డినేటర్‌ ఎల్‌.లక్ష్మీనారాయణ, ఈడీ సంజయ్‌కుమార్‌ సూర్‌, చీఫ్‌ ఓఅండ్‌ఎం జేఎన్‌ సింగ్‌, ఎస్‌టీపీపీ జీఎం బి.రాజేష్‌, ఎఫ్‌ అండ్‌ జీఎం నర్సింహామూర్తి, సివిల్‌ జీఎం వసంత్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

కేటీసీలో రోజుకు 14వేల టన్నుల బొగ్గు

టేకులపల్లి(కొత్తగూడెం): కోయగూడెం ఓపెన్‌కాస్టు పిట్‌1లో రోజుకు 14వేల టన్నుల బొగ్గు అందుబాటులో ఉంటుందని ప్రాజెక్టు ఆఫీసర్‌ కాకురు వేణుగోపాల్‌ పేర్కొన్నారు. శనివారం కేటీసీలోని సమావేశ మందిరంలో కోల్‌ ట్రాన్స్‌పోర్టు గుమస్తాలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కావాల్సినంత బొగ్గు అందుబాటులో ఉంటున్నందు వల్ల లారీలు, టిప్పర్లను సకాలంలో సిద్ధంగా ఉంచాలని కోరారు. వాహనాలు ఆలస్యం కావడం వల్ల రవాణాలో ఇబ్బంది అవుతుందని అన్నారు. ప్రస్తుతం కేటీసీలో జీ13, జీ17 బొగ్గు అందుబాటులో ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్‌ వీసం కృష్ణయ్య, అధికారులు మధుసూదన్‌, రత్నం, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పీఓ వేణుగోపాల్‌

జీడీకే –1 మంటలు

- గనిలోకి గాలి సరఫరా నిలిపివేత
- ముందు జాగ్రత్తగా కార్మికులను పైకి తీసుకొచ్చిన అధికారులు

గోదావరిఖని(పెద్దపల్లి): సింగరేణి రామగుండం రీజియన్‌లోని తొలి గని జీడీకే–1 గనిలో శనివారం సాయంత్రం మంటలు చెలరేగాయి. 4 గంటల సమయంలో గనిలోపలి నుంచి చెడుగాలి బయటకు పంపించే 3 లక్షల హెచ్‌పీ సామర్థ్యం గల మెయిన్‌ మెకానికల్‌ వెంటిలేటర్‌ నుంచి ఒక్కసారిగా దట్టంగా పొగ వచ్చింది. దీంతో అధికారులు అప్రమత్తమై ఫ్యాన్‌ను నిలిపివేసి గనిలో రెండో షిఫ్టు విధులు నిర్వహించేందుకు వెళ్లిన 180 మంది కార్మికులను ముందస్తుగా పైకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఆర్జీ–1 జీఎం విజయ్‌పాల్‌రెడ్డి పర్యవేక్షణలో యైటింక్లయిన్‌కాలనీ, మందమర్రి నుంచి వచ్చిన రెస్క్యూ బృందాలు అవసరమైన రక్షణ చర్యలు చేపడుతున్నాయి.

కార్బన్‌ మోనాక్సైడ్‌ విడుదల..

జనగామ గ్రామ శివారులో 1961లో ప్రారంభమైన జీడీకే– 1 గనిలో వివిధ ఏరియాల్లో బొగ్గును వెలికితీస్తూ వస్తున్నారు. పూర్వపు రోజుల్లో కేవింగ్‌ పద్ధతిలో బొగ్గును వెలికితీసిన అనంతరం ఏర్పడిన ఖాళీ స్థలాలను సిమెంట్‌ బిల్లల తో గోడలు నిర్మించి వదిలిపెట్టేవారు. (ప్రస్తుతం స్టోవింగ్‌ పద్ధతిలో బొగ్గు తీస్తూ ఖాళీ ప్రదేశంలో ఇసుకను నింపుతున్నారు.) ఇలా గనిలోని నాలుగో పొరలో 8వ, 10వ లెవల్‌లో కేవింగ్‌ పద్ధతిలో గోడలు నిర్మించారు. అయితే అప్పుడప్పుడు ఆ గోడలకు లీకేజ్‌ ఏర్పడి బయట ఉన్న ఆక్సిజన్‌తో చర్య జరిగి గోడలోపల ఉన్న బొగ్గు, కేబుల్‌ మండి కార్బన్‌ మోనాక్సైడ్‌ను విడుదల చేస్తాయి. ఈ క్రమంలో కొద్దికొద్దిగా వచ్చిన మంటలు ఒక్కసారిగా పెద్దవిగా మారిపోయి పొగచూరుతాయి. గని నుంచి చెడుగాలిని బయటకు పంపించే ఫ్యాన్‌ ద్వారా ఈ పొగతో కూడిన సీఓ–3 కూడా బయటకు వస్తుంది. శనివారం సాయంత్రం కూడా జీడీకే–1గనిలో కూడా అదే జరిగింది. ఈ విషయాన్ని గమనించిన ఫ్యాన్‌ ఆపరేటర్‌ సమాచారాన్ని గని అధికారులకు చేరవేశారు. ఆర్జీ–1 జీఎం విజయపాల్‌రెడ్డి, ఎస్‌ఓటు జీఎం ఎం.త్యాగరాజు, ఏజంట్లు సాంబయ్య, మనోహర్‌, అన్ని గనుల మేనేజర్లు, సంక్షేమాధికారులు, రక్షణాధికారులు, ఏరియా ఆస్పత్రి వైద్యులు, రెస్క్యూ సిబ్బంది, యూనియన్‌ నాయకులు ఫ్యాన్‌హౌస్‌ వద్దకు చేరుకుని తగు చర్యలు చేపట్టారు. 2002లో కూడా ఇదే గనిలోని ఓ ప్రాంతంలో మంటలు వ్యాపించాయి. అయితే ఈ ఘటన అధికారుల నిర్లక్ష్యంగా వల్లనే జరిగిందని హెచ్‌ఎంఎస్‌ ప్రధాన కార్యదర్శి రియాజ్‌ అహ్మద్‌ ఆరోపించారు. అధికారులెవరు గనిలోకి సరిగ్గా దిగకపోవడం, తనిఖీలు చేయకపోవడం, రక్షణ సమావేశాలు ఏర్పాటు చేయకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని మండిపడ్డారు.



గనిలోపలి నుంచి బయటకు వచ్చి అవుట్‌ మస్టర్‌ వేయించుకుంటున్న కార్మికులు

‘వయో’ బెంగ

నోటిఫికేషన్‌లో వయోపరిమితి పెంచాలని నిరుద్యోగుల వేడుకోలు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి యాజమాన్యం గతేడాది వివిధ ట్రేడులకు సంబంధించి ఇచ్చిన నోటిఫికేషన్‌లో పొందుపర్చిన వయోపరిమితిపై అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. 515 పోస్టుల భర్తీకోసం యాజమాన్యం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అందులో వయోపరిమితి 30+5గా ఇవ్వడంతో తెలంగాణ ప్రాంత నిరుద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వాస్తవానికి ప్రభుత్వ రంగ సంస్థలైన టీఎస్‌పీఎస్‌సీ, డీఎస్సీ, టీజెన్కో, ఫారెస్ట్‌, టీఎస్‌ ఎంపీడీసీఎల్‌ నోటిఫికేషన్‌లో జనరల్‌ వారికి 35+5 వయోపరిమితిగా నిర్ణయిస్తున్నారు. దీనికి ప్రకారమే ఖాళీల భర్తీలను కూడా చేస్తున్నారు. అయితే ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో కూడా అదే వయోపరిమితిని నిర్ణయించాలని అభ్యర్థులు కోరుతున్నారు. అంతేకాకుండా 190 జీఓ ప్రకారంగా ప్రభుత్వరంగ పరిశ్రమల్లో 35+5 వయోపరిమితి ప్రకారంగా ఉద్యోగ అవకాశం కల్పించాలనే నిబంధన ఉంది. యాజమాన్యం కూడా ఆ జీఓను అమలు చేయాలనేది వారి వాదన. వయోపరిమితిని పెంచి తెలంగాణ ప్రాంత నిరుద్యోగులకు ఒక అవకాశం కల్పించాలని టీబీజీకేఎస్‌ గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు రుద్రంపూర్‌కు చెందిన నిరుద్యోగులు ఇప్పటికే వినతిపత్రం కూడా అందజేశారు. సుమారు 16 సంవత్సరాల తరువాత ఇంత ఎక్కువ మొత్తంలో ఉద్యోగాలను ఇచ్చిన ఘనత టీఆర్‌ఎస్‌ ప్రభుత్వానికే దక్కుతుంది కానీ ఈ వయసు నిబంధనల వల్ల కార్మికుల పిల్లలమైన తమకు నష్టం వాటిల్లుతోందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాము కోర్టును కూడా ఆశ్రయించామని, తమ విన్నపాన్ని ఆలకించి వయోపరిమితిని పెంచే విధంగా చర్యలు చేపట్టాలని కార్మికుల పిల్లలు ఎంపీ కవితను వేడుకున్నారు.


కల్వకుంట్ల కవితకు వినతిపత్రం అందజేస్తున్న నిరుద్యోగులు (ఫైల్‌)

అమలుకు నోచుకోని హామీలు

ఏఐటీయూసీ అధ్యక్షుడు వై.గట్టయ్య

గోదావరిఖని(పెద్దపల్లి): ముఖ్యమంత్రి కేసీఆర్‌ అక్టోబర్‌ 8వ తేదీన హైదరాబాద్‌ ప్రగతిభవన్‌లో సింగరేణి కార్మికులకిచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై.గట్టయ్య అన్నారు. హామీల అమలు జాప్యాన్ని నిరసిస్తూ ఈ నెల 11న గనులు, డిపార్ట్‌మెంట్ల వద్ద, 17వ తేదీన జీఎం కార్యాలయాల వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వై.గట్టయ్య తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కారుణ్య నియామకాలు, రూ.10 లక్షల వడ్డీలేని ఇంటి రుణం, మారు పేర్ల క్రమబద్ధీకరణ, ఏసీల బిగింపునకు ఉచిత విద్యుత్‌, ఉద్యోగవిరమణ పొందిన కార్మికులకు బకాయిల చెల్లింపు, సీఎంపీఎఫ్‌ రికవరీ, సీఎంపీఎఫ్‌ పాసు పుస్తకాలు, ఉద్యోగ విరమణ పొందిన రోజే గ్రాట్యూటీ, పెన్షన్‌ పత్రాల అందజేత, గనుల వారిగా ఉన్న ఖాళీల భర్తీ, లీవు ఎన్‌క్యాష్‌మెంట్‌, మెడికల్‌ బోర్డు సమావేశం ఏర్పాటు, తదితర హామీలను పరిష్కరించాలని ఈ ధర్నా చేపట్టనున్నట్లు వివరించారు. కాగా సింగరేణిలో గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్‌ గెలిచి మూడు నెలలు పూర్తయినా గనులపైకి నాయకులు రావడంలేదన్నారు. కార్మిక సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. డిప్యూటీ సీఎల్‌సీ నుంచి లేఖ రాలేదనే కారణం చూపుతున్నారని, ఇది సరైంది కాదన్నారు. కార్మిక సమస్యలను ప్రభుత్వం, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లేందుకే ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లయ్య, రాజరత్నం, జాకబ్‌, రంగు శ్రీను, గండి ప్రసాద్‌, తాళ్లపెల్లి మల్లయ్య, ప్రభుదాస్‌, బి.కనకయ్య, పరమాత్మ, బండి మల్లేష్‌, రవీందర్‌, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వై.గట్టయ్య



ఆర్జీ-3లో ఆకట్టుకున్న బొమ్మల కొలువు

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆర్జీ–3 ఏరియా సెంటినరీకాలనీ సీఎస్‌సీవోఏ క్లబ్‌లో నిర్వహించిన బొమ్మల కొలువు విశేషంగా ఆకట్టుకుంది. ప్రత్యేక వేదికపై బొమ్మలు ఉంచి ఆడిపాడి ఆనందంగా గడిపారు. లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు వసుధరాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో డైరెక్టర్ల సతీమణులు పద్మజశంకర్, ఉమభాస్కర్‌రావు, జీఎం సతీమణులు శోభావీరారెడ్డి, శకుంతలవిజయపాల్‌రెడ్డి, క్లబ్‌సెక్రటరీ సుధారాణినాగేశ్వర్‌రావు, క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బండి నడపాలని..

సైకిల్ వదిలి బండి నడపాలని ఆ చిన్నారులకు ఆశగా ఉంది కాబోలు.. ఇంట్లో నాన్న లేని సమయంలో ఆ చిన్నపాటి బండిని స్టార్ట్ చేయకుండానే వెనుక నుంచి తోస్తూ బండి నడుపుతున్నారు. పెద్దపల్లిలోని శాంతినగర్‌లో బడిపిల్లలు ఇలా సాయంత్రం బండి నడిపేందుకు పడరాని పాట్లు పడ్డారు.

– ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి

ఐదు లక్షల ఎకరాల భూశుద్ధీకరణ

• గడువులోగా ఆన్‌లైన్ • ఇన్‌చార్జి డీఆర్వో పద్మయ్య

సాక్షి, పెద్దపల్లి:

జిల్లాలో ఐదు లక్షల ఎకరాల భూమిని భూశుద్ధీకరణలో భాగంగా సర్వే చేశామని ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి బి.పద్మయ్య తెలిపారు. భూ శుద్ధీకరణ కార్యక్రమంపై శనివారం భూ పరిపాలనా సంచాలకులు వాకాటి కరుణ హైదరాబాద్ నుంచి 31 జిల్లాల జేసీ, డీఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన వివరాలు పద్మయ్య వివరించారు. ఎన్టీపీసీ స్వాధీనం చేసుకున్న గ్రామాలు మినహాయించి, అన్ని గ్రామాల్లో భూ శుద్ధీకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేశామని తెలిపారు. 4,99,533.08 ఎకరాల భూమిని శుద్ధీకరణ కార్యక్రమంలో సర్వేచేశామన్నారు. అందులో 4,71,776.27 ఎకరాల భూమి వివరాలు సవరించి, యాజమాన్య హక్కు కల్పించామన్నారు. 27,756.21 ఎకరాల భూమి కోర్టు కేసులు, కుటుంబ వివాదాలు తదితర సమస్యలున్నట్లు వివరించారు. గడువులోగా ఆన్‌లైన్ భూరికార్డులను సవరిస్తామని చెప్పారు.

26 నుంచి కొత్త పాస్‌పుస్తకాలు: ఈ నెల 26 నుంచి రైతులకు నూతన పాస్ పుస్తకాలు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని భూపరిపాలన సంచాలకులు వాకాటి కరుణ తెలిపారు. అధికారులు 25వ తేదీ నాటికి రికార్డులు సవరించాలన్నారు. భూ శుద్ధీకరణలో భాగంగా గుర్తించిన ప్రభుత్వ, వక్ఫ్, అసైన్డ్, అటవీ భూముల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. పెట్టుబడి పథకం అమలు చేస్తున్నందున లెక్కలు పక్కాగా ఉండాలన్నారు. కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో అశోక్ కుమార్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

డయల్ '100'కు విశేష స్పందన

పోలీస్ కమిషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్



గోదావరిఖని(రామగుండం): రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల శాంతిభద్రతల సమస్యలపై సత్వర స్పందన, పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన డయల్ 100 సేవలకు మంచి స్పందన వస్తుందని రామగుండం పోలీస్ కమిషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్ తెలిపారు. తగాదాలు, రహదారి ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలు, ఆపద సందర్భాలలో డయల్ 100 ఉపయోగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డిసెంబర్ నెలలో 1862 అత్యవసర ఫిర్యాదులు అందాయని, వాటిపై సంబంధిత పోలీస్‌స్టేషన్లకు సమాచారం అందించి పరిష్కరించడం జరిగిందని, వీటిలో 78 ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. శారీరకమైన నేరాలకు సంబంధించి 182 కాల్స్ రాగా, 13 కేసులు నమోదు చేశామని, మహిళలపై జరిగే నేరాలకు సంబంధించి 151 కాల్స్ రాగా రెండు ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలకు సంబంధించి 571 కాల్స్ రాగా 52 కేసులు నమోదు చేసినట్లు వివరించారు. ఆస్తి నేరాలకు సంబంధించి 25 కాల్స్‌రాగా ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, ఆత్మహత్య, ఆత్మహత్యాయత్నంకు సంబంధించి 159 కాల్స్ రాగా 10 ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, ఇతర నేరాలకు సంబంధించి 768 కాల్స్ వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందుకు కృషి చేసిన కంట్రోల్ రూం ఇన్‌చార్జి జి.శ్రీనివాస్, ఎస్సై శ్యాంసుందర్, హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, భాస్కర్, ఐటీకోర్ ఇన్‌చార్జి రాము, పీసీలు సత్యనారాయణ, సుమన్, సంపత్, అనిల్, సతీష్, సత్తయ్య, బాలకృష్ణను సీపీ దుగ్గల్ అభినందించారు.

సంస్కృతీసంప్రదాయాలు పరిరక్షించాలి

సివిల్ జడ్జి అరుణ



బహుమతులు అందజేస్తున్న జడ్జి అరుణ, ఏసీపీ వెంకటరమణ

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): సంస్కృతీసంప్రదాయాలతో ముడిపడి ఉన్న సంక్రాంతి పండుగకు ప్రత్యేక స్థానం ఉందని గోదావరిఖని ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ అరుణ అన్నారు. ముగ్గుల పోటీల విజేతలకు మహాకవి పోతన కాలనీలో శనివారం ఆమె బహుమతులు అందజేశారు. చిన్నప్పటి నుంచే సంస్కృతీసంప్రదాయాలు ఒంటబట్టించుకోవాలన్నారు. ఎంతో విశిష్టంగా భావించే సంక్రాంతి పండుగ ముగ్గులు వేయడానికి మహిళలు ప్రాధాన్యమిస్తారన్నారు. రంగవల్లుల్లో మహిళలు అద్భుత కళారూపాలు ప్రదర్శించారని కొనియాడారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ వెంకటరమణ, పెద్దపల్లి డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడు పెద్దంపేట్ శంకర్, ప్రధాన కార్యదర్శి మేకల మల్లేష్, గొడుగు రమేష్‌యాదవ్, గంటా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

వైకేఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక షాపింగ్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు శనివారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గోదావరిఖని టూటౌన్ సీఐ వెంకటేశ్వర్లు, ఆర్జీ–2 జీఎం విజయబాబు, ఫౌండేషన్ అధ్యక్షుడు కండెం సురేష్, ఎస్‌వోటూ జీఎం రవీందర్, ఫౌండేషన్ సభ్యులు విజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెనూకు సరిపడా బిల్లులు చెల్లించండి

పెద్దపల్లిఅర్బన్: పదిహేనేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వర్కర్లుగా కొనసాగుతున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాల ని డిమాండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ధర్నా చే పట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్ మాట్లాడుతూ మెనూ ప్రకారం సరిపడ బిల్లులు పెంచకపోవటంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగినప్పటికీ పాత ధరలే ప్రభుత్వం కొనసాగిస్తుండటం దారుణమన్నారు. అదేవిధంగా పనికి తగ్గ వేతనాన్ని చెల్లించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కొలిపాక స్వప్న, తీగల తిరుపతి, కట్కూరి స్వరూప, లంక విజయ, అంగడాల వెంకటేష్, గూట్ల మల్లేశ్వరి, రాజయ్య పాల్గొన్నారు.

అమ్మాయి చదువు ఇంటికి వెలుగు

దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు దీపాదూబే



సైకిళ్లు అందిస్తున్న దీపాదూబే

జ్యోతినగర్(రామగుండం): అమ్మాయిల చదువు ఇంటికి వెలుగునిస్తుందని ఎన్టీపీసీ దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు దీపాదూబే అన్నారు. టెంపరరీ టౌన్‌షిప్ ఉద్యోగ వికాస కేంద్రం ఆడిటోరియంలో శనివారం సామాజిక సేవా బాధ్యత పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఆడపిల్లలు చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఎన్టీపీసీ సంస్థ ప్రభావిత, పునరావాస గ్రామాల అభివృద్ధికి తమవంతుగా సేవలు అందిస్తుందన్నారు. ప్రతిఒక్కరూ చదువుకు దూరం కాకుండ ఉన్నత చదువులు చదవాలని.. తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. గోదావరిఖనిలోని ఉర్దూమీడియం పాఠశాలల్లోని 26 మందికి, బాలికల జెడ్పీహెచ్ఎస్‌లో 30 మందికి, రామగుండం జెడ్పీహెచ్ఎస్‌లో 30 మందికి, ఎన్టీపీసీ జెడ్పీహెచ్ఎస్‌లో 30 మందికి, దుర్గయ్యపల్లె యూపీఎస్‌లో 6 గురికి, మల్యాలపల్లె పాఠశాలలో 7గురికి మొత్తం 129 మంది బాలికలకు సైకిళ్లు అందజేశారు. కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షురాలు గీతాప్రసాద్, కార్యదర్శి పద్మశ్రీ, సమితి సభ్యులు, సీఎస్సార్ ఏజీఎం రఫిక్‌ఉల్‌ఇస్లాం, డెప్యూటీ మేనేజర్ జీవన్‌రాజు, రామగుండం ఎంఈవో భవాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆర్జీ–3 ఏరియా అత్యధిక బొగ్గు ఉత్పత్తి సాధించి రికార్డు నెలకొల్పింది. ఈ ఆర్థిక సంవత్సరం ఇప్పటి వరకు 4.57 లక్షల టన్నుల లక్ష్యానికి 54.91 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి లక్ష్యాన్ని మించి 120 శాతం చేరి ఆర్జీ–3 డివిజన్ నెంబర్‌వన్‌గా నిలిచింది.

గోదావరిఖని : 97053 48008, గోదావరిఖనిటౌన్ : 97053 46610, కోల్‌సిటీ : 90102 01669, యైటింక్లయిన్‌కాలనీ : 97053 46608, జ్యోతినగర్ : 94949 85525, రామగుండం : 90102 01670 బసంత్‌నగర్ : 97053 46654

మినీ కార్పొరేషన్ కార్యాలయం ప్రారంభమెప్పుడో?



మినీకార్యాలయానికి ప్రతిపాదించిన భవనం

యైటింక్లయిన్‌కాలనీ: ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో యైటింక్లయిన్ కాలనీలో మినీ కార్పొరేషన్ కార్యాలయం ఏర్పాటులో జాప్యం జరుగుతోంది. దీంతో కాలనీ వాసులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందే కాలనీలో మినీ కార్పొరేషన్ కార్యాలయం ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థులు హామీ ఇచ్చారు. ఈసారి ఎన్నికల్లో అభ్యర్థి గెలుపులో కీలకంగా మారిన ఈ ప్రాంతాన్ని ప్రజాప్రతినిధులు పూర్తిగా మర్చిపోయారని ఈప్రాంత వాసులు విమర్శిస్తున్నారు. గోదావరిఖని తర్వాత అత్యధిక జనాభా ఉండడంతో పాటు ఐదు డివిజన్‌లు ఒకే ప్రాంతంగా చేర్చడంతో ఈ ప్రాంతంలో మినీ కార్పొరేషన్ కార్యాలయం ఏర్పాటు తప్పనిసరైంది. మొదట కార్పొరేషన్ కార్యాలయం సైటాఫీస్ ఏర్పాటుకు అందరూ సుముఖంగా ఉండి ఆర్జీ–2 జీఎంకు వినతిపత్రం సమర్పించగా, ఖాళీగా ఉన్న సేవాభవనాన్ని మినీ కార్యాలయానికి ఇచ్చేందుకు అంగీకరించారు. కానీ ప్రజాప్రతినిదులు దాన్ని నెరవేర్చడంలో మాత్రం ఇప్పటి వరకు ముందడుగు వేయలేదు.

మినీ కార్యాలయం ఏర్పాటుతో ఉపయోగాలు

- కాలనీలోనే ఐదు డివిజన్లకు సంబంధించిన సానిటేషన్ సిబ్బంది పనులు పురమాయించవచ్చు
- స్టోర్ రూం ఏర్పాటుచేసి ఏదైనా విద్యుత్‌దీపాలు, బోర్‌వెల్ పంపులు మరమ్మతులు చేయాల్సి వచ్చినా ఇక్కడే స్పేర్‌పార్ట్స్ తీసుకోవచ్చు
- ఏమైనా ఫిర్యాదుల స్వీకరించి వెంటనే అధికారులు స్పందించే వీలుంటుంది.
- సానిటేషన్ సమస్య ఏర్పడకుండా ఉంటుంది.
- మేయర్, నలుగురు కార్పొరేటర్లు ఉన్న ఈప్రాంతంలో సమస్యల పరిష్కారం సులువవుతుంది.

వెంటనే ఏర్పాటుకు చొరవ తీసుకోవాలి



ప్రజలకు అందుబాటులో ఉండేలా మినీ కార్పొరేషన్ కార్యాలయం వెంటనే ఏర్పాటు చేయాలి. ఇక్కడ చిన్న బోర్‌వెల్ రిపేర్ చేయాలన్నా పైపులు, దానికి సంబంధించిన సామగ్రి 15 కిలోమీటర్ల దూరంలోని కార్పొరేషన్ కార్యాలయం నుంచి తెప్పించాల్సి వస్తోంది. – **కొంద్ర స్టాలిన్‌గౌడ్, కార్పొరేటర్**

పబ్లిక్ డిమాండ్

రోజువారీ సంత ఏర్పాటు చేయాలి



యైటింక్లయిన్‌కాలనీ: కార్మిక కుటుంబాలకు తాజా కూరగాయలు అందించేందుకు తొందరగా రోజువారీ సంతను ఏర్పాటు చేయాలి. వారంలో రెండు రోజులు మాత్రమే వారసంత ఉండడంతో కూరగాయలు కొనుగోలుచేసి ఫ్రిజ్‌లో భద్రపర్చాల్సి వస్తోంది. వారసంతలో అధిక రేట్లకు కూరగాయలు అమ్ముతున్నారు. – **మూల రమాదేవి, గృహిణి**

పోతనకాలనీ రోడ్డు వెడల్పు చేయాలి



కాలనీ నుంచి పోతనకాలనీకి వెళ్లే రోడ్డు వెంటనే వెడల్పు చేయాలి. ఇరుకైన రోడు ఉండడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. భూమిని సేకరించిన అధికారులు రోడ్డు వెడల్పు కోసం జాప్యం చేస్తున్నారు. – **బండ రమేశ్‌రెడ్డి, పోతనకాలనీ**



జ్యోతినగర్: పదిమందిలో ప్రత్యేకంగా కన్పించేందుకు యువతులు ఆసక్తి చూపుతుంటారు. పండుగలు, ప్రత్యేక రోజుల్లో సరికొత్తగా కనిపించేందుకు అనేక జాగ్రత్తలు తీసుకుంటుంటారు. అలంకరణలో మొదట వస్త్రధారణకే ప్రాధాన్యమిస్తుంటారు. యువతులగు, మహిళలను ప్రత్యేకంగా ఆకర్షించేందుకు, ఆకట్టుకునేందుకు మార్కెట్లోకి రకరకాల వెరైటీ డిజైన్లతో పంజాబీ డ్రెస్‌లు, చుడీదార్లు ఆకర్షిస్తున్నాయి. వీటిపై ఈవారం ప్రత్యేక కథనం...

మనసుదోచే.. చుడీదార్లు

- మార్కెట్లో హల్‌చల్ చేస్తున్న లేటెస్ట్ మోడళ్లు
- క్లాత్ డిజైన్‌వెర్షన్‌లో స్లీవ్‌లెస్ మెటీరియల్స్
- పండగ సీజన్లో ఆదరణ ఉందంటున్న వ్యాపారులు



కొత్త మోడల్స్..



మార్కెట్‌లోకి వచ్చే కొత్త కొత్త రకాల మోడల్స్ చుడీదార్లు అమ్మాయిలు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. ప్రస్తుతం లెహంగా చుడీదార్లను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ రకం డ్రెస్‌లు లేవు. డిజైనర్ల నుంచి యువతులు అభిరుచికి తగ్గట్టు కొత్త చుడీదార్లను తీసుకొచ్చాము. సరసమైన ధరలకు విక్రయిస్తున్నాము. ఆదరణ బాగుంది. – **దాసరి రవికుమార్, డ్రెస్సెస్ నిర్వాహకుడు**



లేటెస్ట్ డిజైన్లతో చుడీదార్లను మార్కెట్లోకి విడుదల చేశారు. పండగ సీజ న్ కావడంతో వీటికి మంచి డిమాం డ్ ఉందని వ్యాపారులు చెబుతున్నా రు. ప్రస్తుతం మార్కెట్లోకి వచ్చే కొత్తకొత్త రకాల చుడీదార్లకు అమ్మాయిలు ప్రాధాన్యమిస్తున్నారు. మరి కొందరు తమ వయస్సును తగ్గిం చుకునేలా కన్పించేందుకు చుడీదార్ల ను ఎంచుకుంటున్నారు. ప్రస్తుతం 15ఏళ్ల నుంచి 50 ఏళ్ల వయస్సు వా రు ఇష్టపడుతున్నారు. నయా మోడల్స్‌పై ఆసక్తి చూపుతున్నారు.

ఆకట్టుకుంటున్న లెహంగా చుడీదార్లు

యువతుల ఆసక్తిని గుర్తిస్తూ ట్రెండ్‌కు అనుగుణంగా పలువురు డిజైనర్లు ఎప్పటికప్పుడు కొత్త చుడీదార్లను మార్కెట్‌లోకి తీసుకువస్తున్నారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి పండగల సందర్భంగా వచ్చే డిజైన్లను చూసి యువతులు సొంతం చేసుకునేందుకు పోటీపడుతున్నారు. లేటెస్ట్‌గా వచ్చిన ఈ చుడీదార్లు, స్లీవ్, స్లీవ్‌లెస్‌లో క్లాత్ డిజైన్, ఫ్యాన్సీ మోడల్స్‌లో లభిస్తున్నాయి.

డిజైన్ వెర్షన్‌కు డిమాండ్..

లెహంగా చుడీదార్లలో డిజైన్ వెర్షన్‌లో ఉన్నవాటికి డిమాండ్ ఎక్కువగా ఉంది. యువతులు, కాలేజీ అమ్మాయిలు ఎక్కువగా వీటిని కొనుగోలు చేస్తున్నారు. వీటిలో బోట్‌నెక్ మెగా స్లీవ్స్, హ్యాండ్స్‌మోడల్, కోల్డ్ సోల్డర్, లెహంగా, లాంగ్ ప్యాక్ మోడల్స్ మార్కెట్‌లోకి వచ్చాయి. డిజైన్ ఫీస్‌లు కావడంతో ఆకర్షణీయమైన రంగుల్లో వీటిని రూపొందించారు. హ్యాండ్‌వర్క్‌తో ప్రత్యేక ఆకర్షణీయమైన రంగుల్లో వీటిని రూపొందించారు. పీస్ వర్క్‌తో మరింత అందంగా డిజైన్‌చేశారు. ఈ చుడీదార్లలో నెక్‌స్లీవ్‌లెస్‌తో కూడిన ఆర్యవర్క్ డ్రెస్‌లను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. కోల్డ్‌సోల్డర్ లెహంగా చుడిదార్‌లో చున్నీకి డిజైన్ చేశారు. పుల్‌లెన్త్‌లో స్లిమ్ ఫిట్ కలిగి ఉండడంతో యువతుల అందాన్ని రెట్టింపు చేస్తున్నాయి. బోట్‌నెక్, కోల్డ్ సోల్డర్ లెహంగా చుడీదార్ ధరలు మోడల్‌కు తగ్గట్లు అందుబాటులో ఉన్నాయి. దీంతో వీటికి మార్కెట్‌లో ఎక్కువ డిమాండ్ ఉంది.

12

మన రామగుండం

సాక్షి పెద్దపల్లి

ఆదివారం | జనవరి | 7 | 2018

వెండితెర



2 కంట్రీస్
శ్రీనివాస(ఫోన్–241688)
11:30, 2:30, 6:30, 9:30.

ఎంసీఏ
న్యూఅశోక(ఫోన్–244885)
11:30, 2:30, 6:00, 9:00.

హలో
ఊర్వశి(ఫోన్–244885)
11:30, 2:30, 6:00, 9:00.

ట్యాబ్‌లలో వివరాలు నమోదు

జ్యోతినగర్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రజల ఆరోగ్య వివరాలు ఏఎన్‌ఎంలు ప్రభుత్వం అందజేస్తున్న ట్యా బ్‌లలో నమోదు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కే.ప్రమోద్‌కుమార్ సూచించారు. శనివారం ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్ సాయి సామాజిక భవనంలో బసంత్‌నగర్, పుట్నూర్, రామగుండం పీహెచ్‌సీల ఏఎన్‌ఎంలకు నమోదు అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడా రు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భిణీల వివరాలు, వారికి కలిగే పిల్లలకు సంబం ధించిన ఇమ్యూనైజేషన్ అంశాలను నమోదు చేయాలన్నా రు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ కృపాబాయి, హెల్త్ ఎడ్యూకేటర్ మధుసూధన్, మహేందర్, హెల్త్ సూపర్‌వైజర్ జగన్నా ధం, రవీందర్, సీసీ నర్సయ్య, బసంత్‌నగర్, పుట్నూరు, రామగుండం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.



నమోదు అంశాలను తెలుపుతున్న ప్రమోద్‌కుమార్

మంద కృష్ణను విడుదల చేయాలి


మాట్లాడుతున్న కాసిపేట లింగయ్య

గోదావరిఖని: ఎస్సీల వర్గీకరణ కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగను అరెస్ట్ చేయడం సరైంది కాదని, వెంటనే విడుదల చేయాలని వివిధ పార్టీలకు చెందిన దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మంథని శ్యాంసన్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసిపేట లింగయ్య, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి, టీడీపీ నాయకులు ఇరికిల్ల కనకయ్య, సీపీఐ నాయకులు రాజరత్నం మాట్లాడారు. ఎమ్మార్పీఎస్‌కు వ్యతిరేకంగా చేస్తున్న చర్యలను అన్నివర్గాలు ఖండించాలన్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్పొరేటర్లు పెద్దెల్లి ప్రకాశ్, తిప్పారపు శ్రీనివాస్, చంద్రశేఖర్, ఇంజం సాంబశివరావు పాల్గొన్నారు.

పాడిచెత్తను సద్వినియోగించుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ: పొడిచెత్త సేకరించి కార్పొరేషన్‌కు అప్పగిస్తే కిలోకు రూ. రెండు సిబ్బంది చెల్లించేలా నిర్ణయించినట్లు కార్పొరేషన్ 40వ డివిజన్ కార్పొరేటర్ కొండ్ర స్టాలిన్‌గౌడ్ తెలిపారు. శనివారం డివిజన్‌లోని ఇందిరానగర్ ఈ విషయాన్ని ప్రజలకు తెలిపారు. చెత్తను సేకరించి తీసుకెళ్లే సిబ్బందికి పొడిచెత్త అందిస్తే వెంటనే డబ్బులు చెల్లిస్తారన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకుని కార్పొరేషన్‌కు సహకరించాలని కోరారు. దీంతో కార్పొరేషన్‌కు ఆదాయంతో పాటు డివిజన్‌లోని కాలనీలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. కార్యకమంలో ఏఈ జమీల్, సానిటరీ సూపర్‌వైజర్ ఆడెపు శ్రీనివాస్, ఆర్పీ మీనా, బిల్ కలెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక


క్రీడాకారులను సన్మానిస్తున్న అధికారులు

గోదావరిఖని: బెల్లంపల్లిలో డిసెంబర్ 29, 30 తేదీలలో తెలం గాణ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన పోటీల్లో ఆర్జీ–1 మేడిపల్లి ఓసీపీకి చెందిన కటకం రఘు, పైడాకుల సంపత్ పాల్గొని బంగారు పతకాలు సాధించారు. ఫిబ్రవరి 21 నుంచి 25వరకు కర్ణాటకలోని బెంగుళూరులో ని ర్వహించే జాతీయస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. శనివారం క్రీడాకారులను ప్రాజెక్టు ఆఫీసర్ ఎం.నరేందర్ పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. గని మేనేజర్ ఎం.గోవిందరావు, సేఫ్టీ ఆఫీసర్ ఇ.తిరుపతి, ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.శ్రీనివాస్, సర్వేఆఫీసర్ ఎన్.రాఘవేందర్‌రావు, డెప్యూటీ మే నేజర్ సుజిత్, పెద్దంపేట శంకర్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్‌కు ఎంపిక


పతకంతో శాంత

జ్యోతినగర్: నాలుగో తెలంగాణ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్–2018 పోటీలు ఇటీవల మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ ఠాకూర్ స్టేడియంలో నిర్వహించారు. ఎన్టీపీసీ రామగుండం పర్మనెంట్ టౌన్‌షిప్‌లోని ధన్వంతరి ఆస్పత్రిలో కాంట్రాక్టు కార్మికురాలుగా విధులు నిర్వహిస్తున్న జాగటి శాంత 5 కిలోమీటర్ల నడక పోటీలో పాల్గొని రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచిం ది. రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి సాధించడంతో పాటు ఫిబ్రవరి10న న్యూఢిల్లీలో జరుగనున్న జాతీయస్థాయి మాస్ట ర్స్ అథ్లెటిక్స్‌లో పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించింది. ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, కోరుకంటి చందర్‌తో పాటు పలువురు అభినందించారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి


సమావేశమైన అడిషనల్ డీసీపీ

గోదావరిఖని: రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంచి ర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో ఆపరేషన్ స్మైల్ ఫేస్–4 (జనవరి 6 నుంచి 31 వరకు) ఐదు సబ్ డివిజన్స్ నుంచి ఐదు టీమ్స్ ఏ ర్పాటుచేసి ఎస్సై స్థాయి అధికారులను నియమించారు. రామగుండం లాఅండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ రవికుమార్ శనివారం తన కార్యాలయంలో కో–ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ డబ్ల్యూఓ రాహుల్‌ఖాన్, డీసీపీఓ ఆనం ద్, శాంత, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్, గంగరాజుగౌడ్, దేవేందర్ హాజరయ్యారు. డీసీపీ రవికుమార్ మాట్లాడుతూ.. బాలబాలికలు వివిధ రకాల పనులతో మగ్గిపోతున్నారన్నారు. పిల్లల సమాచారం తెలుపడానికి డబ్ల్యూవో రాహుల్‌ఖాన్ 9618404384లో సంప్రదించాలని ఆయన సూచించారు.

ఎన్టీపీసీ సీఎస్‌ఆర్ చేయూత


వస్తువులను అందిస్తున్న ఎన్టీపీసీ ప్రతినిధులు

కోల్‌సిటీ: అనాథ పిల్లలకు ఎన్టీపీసీ సంస్థ చేయూతను అందించింది. గోదావరిఖని ఆర్‌సీఓఏ క్లబ్ సమీపంలోని ఆదరణ నిస్సహాయ పిల్లల ఆశ్రమాన్ని, శనివారం ఎన్టీపీసీ సంస్థ అధికారులు, దీప్తి మహిళా సమితి మహిళా ప్రతినిధురాళ్లు, ఎన్టీపీసీ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు సందర్శించారు. పిల్లలతో కాసేపు సరదాగా మాటాడారు. ఆశ్రమంలో పిల్లల సౌకర్యార్థం కోసం ఎన్టీపీసీ సంస్థ సీఎస్‌ఆర్ సీడీ ఆధ్వర్యంలో దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు దీపాదూబే చేతుల మీదుగా రూ.లక్ష విలువైన ఫ్రిజ్, బెడ్స్, ఐరన్ కోట్స్ తదితర వస్తువులను అందజేశారు. సమితి సెక్రటరీ పద్మశ్రీ, ప్రతినిధురాళ్లు గీతా, వాణి, ఏజీఎం ఇస్లాం, జీవన్‌రాజు, ముక్క సుదర్శన్, ఆరెపల్లి లక్ష్మీనారాయణ, సుదర్శన్‌బాబు, సీహెచ్ కృష్ణ పాల్గొన్నారు.

జెన్‌కో గ్రౌండ్‌లో ముగ్గుల పోటీలు


ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

రామగుండం: పట్టణంలోని జెన్‌కో క్రీడా మైదానంలో శనివారం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులకు టీఆర్‌ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ మద్ది అన్వేష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో 150మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఇందులో చందన అండ్ గ్రూపు (ప్రథమ), సరళ అండ్ గ్రూపు (ద్వితీయ), శ్వేత అండ్ గ్రూపు (తృతీయ) బహుమతులు గెలుపొందారు. వీరికి రామగుండం జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి, కార్పొరేటర్లు బద్రి రజిత, నస్రీన్‌బేగం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకుడు దీటి బాలరాజు, మహ్మద్ ఉస్మాన్‌షరీఫ్, నోయల్ జోసెఫ్, తాటిపెల్లి కృష్ణమూర్తి, జహంగీర్‌అహ్మద్, ఎండీ.సలీం తదితరులున్నారు.

ఘనంగా సంకష్ట చతుర్థి పూజలు

యైటింక్లయిన్‌కాలనీ: సంకష్ట చతుర్థి ప్రత్యేక పూజలు శుక్రవారం రాత్రి యైటింక్లయిన్‌కాలనీ శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. గణపతి మూలవిరాట్‌కు ఫల పంచామృతాభిషేకాలు జరిపారు. అనంతరం భక్తులకు పెద్దఎత్తున అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వానమాములై వెంకటాచార్యులు, ఆలయకమిటీ ప్రధానకార్యదర్శి శంకర్‌నాయక్ భక్తులు పాల్గొన్నారు.

మక్కాన్‌సింగ్ పరామర్శ

రామగుండం: అంతర్గాం మండలంలోని కుందనపల్లికి చెందిన ట్రాన్స్‌కో ఉద్యోగి జక్కుల సత్యం గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం కాంగ్రెస్ నాయకుడు మక్కాన్‌సింగ్‌ఠాకూర్ ఆయన అనుచర వర్గంతో మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ.వాజీద్‌ఖాన్, సీనియర్ నాయకుడు అయోధ్యసింగ్‌ఠాకూర్, ఇఫ్తాకార్ అహ్మద్, చింతల శంకర్ తదితరులున్నారు.

ఈసాలతక్కళ్లపల్లిలో ఏసీపీ పరిశీలన

పాలకుర్తి: పాలకుర్తి మండలం ఈసాలతక్కళ్లపల్లిలో ఇటీవల చోరీయత్నం జరిగిన పూసాల లక్ష్మయ్య ఇంటిని శనివారం పెద్దపల్లి ఏసీపీ హబీబ్‌ఖాన్ పరిశీలించారు. గతనెల 31న రాత్రి కొంతమంది దుండగులు లక్ష్మయ్య ఇంటి తలుపులు పగులగొట్టి చోరీయత్నం చేశారు. ఈవిషయమై లక్ష్మయ్య కుమారుడు మోహన్‌చారి ఈనెల 1న బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విచారణలో ఏసీపీ హబీబ్‌ఖాన్ లక్ష్మయ్య ఇంటికి వచ్చి విరిగిన తలుపులను పరిశీలించారు. దొంగతనానికి యత్నించిన తీరును పరిశీలించి కుటుంబసభ్యులు, స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

ఆయుత ధర్మదీక్ష పోస్టర్ ఆవిష్కరణ

కోల్‌సిటీ: సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఆదివారం నిర్వహించే 'ఆయుత ధర్మదీక్ష'కు అధిక సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలిరావాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ నాయకులు కోరారు. రామగుండం నరగపాలక సంస్థ కార్యాలయంలో శనివారం ధర్మదీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2014 సెప్టెంబర్ 1 నుంచి ప్రవేశపెట్టిన కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఓ.శంకరయ్య కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

వారసంతలో దుకాణదారుల ఆందోళన

పాలకుర్తి: బసంత్‌నగర్‌లోని కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ వర్కర్స్ క్లబ్ ప్రధాన గేటుకు శనివారం కంపెనీ అధికారులు తాళం వేయడంతో సంతలో దుకాణాలు నిర్వహించే వ్యాపారులు ఆందోళన చేశారు. బసంత్‌నగర్‌లో ప్రతి సోమవారం సంత నిర్వహిస్తుండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయనే కారణంతో కంపెనీ అధికారులు క్లబ్ గేటుకు తాళం వేశారు. దీంతో వ్యాపారులు గేటు ఎదుట నిలబడి ఆందోళన నిర్వహించారు. అనంతరం పంచాయతీ పాలకవర్గం, అధికారులతో చర్చించి సమస్య పరిష్కారంపై చర్చించారు. దీంతో అధికారులు గేట్‌కు తాళం తీయండంతో వ్యాపారస్తులు గతంలో మాదిరిగానే దుకాణాలు ఏర్పాటు చేసుకుని వ్యాపారం నిర్వహించుకున్నారు.

సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలి

యైటింక్లయిన్‌కాలనీ: సంస్కృతి సాంప్రదాయాలతో ముడిపడిన సంక్రాంతి పండుగ ముగ్గులకు ప్రత్యేక స్థానం ఉందని గోదావరిఖని టూటౌన్ సీఐ వెంకటేశ్వర్లు, ఆర్జీ–2 జీఎం విజయబాబు అన్నారు. శనివారం షాపింగ్ కాంప్లెక్స్‌లో వైకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు కండెం సురేష్, ఎస్‌ఓటూ జీఎం రవీందర్, ఫౌండేషన్ సభ్యులు విజేందర్‌రెడ్డి, వెంకటేష్, నాగార్జున పాల్గొన్నారు.



రామగిరి మండలం కల్వచర్ల పంచాయతీ లొంకకేసారం నుంచి చెరువుకు వెళ్లే ప్రధాన రహదారి వెంట తుమ్మపొదలు పెరగడంతోపాటు గుంతలమయమై నడవడం కష్టతరంగా మారింది. వెంటనే రోడ్డుకు మరమ్మతు చేపట్టాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440381258

న్యూస్ బాక్స్

ఉపాధి హామీ సిబ్బందికి కొత్త మొబైల్ నంబర్లు

ముత్తారం: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బంది మొబైల్ నంబర్లను మార్చారు. ఇప్పటివరకు ఉపయోగిస్తున్న ఐడియా నంబర్లను తీసివేసి కొత్తగా ఎయిర్‌టెల్ నంబర్లను పంపిణీ చేశారు. ఉపాధిహామీ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఏరోజుకారోజు పనిస్థలం నుంచే కూలీల హాజరు, పనుల వివరాలను మొబైల్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అయితే ఇప్పటి వరకు కొన్నికొన్ని గ్రామాల్లో ఐడియా సిగ్నల్స్ సరిగా లేకపోవడంతో నెట్ సేవలు అందుబాటులో ఉండక ఇబ్బందులు ఏర్పడేవి. దీనిని దృష్టిలో పెట్టుకున్న ఉన్నతాధికారులు గ్రామీణ ప్రాంతాల్లో ఐడియా నెట్ వర్క్ సరిగా పనిచేయడం లేదనే ఫిర్యాదు మేరకు జిల్లా వ్యాప్తంగా ఉపాధిహామీ సిబ్బంది మోబైల్ నంబర్లను మార్చి నూతన నంబర్లను పంపిణీ చేశారు.

అయిత ధర్మ దీక్షను విజయవంతం చేయాలి

ముత్తారం: నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్‌తో గజ్వేల్‌లో ఆదివారం నిర్వహించనున్న అయిత ధర్మదీక్షను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు లింగం శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానంతో రాష్ట్రంలోని అనేక మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆర్థిక, సామాజిక ప్రయోజనాలను కోల్పోతున్నారని వివరించారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి రవికుమార్‌యాదవ్, మండలాధ్యక్షుడు మారెల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి షరీఫ్, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు రాజ్ కుమార్, కొంర య్య, రఘు, శ్రీనివాస్, రాజిరెడ్డి, రవినాయక్, సమ్మయ్య, కూచయ్య, సంపత్, రామకృష్ణ, యశ్వంత్, స్రవంతి, సంపత్ పాల్గొన్నారు.

నేటి నుంచి విద్యుత్ సరఫరా నిలిపివేత

మంథని: మంథని మండలం ఖానాపూర్ ప్రాంతంలో ట్రాన్స్‌కో టవర్ లైన్ పనులు జరుగుతున్నందున ఆదివారం నుంచి ఈనెల 13 వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ మంథని ఏఈ కే. శ్రీనివాస్ తెలిపారు. గృహ అవసరాలకు అంతరాయం ఉండబోదని, కేవలం వ్యవసాయ అవసరాలకు వాడే విద్యుత్ సరఫరా ఉదయం 11నుంచి సాయంత్రం 5 గంటలకు నిలిపివేస్తామన్నారు.

ముత్తారం: గ్రామీణ ప్రాంతంలోని కూలీల వలసలను అరికట్టడానికి ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అభాసుపాలవుతోంది. చేపట్టిన పనుల్లో చోటు చేసుకుంటున్న అవినీతి అక్రమాలను నియంత్రించడానికి నిర్వహిస్తున్న సామాజిక తనిఖీల్లో వెలుగులోకి వచ్చిన అక్రమాలకు పాల్పడిన సిబ్బందికి విధించిన రికవరీలు వసూలు చేయక రికార్డులకే పరిమితం అవుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

- రికార్డులకే పరిమితమైన రికవరీలు
- దృష్టి సారించని అధికారులు
- అభాసుపాలవుతున్న ఉపాధి హామీ పథకం



సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు(ఫైల్)

మొక్కుబడిగా సామాజిక తనిఖీ

ముత్తారం మండల పరిధిలో ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టిన నాటి నుంచి ఇప్పటివరకు తొమ్మిదిసార్లు సామాజిక తనిఖీ నిర్వహించారు. వీటిలో ఎక్కువసార్లు సామాజిక తనిఖీకి ఖర్చు కింద రూ.లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్న అధికారులు రికవరీలను మాత్రం రూ.వేలల్లో చూపించి మొక్కుబడిగా సామాజిక తనిఖీ నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. వివిధ సామాజిక తనిఖీల్లో అరకొరగా విధించిన రికవరీలను ఇప్పటికీ పూర్తిస్థాయిలో వసూలు చేయలేకపోతుండడం విమర్శలకు తావిస్తోంది. మార్చి 2016 నుంచి ఫిబ్రవరి 2017వరకు చేపట్టిన రూ.2,83,05,773ల వివిధ అభివృద్ధి పనులపై గతేడాది ఏప్రిల్ 7 నుంచి 15వరకు నిర్వహించిన తొమ్మిదోవిడత సామాజిక తనిఖీలో రూ.92,392 అవినీతి జరిగినట్లు అధికారులు ప్రకటించారు. ఇందుకు బాధ్యులైన సిబ్బంది నుంచి రికవరీ చేయనున్నట్లు తెలిపారు.

నామమాత్రంగా రికవరీ..

సామాజిక తనిఖీ నిర్వహించి 10 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ కేవలం రూ.4వేలు మాత్రమే రికవరీ చేశారు. దీంతో ఉపాధి హామీ పథకంలో అక్రమాలను నియంత్రించడానికి చేపడుతున్న సామాజిక తనిఖీ అభాసుపాలవుతోంది. అక్రమాలకు పాల్పడిన సిబ్బంది నుంచి విధించిన రికవరీల డబ్బులను నెలనెలా కొంత వారి వేతనాల నుంచి వసూలు చేస్తున్నారు. ఇలా వేతనాల నుంచి వంతుల వారీగా రికవరీ చేసే విధానం వల్ల ఎప్పటి వరకు పూర్తిస్థాయిలో రికవరీ అవుతుందోననే విమర్శలు వెలువడుతున్నాయి. అక్రమాలకు సంబంధించిన రికవరీలు అధికారుల రికార్డులకు మాత్రమే పరిమితమవుతున్నాయి తప్ప కార్యరూపం దాల్చడం లేదని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు



సామాజిక తనిఖీలో సిబ్బందిపై విధించిన రికవరీ డబ్బుల గురించి ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటాం. అయితే తొమ్మిదో విడత సామాజిక తనిఖీ నుంచి రికవరీ డబ్బులను విడతల వారీగా సిబ్బంది వేతనాల నుంచి కోత విధించడం వల్ల ఆలస్యం జరిగింది.

– దయామణి, ఏపీవో

రెండు గ్రామాల్లో రెవెన్యూ సభలు

ముత్తారం: మండలంలోని ఇప్పలపల్లి(రామకృష్ణాపూర్), సీతంపేట గ్రామాల్లో రెవెన్యూ అధికారులు శనివారం గ్రామసభలు నిర్వహించారు. ఇటీవల నిర్వహించిన భూ రికార్డుల శుద్ధీకరణలో చేసుకున్న దరఖాస్తుల మేరకు సవరణ చేసిన రికార్డుల వివరాలను చదివి వినిపించారు. ఇందులో తప్పులు ఉన్నట్లయితే రెండు రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ, ఆర్‌ఐ పోచయ్య, వీఆర్వో శ్రీనివాస్, వీఆర్‌ఏ పాల్గొన్నారు.



గ్రామసభలో వివరాలు వెల్లడిస్తున్న అధికారులు

పలకలు అందజేత

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్–2లో మండల కేంద్రానికి చెందిన గుంజపడుగు వెంకటేష్–శ్రీలతల కుమార్తె ఆకాంక్ష శనివారం పలకలు అందజేశారు. అకాంక్ష ఇదే కేంద్రంలో చిన్నతనంలో కేంద్రంలో చదువుకుని ప్రస్తుతం మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో పదోతరగతి చదువుతోంది. తన చిన్ననాటి జ్ఞాపకార్థంగా పిల్లలకు పలకలు అందజేసినట్లు ఆకాంక్ష పేర్కొంది. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ భాగ్య పాల్గొన్నారు.



పలకలు అందజేస్తున్న ఆకాంక్ష

లోకల్ వాయిస్

పశువైద్యశాల ఏర్పాటు చేయాలి



రామగిరి మండలం కల్వచర్ల పంచాయితీలో అత్యధిక శాతం రైతులు ఉన్నారు. పశువులకు ఏకాస్త వైద్యం అవసరం వచ్చినా సుమారు నాలుగైదు కిలోమీటర్ల దూరంలోని కమాన్‌పూర్‌కు వెళ్లాల్సి వస్తోంది. గ్రామంలో పశువైద్యశాల ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి.

- కచ్చు రాజయ్య, కుర్మపల్లె

వీధి దీపాలు ఏర్పాటు చేయాలి



రామగిరి మండలం కల్వచర్ల పంచాయతీ పరిధి కుర్మపల్లెలో నాలుగురోజులుగా వీధిదీపాలు వెలగకపోవడంతో అంధకారంగా మారింది. సంబంధిత అధికారులు వెంటనే వీధిదీపాలు ఏర్పాటు చేయాలి.

గెల్లు పర్వతాలు, కుర్మపల్లె



మన మంథని
సాక్షి పెద్దపల్లి
ఆదివారం | జనవరి | 7 | 2018

వెండితెర



ఒక్క క్షణం
శ్రీనివాస(ఫోన్–241688)
ఎంసీఏ
న్యూఅశోక(ఫోన్–244885)
హలో
ఊర్వశి(ఫోన్–244885)
కమాన్‌పూర్
ఎంసీఏ
వెంకటేశ్వర
11:00, 2:00, 6:00, 9:00.

గల్ఫ్ బాధితులకు అండగా మంథని వాసి



శ్రీనివాస్

మంథని: విజిట్ వీసాలపై గల్ఫ్ దేశాలకు వెళ్లి సమస్యల్లో చిక్కుకునే అనేక మంది కార్మికులకు మంథనికి చెందిన యేలిశెట్టి శ్రీనివాస్ అండగా నిలుస్తున్నాడు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే మన వారికి అక్కడి ప్రభుత్వ ఆంక్షలు తెలియక ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి వారికి స్నేహహస్తం అందిస్తున్నాడు. ఇప్పటికీ 22మంది చనిపోయిన వారి మృతదేహాలను తరలించినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఒక్కొక్కరికి రూ.లక్షకు పైగా ఖర్చు అవుతుందన్నారు. దుబాయ్‌లో ఆల్‌కజ్జ్ కంపెనీ స్థాపించిన శ్రీనివాస్ 70 మందికి ఉపాధి కల్పించారు. అలాగే ఉపాధి కోసం వచ్చే కార్మికులకు ప్రత్యేకంగా మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. 2008లో బతుకమ్మను పరిచయం చేసిన వారిలో శ్రీనివాస్ ఒక్కరు.

ముత్తారం అధికారులు

పుష్పలత	తహసీల్దార్	9885656764
రమేశ్	ఎంపీడీవో	9989501487
చంద్రయ్య	ఎంఈవో	8897402224
షేక్ మస్తాన్	ఎస్సై	9440795162
ప్రణవ్	ప్రభుత్వ వైద్యాధికారి	889762423
శ్రీకాంత్	వ్యవసాయ అధికారి	7288894159
మధూమోహన్‌రావు	కళాశాల ప్రిన్సిపాల్	9441083091
రాజ్యలక్ష్మి	మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్	9440878953
కమల	కేజీబీవీ స్పెషలాఫీసర్	9493716238

ధ్వంసమవుతున్న తారు రోడ్లు



కమాన్‌పూర్: మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన తారురోడ్లపై కేజీవీల్స్ ట్రాక్టర్లు ఇష్టానుసారంగా తిరుగుతుండడంతో తారురోడ్లు అనతికాలంలోనే చెడిపోతున్నారు. రోడ్లు చెడిపోయి గుంతలు పడడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కేజీవీల్స్ ట్రాక్టర్లు తారురోడ్లపై తిరిగితే ట్రాక్టర్లను సీజ్ చేస్తామని హెచ్చరిక సూచికలు పెట్టినా వెళ్తె మాకేంటిలే అన్నట్లు ఉంది ట్రాక్టర్ డ్రైవర్ల తీరు. ఇప్పటికైనా కేజీవీల్స్ ట్రాక్టర్లు తారురోడ్లపై తిరుగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బ్యాంకులో నిలిచిన ఆన్‌లైన్ సేవలు

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకులో శనివారం ఆన్‌లైన్ సేవలు నిలిచిపోవడంతో వినియోగదారులు ఇబ్బందులకు గురయ్యారు. ఉదయం 10 గంటలకు బ్యాంకు తీయడంతో ఖాతాదారులు చేరుకుని క్యూలో నిలబడ్డారు. గంట వ్యవధిలోనే ఆన్‌లైన్ సేవలు పని చేయడం లేదంటూ కౌంటర్ల వద్ద బోర్డులు ఏర్పాటు చేసి సిబ్బంది గదిలోకి వెళ్లడంతో ఖాతాదారులకు సమాధానం చెప్పేవారే లేక పోవడంతో బ్యాంకు అధికారుల తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏటీఎంలో నగదు అందుబాటులో లేక ఇటూ బ్యాంకులో ఆన్‌లైన్ సేవలు పని చేయకపోవండతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కేంద్రప్రభుత్వం పెద్ద నోట్లు రద్దు చేసిన నాటి నుంచి ఏటీఎంలో డబ్బులు అందుబాటులో పెట్టకపోవడంతో బ్యాంకులో గంటల తరబడి క్యూలో నిలబడితే గానీ చేతికి డబ్బులు అందని దుస్థితి ఇక్కడ నెలకొందని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఎస్‌బీఐ బ్యాంకు కౌంటర్ వద్ద పని చేయడం లేదని బోర్డు


సర్పంచ్ ఎన్నికలను పాత పద్ధతిలోనే కొనసాగించాలి

రామగిరి(సెంటినరీకాలనీ): రానున్న పంచాయతీ ఎన్నికలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్ అన్నారు. సెంటినరీకాలనీలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ పంచాయతీ ఎన్నికలను పరోక్షపద్ధతిలో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నాడని, అలా చేస్తే ధనవంతులకే అధికారం చేజిక్కుతుందని, ఇలాంటివి మానుకొని ప్రత్యక్షంగా ఎన్నికలు నిర్వహించాలని అనానరు. పరిపాలన సౌలభ్యానికి చిన్న జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటికీ పూర్తిస్థాయిలో అధికారులను నియమించకపోవడంతో పాలన కుంటుపడుతుందన్నారు. కొత్త పంచాయతీలను ఏర్పాటు చేస్తామని చెప్పి ఇంతకాలం గడుస్తున్నా ఆ ప్రక్రియ మొదలు కాలేదన్నారు. కేవలం రాజకీయ లబ్ధికోసమే సర్పంచ్ ఎన్నికలను పరోక్షంగా నిర్వహించాలని చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త నూనె రాజేశం, నాయకులు చంద్రమౌళి, సంతోశ్, రాంచందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాస్

మారని బోర్డు



ముత్తారం: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని ఎంపీడీవో ఛాంబర్‌లో ఇప్పటికీ ఎంపీడీవో విశ్వంభరచారి పేరుతోనే బోర్డు దర్శనమిస్తోంది. ఈ బోర్డును చూసిన సందర్శకులు ఇప్పుడు ఎంపీడీవో ఎవరని ఆశ్చర్యపోతున్నారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన విశ్వంభరచారి ఉద్యోగ విరమణ పొందగా, ఆయన స్థానంలో దాదాపు 8 నుంచి పదిసార్లు వివిధ అధికారులు ఎంపీడీవోలుగా పనిచేసినా ఇప్పటి వరకు అదే బోర్డు దర్శనమివ్వడం ఇక్కడి అధికారుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది. అధికారులు మారినప్పుడు బోర్డుల్లోని పేర్లు మార్చాల్సిన అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇప్పటికైనా కార్యాలయ అధికారులు నిద్రమత్తు వీడీ బోర్డులో పేర్లను నమోదుచేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రామగుండం టు మణుగూర్ రైల్వే లైన్ నిర్మాణమేది?

ముత్తారం: పెద్దపల్లి జిల్లా రామగుండం నుంచి ఖమ్మం జిల్లా మణుగూరు వరకు నిర్మంచతలపెట్టిన నూతన రైల్వే లైన్ నిర్మాణం పనులు ఏమయ్యాయనే విమర్శలు వెలువడుతున్నాయి. సుమారు 200 కిలో మీటర్ల పొడవు కలిగిన రైల్వే లైన్ నిర్మాణానికి డీజీపీఎస్(డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ శాటిలైట్ సిస్టం) ద్వారా హైదరాబాద్‌కు చెందిన ఐడెల్ సర్వే కన్సల్టెంట్ కంపెనీ ప్రతినిధులు సర్వే నిర్వహించారు. దీనికి 2015లో ఖమ్మం జిల్లా కర్కగూడెం వరకు ఫైనల్ లొకేషన్ పూర్తి కాగా, వరంగల్ జిల్లా పస్రా నుంచి రామగుండం వరకు ఏడు టీంలు సర్వే నిర్వహించాయి. ఫైనల్ లొకేషన్ సర్వేతో నిర్మాణం చేపట్టే ప్రాంతంలో విద్యుత్ లైన్లు, రోడ్డు, విలేజ్ క్రాసింగ్‌లు, చెట్లు ఎన్ని ఉన్నాయని తెలుసుకోవడానికి శాటిలైట్ సర్వే నిర్వహించారు. అయితే సర్వే నిర్వహించి దాదాపు మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ రైల్వే లైన్ నిర్మాణ పనులకు అతీగతి లేకపోవడంతో నిర్మాణం జరుగుతుందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రామగుండంలో విద్యుత్, సింగరేణి కారిడార్లను ఏర్పాటు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాలను కలుపుతూ రైల్వేలైన్ ఏర్పాటుతో ఈ ప్రాంతాలకు మహర్దశ పడుతుందని ఆశించిన ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందా? లేదా?అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సింగరేణి పారిశ్రామిక ప్రాంతమైన రామగుండం నుంచి భూపాల్‌పల్లికి రవాణా సౌకర్యం మరింత మెరుగుపర్చి చేరువ చేయడానికి ఇరు జిల్లాల సరిహద్దులోని మనేరుపై ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, ఓడేడ్ సమీపంలో సుమారు రూ.కోటితో రెండు వంతెనల నిర్మాణం చేపడుతున్నారు. సింగరేణి కోల్ కారిడార్‌కు వెన్నుపూస అయిన రామగుండం నుంచి మణుగూరు వరకు రైల్వే లైన్ నిర్మాణం చేపడితే రవాణా సౌకర్యం మరింత మెరుగుపడి తెలంగాణ రాష్ట్రానికి తలమానికం అవుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఇంటర్వ్యూ



దుర్గాప్రసాద్‌రెడ్డి
అంశం : పశువైద్యం
పశు వైద్యాధికారి, కమాన్‌పూర్

ప్రశ్న: చలికాలంలో పశువులకు వ్యాపించే వ్యాధులు ఏంటి?

జవాబు: చలికాలంలో పశువులకు గాలికుంటు, న్యుమోనియా వ్యాధులు, గొర్రెలు, మేకలకు పుర్రు, అమ్మతల్లి న్యుమోనియా వ్యాధులు ఎక్కువగా వస్తుంటాయి.

ప్రశ్న: వ్యాధుల బారిన పడకుండా తీసుకుంటున్న చర్యలు?

జవాబు: బర్రెలు, గెదేలు, ఆవులు గాలికుంటు వ్యాధుల బారిన పడకుండా గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా వ్యాక్సిన్ అందిస్తున్నాం.

ప్రశ్న: గొర్రెలు, మేకలకు వచ్చే వ్యాధులపై శిబిరాలు ఏర్పాటు చేయడం లేదా?

జవాబు: గొర్రెలు, మేకలకు వైద్యం అందించడానికి ప్రత్యేక శిబిరాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం లేదు. వ్యాధిబారిన పడితే మాకు సమాచారం అందిస్తే ఆ గ్రామానికి వెళ్లి వైద్యం అందిస్తున్నాం.

ప్రశ్న: పశువులు, గొర్రెలు, మేకలు వ్యాధుల బారిన పడకుండా కాపరులకు ఎలాంటి సలహాలు, సూచనలిస్తున్నారు?

జవాబు: పశువులను రాత్రివేళల్లో బయట కాకుండా కొట్టాలు, గుడిసెలు, పందిరి వంటి ప్రదేశాల్లో ఉండేలా చూసుకోవాలి. వ్యాధిబారిన పడిన పశువులను ఇతర పశువులకు దూరంగా ఉండేలా చూడాలి.

ప్రశ్న: పశువైద్యశాలలో అన్ని రకాల వ్యాక్సిన్ మందులు అందుబాటులో ఉన్నాయా?

జవాబు: అన్ని రకాల వ్యాక్సిన్, మందులు అందుబాటులో ఉన్నాయి. పశువులకు వ్యాధులు సోకితే ఆలస్యం చేయకుండా పశువైద్యశాలకు తీసుకువచ్చి వైద్యం చేయించాలి.

– కమాన్‌పూర్



సాక్షి Weekend ఆదివారం | జనవరి | 7 | 2018 8 & 9

ఆపద్బాంధవులు

రాయికల్(జగిత్యాల): బతుకుదెరువు కోసం గల్ఫ్‌బాట పడుతున్న గ్రామీణులు ఏజెంట్ల చేతిలో మోసపోయి దేశం కాని దేశంలో ఇబ్బందులు పడుతున్న తెలుగువారికి బాసటగా నిలుస్తున్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఎన్‌ఆర్‌ఐలు. బాధితులకు ఆశ్రయమిచ్చి ఆదుకుంటున్నారు. వివిధ కారణాలతో అక్కడ చనిపోయిన కార్మికుల మృతదేహాలను సొంత ఖర్చులతో స్వగ్రామానికి పంపిస్తూ ఆపద్బాంధవులుగా నిలుస్తున్నారు. జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు చెందిన సుమారు 2 లక్షల మంది కార్మికులు గల్ఫ్ దేశాలైన దుబాయ్, మస్కట్, ఖతార్, కువైట్ బెహ్రాయిన్‌తోపాటు లండన్, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ తదితర దేశాల్లో ఉపాధి పొందుతున్నారు. వివిధ కారణాలతో ఇబ్బందులుపడుతున్న కార్మికులకు మేమున్నామంటూ భరోసా ఇస్తున్న ఉమ్మడి జిల్లాకు చెందిన ఎన్‌ఆర్‌ఐల సేవల గురించి వారి మాటల్లో..

ఆస్ట్రేలియాలో తెలంగాణవాదం



ఆస్ట్రేలియాలోని వివిధ స్టేట్స్‌లో ఉన్న ఉద్యోగులు, ఉపాధి పొందుతున్న కార్మికులంతా కలిసి ఒక టీంగా ఏర్పడ్డాం. ఆస్ట్రేలియాలో ఉన్న ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమంతా కలిసి ఆదుకుంటున్నాం. ఐటీ రంగ అభివద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంపీ కవిత చొరవతో రాష్ట్రాభివద్ధికి తోడ్పడుతున్నాం.

– కాసర్ల నాగేందర్‌రెడ్డి, ఆస్ట్రేలియా, టీఆర్‌ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు

కార్మికులకు భరోసా..



మాది సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం నర్సింగాపూర్. ఉపాధి నిమిత్తం 2008 నుంచి దుబాయ్‌లో ఉంటున్నా. దుబాయ్‌లోని గల్ఫ్ వెల్ఫేర్ అండ్ అసోసియేషన్ 60 మంది సభ్యులతో మొదటగా స్థాపించి కార్మికుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఎంబసీ అధికారులతో మాట్లాడి ఆదుకుంటున్నాం. తెలంగాణ ఆచార సంప్రదాయాలను కాపాడుతూ కార్మికుల సంక్షేమానికి కృషిచేస్తున్నాం.

– జువ్వాడి శ్రీనివాసరావు, దుబాయ్

సంప్రదాయాలను కాపాడుతున్నాం..



తెలంగాణ మహిళల పండగైన బతుకమ్మను ఏటా దుబాయ్‌లోని గల్ఫ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహిస్తున్నాం. గతంలో ఈ కార్యక్రమానికి కల్వకుంట్ల కవిత, జెడ్పీచైర్‌పర్సన్ తుల ఉమ, సాంస్కతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్‌వచ్చి బతుకమ్మ పండుగలో పాలుపంచుకున్నారు. తెలంగాణ ఆచార సంప్రదాయాలను ఇక్కడ కాపాడుతున్నాం.

– ఎలిశెట్టి శ్రీదేవి, దుబాయ్

స్వగ్రామాలకు మృతదేహాలు..



యూఏఈలోని వివిధ స్టేట్స్‌లో ఉన్న కార్మికులకు గల్ఫ్ తెలంగాణ కల్చరల్ వెల్ఫేర్ సభ్యులంఅండగా ఉన్నాం. వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న కార్మికులకు కష్టం వచ్చినా, ఎవరైనా చనిపోయినా వారి మృతదేహాలను ఎంబసీ అధికారులతో మాట్లాడి స్వగ్రామాలకు పంపిస్తున్నాం.

– శ్యాముల్, గల్ఫ్ సంక్షేమ సంఘం ప్రతినిధి

లేబర్ క్యాంపుల్లో వైద్య సేవలు



నేను 1994 నుంచి దుబాయ్‌లో ఉంటున్నా. దుబాయ్, ఖతార్, ఒమన్ దేశాల్లో కంపెనీ స్థాపించి సుమారు 200 మంది తెలంగాణవాసులకు ఉపాధి కల్పిస్తున్నా. యూఏఈలోని వివిధ ప్రాంతాల్లో ఉంటున్న లేబర్ క్యాంపుల్లో ఆరునెలలకోసారి మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నాం.

– ఎలిశెట్టి శ్రీనివాస్‌శర్మ, దుబాయ్ గల్ఫ్ సంక్షేమ సంఘం ప్రతినిధి, మంథని

రైతులను దత్తత తీసుకున్నాం



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మర్‌పల్లి గ్రామంలోని సుమారు 20 మంది రైతులకు మా రైతు బాంధవ సంస్థ ద్వారా దత్తత తీసుకుని వారికి వడ్డీలేని రుణాలు అందజేయడంతోపాటు రైతులను ప్రోత్సహిస్తున్నాం.

– బోడ జయరెడ్డి, దుబాయ్

అమెరికాలోని తెలంగాణవారికి అండగా..



ఉపాధి కోసం వచ్చి అమెరికాలో వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న కార్మికులందరినీ ఒకతాటిపైకి తీసుకురావడం కోసం ఎన్‌ఆర్‌ఐ తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరంను 20 ఏళ్ల క్రితం ఏర్పాటు చేశాం. అప్పటి నుంచి అమెరికాలోని వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తూ తెలంగాణ వారికి అండగా ఉంటూ సంక్షేమాలను చూసుకుంటున్నాం.

– కాల్వల విశ్వేశ్వర్‌రెడ్డి, అమెరికా ఎన్‌ఆర్‌ఐ తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడు

ఊరికి ఉపకారం..



సింగపూర్‌లో బతుకమ్మ వేడుకల్లో రాంరెడ్డి

ముస్తాబాద్(సిరిసిల్ల): జన్మనిచ్చిన ఊరుకు ఉపకారం చేయడం ఆయన నైజం. ఆపదలో ఉన్నారంటే ఖండంతరాల్లో ఉన్నా ఆపన్న హస్తం అందించే గొప్ప మానవత వాది. ముస్తాబాద్‌కు చెందిన యెల్ల రాంరెడ్డి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా సింగపూర్‌లో స్థిపపడ్డారు. సామాజిక సేవతో ఊరికి సాయం చేస్తున్నారు.

- ముస్తాబాద్‌లో వివేకానంద విగ్రహాన్ని, ముచ్చర్లలో సరస్వతీదేవి విగ్రహాన్ని నిర్మించారు.
- 400 మంది చదువుకునే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాటర్‌ట్యాంక్ నిర్మించి దాహార్తి తీర్చారు.
- సింగపూర్, దుబాయ్, మస్కట్ దేశాల్లో ఏజెంట్ల చేతిలో మోసపోయిన ఎంతో మందికి ఆశ్రయం కల్పించి స్వదేశం చేరేలా అండగా నిలిచారు. ప్రవాస భారతీయుల కష్టాలపై స్పందించే రాంరెడ్డి సేవలను గుర్తించి ఆయనను రెండేళ్ల క్రితం ప్రవాసిమిత్ర అవార్డు వరించింది.
- తెలంగాణ సంస్కృతిని సంప్రదాయాలను చాటే బతుకమ్మ పండుగను నాలుగేళ్లుగా సింగపూర్‌లో నిర్వహిస్తున్నారు.
- తల్లిదండ్రులను కోల్పోయిన నేరెళ్ల, జిల్లెల్ల, ముస్తాబాద్, రాచర్ల బోప్పాపూర్‌లోని అనాథలకు ఆర్థికంగా అండగా నిలిచారు.
- తాను చదువుకున్న ముస్తాబాద్ పాఠశాలకు చేయూత నిచ్చారు.

సొంత ఊరి సేవలో...



సైదాపూర్(హుజూరాబాద్): హుజూరాబాద్ మండలంలోని రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన ఆకుల ఓదెలు కుమారుడు శ్యాంబాబు హైదరాబాద్‌లో ఎంబీఏ పూర్తి చేశాడు. డెన్మార్క్‌లో ఓ కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. అక్షరాస్యత, చదువు ఉంటే ఏరంగంలోనైనా అభివృద్ధి చెందొచ్చని విశ్వసించాడు. ఉద్యోగాల కోసం డెన్మార్క్ వెళ్లిన తెలుగువారికి ఉద్యోగాలు ఇప్పించడంతో సహాయం చేస్తున్నాడు. తెలంగాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు డెన్మార్క్‌లో ఉన్న తెలుగు వాళ్లను ఏకం చేశాడు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రభుత్వ పథకాలైన హరితహారం, బతుకమ్మ పండుగలను డెన్మార్క్‌లో తెలుగు వారితో కలిసి నిర్వహిస్తున్నారు. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ డెన్మార్క్ అధ్యక్షుడయ్యాడు. సొంత మండలంపై మమకారంతో ఇటీవల మండలంలోని ఆకునూర్ కస్తూరిబాగాంధీ పాఠశాల విద్యార్థులు మనబడి ప్రోగ్రాం చూడడానికి ఎల్ఈడీ టీవీ డొనేట్ చేశాడు. మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలతోపాటు మరిన్ని పాఠశాలలకు వచ్చే మే నెలలో ఎల్ఈడీ టీవీలు అందిస్తానని ప్రకటించాడు.

విద్యకు దూరం కావొద్దని..

జ్యోతినగర్: పేద విద్యార్థులకు చదువు భారం కాకూడదని బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ ఉద్యోగి రాపోలు వామన్‌రావు 2010లో కేవీ ఎఫ్‌సీఐ స్టూడెంట్స్ చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవలందిస్తున్నారు. క్యాషియర్‌గా ఉద్యోగం చేసిన వామన్‌రావు 2009లో రిటైర్ అయ్యారు. అనంతరం ఎఫ్‌సీఐ టౌన్‌షిప్ కేంద్రీయ విద్యాలయంలో 1992లో 12వ తరగతి విద్యనభ్యసించి ఉన్నత స్థానంలో ఉన్న వారిని సమీకరించారు. ట్రస్టులో ఉన్న 50 మంది వృత్తిరీత్యా వివిధ దేశాలలో ఉన్నారు. వీరందరూ ప్రతినెలా తమ సంపాదనలో కొంత ట్రస్టుద్వారా నిర్వహించే సేవా కార్యక్రమాలకు వెచ్చించేలా ఒప్పించాడు. అందరి అంగీకారంతో కేవీ ఎఫ్‌సీఐ చారిటబుల్ ట్రస్టు పురుడు పోసుకుంది. ట్రస్టు ద్వారా ఏటా రూ.లక్ష వెచ్చించి ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులకు నోట్‌బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు, కంపాక్స్ బాక్స్, స్కూల్ బ్యాగులు అందిస్తున్నారు. గాంధీపార్కు పాఠశాలలో వాటర్ ట్యాంకు ఏర్పాటు చేశారు.



విద్యార్థులకు నోట్‌బుక్కులు అందిస్తున్న వామన్‌రావు

దివ్యాంగుల సేవలో ఎన్‌ఆర్‌ఐలు

గోదావరిఖని: దివ్యాంగుల సేవలో ప్రవాస భారతీయులు తరిస్తున్నారు. గోదావరిఖనిలోని మనోచైతన్య మానసిక వికలాంగుల కేంద్రంలో సేద తీరుతున్న దివ్యాంగులను ఆదుకునేందుకు పలువురు ఎన్‌ఆర్‌ఐలు విరివిగా విరాళాలు అందిస్తున్నారు. గతంలో సింగరేణి సంస్థ డైరెక్టర్‌గా వ్యవహరించిన గోపాల్‌రావు కుమారుడు టెల్లా విజయ్ న్యూయార్కులో సాఫ్ట్‌వేర్ కంపెనీని నిర్వహిస్తున్నారు. ఆయన 2001లోనే మనోచైతన్య కేంద్రానికి రూ.9.60 లక్షలతో బస్ కొనివ్వగా, అప్పటి సీఎండీ ఏపీవీఎన్.శర్మ ప్రారంభించారు. అమెరికాలోని చార్లెట్‌లో నివాసముంటూ సాఫ్ట్‌వేర్ కంపెనీకి మేనేజర్‌గా వ్యవహరిస్తున్న డి.పవన్‌కుమార్–వినీత దంపతులు ఈ కేంద్రానికి 2007 నుంచి ఏటా రూ.500 డాలర్లు పంపిస్తున్నారు. పెద్దపల్లి ప్రాంతానికి చెందిన కల్వల విశ్వేశ్వరరెడ్డి వాషింగ్‌టన్‌డీసీలో ఉంటూ తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం(టీడీఎఫ్)కు అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. అమెరికాలో మనోచైతన్య కేంద్రానికి విరాళాలు ఇచ్చేవారి నుంచి ఎలాంటి పన్నులు విధించకుండా నేరుగా ఆ సొమ్మును ఇక్కడికి పంపిస్తున్నారు. గోదావరిఖనిలో చర్మవ్యాధి డాక్టర్‌గా ప్రాక్టీస్ చేసి ప్రస్తుతం అమెరికాలోని హరిజోన రాష్ట్రంలో ఉంటున్న డాక్టర్ లక్ష్మి విలసిత మనోచైతన్య కేంద్రంలోని ఓ మానసిక వికలాంగురాలి కోసం నాలుగేళ్లుగా ఏటా రూ.3 వేలు వెచ్చిస్తున్నారు. గోదావరిఖనికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఆగమరావు సోదరుడి కుమారుడు డాక్టర్ వినోద్ మిర్యాల మనోచైతన్య కేంద్రానికి ఏటా వెయ్యి డాలర్లు అందిస్తున్నారు. డాక్టర్ వనజారాపోల్ బంధువులు, జాక్సన్ విల్లేలో నివాసముండే డాక్టర్ రాజు సంగం, డాక్టర్ సౌజన్య దంపతులు 2010 నుంచి ఏటా వెయ్యి డాలర్లు ఇవ్వడమే కాకుండా 2011లో వింగర్ వాహనాన్ని బహూకరించారు. అమెరికాలోని ర్యాలీలో నివాసముండే బయ్యపు ప్రవీణ్‌రెడ్డి ఈ కేంద్రానికి 500 డాలర్లు అందజేశారు. ఇలా అమెరికాలోని ప్రవాస భారతీయులు గోదావరిఖని మనోచైతన్య కేంద్రంలోని మానసిక వికలాంగులకు అండగా నిలుస్తున్నారు.




వింగర్ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎన్‌ఆర్‌ఐ రాజు

చదువు నేర్పిన బడికి..



సిరిసిల్లకల్చరల్: సిరిసిల్ల పట్టణానికి చెందిన డాక్టర్ కుసుమ విఠల్ వైద్య విద్య అభ్యసించి 40 ఏళ్ల క్రితమే అమెరికా వెళ్లారు. గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టుగా స్థిరపడ్డారు. పండుగలు పబ్బాల సమయంలో అరుదుగానే పట్టణానికి వచ్చే విఠల్ 2014లో తను చదువుకున్న పాఠశాలను సందర్శించారు. వర్షం నీటి బిందువులు పడుతున్న తరగతిలో చదువుకుంటున్న పిల్లలను చూసి చలించిపోయారు. తన ఉన్నతికి ఊపిరినిచ్చిన పాఠశాల పురోభివృద్ధికి ఏదైనా చేయాలని సంకల్పించారు. వెంటనే రూ.10 లక్షలు పాఠశాల అభివృద్ధికి విరాళం ఇస్తున్నట్లు సంబంధిత విద్యాశాఖ అధికారులకు తెలియజేశారు. నిధులు అప్పగించిన వెంటనే ప్రభుత్వ విద్యాశాఖ సదరు పాఠశాలకు విఠల్ తండ్రి స్వర్గీయ కుసుమ రామయ్య పేరు పెట్టేందుకు అంగీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటిదాకా జెడ్పీ హైస్కూల్‌గా ఉన్న పాఠశాల కాస్త కుసుమ రామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌గా పునరావిర్భవించింది. ఆ స్ఫూర్తితో తాను జన్మించిన సిరిసిల్ల రుణం తీర్చుకోవాలని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్లాడ్ టు గివ్ పేరుతో స్వచ్ఛంద సంస్థను రిజిస్టర్ చేయించారు. తానే చైర్మన్‌గా పలు సేవలందించాడు. కార్మిక క్షేత్రంలో చనిపోయిన వారి సమీప బంధువులు అంత్యక్రియలకు హాజరయ్యేలోపు మృతదేహాన్ని నిలువ ఉంచే ఫ్రీజర్‌ను రూ.70 వేలతో కొనుగోలు చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచారు. చితంగా వినియోగించుకునే వెసులుబాటు కల్పించారు. తాను చదువుకున్న తన పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం రూ.50 వేల విలువైన ఫర్నిచర్ అందజేశారు. కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. జిల్లాలోని పాఠశాల విద్యార్థులకు భోజనానికి ప్లేట్లు, పాఠ్యపుస్తకాలు అందించారు.

జన్మభూమి సేవలో..



సిరిసిల్లరూరల్: తంగళ్లపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ యాలాల ఇంద్రసేనారెడ్డి అమెరికాలో స్థిరపడ్డాడు. అక్కడ బ్యాంకు మేనేజర్‌గా పనిచేస్తూ తన ఊరిలో ఉండే ప్రభుత్వ పాఠశాలకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు ఆటస్థలం లేదని రూ.10 లక్షల విలువచేసే 20 గుంటల స్థలాన్ని పాఠశాలకు విరాళంగా ఇచ్చాడు. చుట్టూ ప్రహరీ కూడా సొంత ఖర్చులతో నిర్మించాడు. ప్రభుత్వ పాఠశాలకు రంగులు వేయించాడు. నెలకు రూ.2,500 వేతనం ఇస్తూ అటెండర్‌ను నియమించాడు. ఏటా విద్యార్థులకు అవసరయ్యే స్టడీ మెటీరియల్ అందిస్తున్నాడు. పాఠశాలకు ఏ అవసరం వచ్చినా వెనుకాడకుండా ఆర్థికసాయం అందిస్తున్నాడు. ఇంద్రసేనారెడ్డి సాయంతోనే పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించగలిగామని, ఆటస్థలం చేకూరిందని హెచ్‌ఎం స్వప్న తెలిపారు. ఇప్పటి వరకు రూ.15 లక్షల ఆర్థికసాయం చేశారని పేర్కొన్నారు.

పాలేరు నుంచి ప్రవాసుడిగా..



రూ.2 లక్షలతో నిర్మించిన వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహం

జగిత్యాల జోన్: మూడు ముద్దల అన్నం తినేందుకు మూడు రోజులు ఎదురుచూసేవాడు. తిండి గింజల కోసం ఏడేళ్ల వయస్సులోనే ఓ్రైతు వద్ద పాలేరుగా చేరాడు. అప్పు చేసి దుబాయ్ వెళ్లిన ఆయన నేడు పది మందికి ఉపాధి కల్పించడమే కాకుండా, అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాడు. జన్మభూమి రుణం తీర్చుకునేందుకు తాపత్రయపడుతున్నాడు. ఆస్తులు, అంతస్తులు ఏవీ చివరకు వెంటరవని మంచిపనులే ఎల్లకాలం గుర్తుంటాయని నమ్ముతాడు. స్వయంగా తనకు తాను సమాధి నిర్మించుకుని, మృతిచెందిన తర్వాత ఆ సమాధిలో పూడ్చిపెట్టాలని కోరుతున్నాడు జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ప్రవాస తెలంగాణవాసి నక్క ఇంద్రయ్య అలియాస్ జాన్.

పాలేరుగా ప్రస్థానం..

ఏడుగురు అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లలో ఇంద్రయ్య మూడో వాడు. తల్లి కూలీ పనులకు వెళ్లి, తవ్వడో, మానెడో వడ్లు తెస్తే, ఆ వడ్లను దంచుకుని తినేవారు. అందరికీ అన్నం దొరకక వారానికి రెండు రోజులే భోజనం చేసేవారు. పాఠశాలకు వెళ్లకుండా, దాదాపు 10 ఏళ్లు పాలేరుగా పనిచేశాడు. చినిగిన అంగీలు, మాసిన నెక్కర్లే దిక్కయ్యాయి. తర్వాత అక్కడ, ఇక్కడ అప్పు చేసి దుబాయ్ వెళ్లాడు. 35 ఏళ్లు కార్మికుడిగా పనిచేశాడు. ఈ క్రమంలో కాంట్రాక్టర్ స్థాయికి ఎదిగి, వ్యాపారం చేయడం మొదలుపెట్టాడు. ఆర్థికంగా ఎదిగి, పది మందికి పని కల్పించేస్థాయికి చేరాడు.

సేవా కార్యక్రమాలు..

పుట్టిన ఊరు తల్లి లాంటిదని భావించే ఇంద్రయ్య గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాడు. గ్రామానికి వెళ్లే రోడ్డు వద్ద రూ.3 లక్షలతో కమాన్ నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలలో రూ.లక్షతో స్టేజీ నిర్మాణం, కంప్యూటర్లు బహూకరించారు. గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ ప్రమాదవశాత్తు మృతిచెందగా, ఆయన కుటుంబానికి రూ.50 వేల ఆర్థికసాయం చేసాడు. చదువు రాక దుబాయ్‌లో తాను పడ్డ ఇబ్బందులు పుట్టిన ఊరిలో రాకూడదనే ఉద్దేశంతో గ్రామంలో ఇంగ్లిష్ మీడియం పాఠశాలను స్థాపించి, కొంతమంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్నారు. జగిత్యాలలోని వాల్మీకి ఆవాసానికి రూ.80 వేల సహాయం, కరీంనగర్‌లోని అంధుల పాఠశాలకు రూ.లక్ష విరాళం, తూర్పు గోదావరి జిల్లాలోని చెక్‌నాట్‌పల్లిలో రూ.10 లక్షలతో వికలాంగులకు ఇళ్ల నిర్మాణం, గ్రామంలో రెండు లక్షలతో రాష్ట్రంలో అతి ఎతైన దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖరరెడ్డి విగ్రహా ఏర్పాటు, క్రైసవుల కోసం రూ.20 లక్షలతో చర్చి నిర్మాణం, ఓ సంస్థ ఇన్సూరెన్సు కోసం రూ.50 వేలు అందించారు. తను బతికి ఉండగానే సమాధి నిర్మించుకోవాలని, రెండు గుంటల భూమి స్థలంలో రూ.10 లక్షలతో విశాలమైన సమాధి నిర్మించుకుంటున్నాడు.



ఇంద్రయ్యను సన్మానిస్తున్న కలెక్టర్ శరత్